

1875 అపరశంకరుడు 1914

శ్రీ బెల్లంకొండ రామరాయ కవీంద్రులు

VEDANTA DHARMA MANJARI. 1901 AD. (MOKSHA PRASADAM)

AUTHOR : - BELLAMKONDA RAMA RAYA KAVINDRULU.(1875 – 1914)

ORIGINAL:- SANSKRIT.

TELUGU :- SANIDHANAM LAKSHMI NARAYANA MURTHY.(1951)

FIRST PRINT :- 1951.

COPIES :- 1000.

CONTACT : -

BELLAMKONDA RAMA RAYA KAVINDRULA TRUST.

SRI NILAYAM

D.NO:- 12-8-5/5

PRAKASHA NAGAR

NARASARAO PET -522 601.

GUNTUR DISTRICT

ANDHRAPRADESH.INDIA.

Ph.No's :- (+91) 9700311109 AND (+91) 9866400133.

శ్రీ హయగ్రీవాయ నమః

బెల్లంకొండ రామకవికృతో మోక్షప్రసాదః

* అథ కర్మసోపానమ్ *

1. చత్వారః పురుషార్థాః ధర్మోऽర్థః కామో మోక్ష శ్చేతి. ఏతేషామన్యతమో హి పురుషేణార్థ్యతే సుఖాయ, తత్ర ధర్మాదయస్త్రయో ऽనిత్యాః మోక్షస్తు నిత్యః ధర్మాదయ ఇష్టాపూర్తాదిసాధనజన్యాః మోక్షస్తు పదార్థతత్త్వజ్ఞానాధీనః.

---

1. ధర్మార్థ కామమోక్షము లనబరగి, పురుషార్థములు నాల్గువిధముల విఖ్యాతములైనవి. సుఖాభిలాషగల పురుషులువీని నర్థింతురుగాన నివిపురుషార్థము లనబడుచున్నవి. అందు ధర్మార్థకామములను మూడునవిత్యములు. మోక్షము మాత్రమే నిత్యమైనది. పుట్టుకగల ప్రతిపదార్థమునకును గిట్టుటయు తప్పనిసరియైయుండుట లోకస్వభావసిద్ధమగు విషయము. ధర్మార్థకామములున్నైత మిష్టాపూర్తాదిసాధనములచే పుట్టునవియగుటను నవియు ననిత్యములుగాక తప్పదు. మోక్షమట్లు పుట్టునదిగాదు, అదిపదార్థతత్త్వజ్ఞానముపై నాధారపడియున్నది.

2. పదసంబంధ్యభిధావిషయః పదార్థః విభక్త్యంత పదమ్ విభక్తయఃస్వాదయః తిఙాదయశ్చ. సచపదార్థోద్వివిధఃసన్ అసంశ్చేతి శశశృంగాదిరసత్పదార్థః సత్పదార్థస్త్రివిధః పారమార్థికోవ్యావహారికః ప్రాతిభాసికశ్చేతి ఆత్మైకఏవపారమార్థికః రజ్జుసర్పాదిః స్వప్నరథాదిశ్చప్రాతిభాసికః తదుభయభిన్నో వ్యావహారికః అస్యైవప్రపంచఇతివ్యవహారః.

3. ప్రపంచోద్వివిధః నామప్రపంచోరూప ప్రపంచ

---

2. సుప్తిఙ్గాది విభక్తిప్రత్యయములు చేరిన శబ్దము 'పద' మనబడును. అట్టిపదమునందుండెడి యర్థమును బోధించునట్టి సామర్థ్యవిశేషమునకు 'అభిధ' యని పేరు. అందు విషయమగునదియే పదార్థము. అనగా—నాయా పదములచే బోధింపఁబడెడి యర్థవిశేషమే పదార్థమని ఫలితాంశము. సదసద్భేదముచే నీపదార్థము ద్వివిధము. శశశృంగము (కుందేటికొమ్ము) మున్నగునవి యసత్పదార్థములు. సత్పదార్థములు పారమార్థికములనియు, వ్యావహారికములనియు, ప్రాతిభాసికములనియు త్రివిధములుగానున్నవి. అందాత్మపదార్థ మొక్కటియే పారమార్థికము. భ్రమవశమున భాసించెడి రజ్జుసర్పాదులు స్వప్నరథాదులును ప్రాతిభాసిక పదార్థములు. ఈరెంటికన్న భిన్నమైన పదార్థజాతమంతయు వ్యావహారికమే. ఇదియె ప్రపంచమని వ్యవహరింప బడుచున్నది.

3. ప్రపంచము నామరూపములచే ద్వివిధమై యొప్పా

శ్చేతి, రూపప్రపంచోద్వివిధః చేతనో౽చేతన శ్చేతి చేతనఃపున ర్ద్వివిధః చరో౽చర శ్చేతి తత్రతరుగుల్మలతాదయో౽చరాః తదపేక్షయా పశుపక్ష్యాదయశ్చరాఅల్పసంఖ్యాకాః చరేషు చ పశ్వాద్యపేక్షయామనుష్యావిరళాః మనుష్యేషు చ శూద్రాద్యపేక్షయాద్విజావిరళతరాః బ్రాహ్మణాః క్షత్రియాః వైశ్యాశ్చ ద్విజాః ఉపనయనాదిసంస్కారప్రయుక్తద్వితీయజన్మశాలినో హ్యేతే, ద్విజేషు చ బ్రాహ్మణావిరళతమాః ఇయంచమనుష్య జాతిః సత్త్వప్రధాన దేవజాత్యపేక్షయా౽పకృష్టాపి తమఃప్రధానపశ్వాదిజాత్యపేక్షయోత్కృష్టత్వాత్సుదుర్లభా."

నుచున్నది. అందు రూపప్రపంచము చేతనమనియు, చేతనమనియు రెండురకములుగా నున్నది. చెతనప్రపంచమునైతము చరాచర భేదమున విభక్తమైయున్నది. అందు తరుగుల్మలతాదు ల చరములు, పశుపక్ష్యాదులు చరములు (సంచారసామర్థ్యములు గలవి.) ఆచరములకన్న చరములు స్వల్పసంఖ్య గలవై యున్నవి. చరములలోగూడ పశ్వాదులకన్న మనుష్యులసంఖ్య స్వల్పము. అందు నుపనయనాదిసంస్కారప్రయుక్తమగు ద్వితీయజన్మ గలవారగుటంజేసి ద్విజులనబడు బ్రాహ్మణ క్షత్రియ వైశ్య జాతీయులసంఖ్య స్వల్పతరము. ఈముగ్గురిలో నైతము బ్రాహ్మణులసంఖ్య స్వల్పతమము ఇమ్మనుష్యజాతి సత్త్వగుణ ప్రధానమగు దేవజాతికన్న నికృష్టమే యైనను. తమోగుణ ప్రధానమగు పశుపక్ష్యాదిజాతికన్న నుత్కృష్టముగాన మిక్కిలి దుర్లభమైనది.

4. యద్యపి పశ్వాదీనాంమనుజానాంచ నిద్రాహారభయమైథునేష్వవిశేషః,తథాపిపురుషార్థసాధనానుష్ఠానక్షమామనుజాః తద్విధురాస్తుపశవః అతఏవ మనుష్యజన్మసుకృతాతిశయలభ్యమ్ తథాచోక్తమ్ భగవతాబాదరాయణేన "శ్లో॥ లబ్ధ్వాసుదుర్లభమిదంబహుసంభవాంతేమానుష్యమర్థదమపీహాధీరః తూర్ణం యతేతనపతేదనుమృత్యుయావన్నిశ్శ్రేయసాయవిషయఃఖలుసర్వతఃస్యాదితి"తస్మాదస్మాభిరస్మిన్నేవజన్మనిమోక్ష

---

4. నిజమునకు నిద్ర ఆహారము. భయము, మైథునము మున్నగునంశములఁ బరిశీలించితిమేని యుభయులకు సమానమేయగుటంజేసి పశువులకన్న మనుజుల గొప్పతనమేమియు నుండబోదు. మరేమన పశువులు పురుషార్థమును సాధించుకొను సామర్థ్యము దక్కి-యుండుటచే మనుజులట్టిసామర్థ్యము గలవారై యుండుటయు మాత్రమే విశేషము. కావుననే మానవజన్మ మహత్తర పుణ్యవిశేషమునగాని లభింపదు. వ్యాసభగవానుడు- లబ్ధ్వాసుదుర్లభ- సర్వతస్స్యాత్ (అత్యంత దుర్లభమగు మానవశరీరము బహుజన్మతపఃఫలముగ లభించును. ఇదియు శాశ్వతముగాదు. మృత్యువు నిత్యసన్నిహితమై యుండును. కావున దానికి వశుడగుటకుమున్నే నిశ్శ్రేయసలబ్ధికై సత్వరము ప్రయత్నము సలుపవలయును.) అని చెప్పియున్నాడు. కావున మనమీజన్మముననే మోక్షప్రాసాదము నధిరోహింప నుద్యమించు టెంతయు సమంజసము సోపాన

ప్రాసాదస్సమధిగంతవ్యః॥:—సచవినాసోపానావలంబనందురధిగమః తస్యాచసోపానత్రయమస్తి కర్మ జ్ఞానం భక్తిశ్చేతి.

5. తత్రతావత్కర్మసోపానస్వరూపం నిరూప్యతే కర్మసోపానమారూఢస్యైవ జ్ఞానసోపానారోహణాధికారాత్ నహిప్రథమంసోపాన మనారూఢః పురుషోద్వితీయంసోపాన మారోఢుంక్షమతేఇతి:- క్రియతఇతికర్మ తత్త్రివిధం కాయికం వాచికం మానసికఞ్చేతి తత్రకాయేననిర్వర్త్యంకాయికం వాచానిర్వర్త్యంవాచికం మనసానిర్వర్త్యంమానసికమితివివేకః త్రివి

క్రమము నాదరింపనిచో నీమోక్షప్రాసాదము నెక్కుట యశక్యము. కర్మ, జ్ఞానము, భక్తియనునవియే మోక్షప్రాసాదమునకు సంబంధించిన ముఖ్యములగు మూడు సోపానములు.

5. అందు ముందుగ కర్మసోపానమును నిరూపింతుము ఏలనన జ్ఞానసోపానము నధిరోహింపవలెనన్న నంతకుముందె కర్మసోపానము నధిరోహించియుండుట తప్పనిసరియగుచున్నది మొదటిమెట్టు నెక్కనివాడు రెండవమెట్టు నెక్కజాలడను విషయము నందరు నెరిగినదియేగదా! "క్రియతఇతికర్మ" అను వ్యుత్పత్తిననుసరించి మనము మనోవాక్కాయములను త్రికరణములచే జేయు పని యంతయు 'కర్మ' యని వ్యవహరింపబడుచున్నది. అందుకాయము (శరీరము)చే నిర్వర్తింపబడు కర్మ కాయికమనియు, వాక్కుచే నిర్వర్తింపబడునది వాచికమనియు, మనస్సుచే నిర్వర్తింపబడునది మానసికమనియు

ధమపి తత్పునర్ద్వివిధం సాధ్వసాధుచేతి పురుషార్థసాధనంశ్రు త్యాదివిహితంకర్మసాధు పాపహేతుభూతంశ్రుత్యాదినిషిద్ధం కర్మాసాధు"తచ్చసాధుకర్మద్వివిధం సకామం నిష్కామంచేతి తత్రసకామం త్రివర్గసాధనం నిష్కామంతు మోక్షసాధనమ్ తస్మాన్ముముక్షుః స్వవర్ణాశ్రమానురోధేన శ్రుత్యాదివిహితం కర్మఫలాభిసంధింవిహాయ విదధ్యాత్పరమేశ్వర ప్రీత్యర్థమితి సిద్ధాంతః"

6.ఏవంస్వాజ్ఞారూప శ్రుతిస్మృతిచోదితకర్మణాం నిష్కా-

మూడువిధముల నీకర్మ విభక్తమైయున్నది. ఈత్రివిధమగు కర్మలయందును మరల సాధ్వసాధువిభాగము చేయబడియు న్నది. అనగా-శ్రుతివిహితమై పురుషార్థ సాధనసమర్థమై యుం డునదియెల్ల సాధుకర్మమనియు శ్రుతినిషిద్ధమై పాపహేతు భూతమగునది యంతయు నసాధుకర్మమనియు గ్రహించునది. సాధుకర్మసైతము సకామమనియు, నిష్కామమనియు రెండు రీతులనుండును. సకామము త్రివర్గమనబడెడి ధర్మ-అర్థ-కామ ములను మాత్రమే సాధింపగలుగు. నిష్కామకర్మ మోక్షసా ధనము. కావున ముముక్షువు (ముక్తినందగోరువాడు.) తన వర్ణమునకును, దనయాశ్రమమునకును దగినట్లు శ్రుతిస్మృత్యా దులందు విహితమగు కర్మను ఫలాభిలాషను విడనాడి పరమే శ్వర ప్రీత్యర్థముగ ననుష్ఠింపవలెనని శాస్త్రసిద్ధాంతము.

6. ఇట్లు నిజాజ్ఞారూపములగు శ్రుతిస్మృతులచే విహిత

క్షుమనుష్ఠాతరి పరమేశ్వరస్యానుగ్రహోజాయతే తతస్సత్త్వశుద్ధివశాత్పురుషస్య జ్ఞానసోపానారోహణ సామర్థ్యముత్పద్యతే, యస్తు విహితమేవకర్మసకామంకరోతి సఈశ్వరవిహితాన్ తాంస్తాన్కామాన్లభతే యఃపునర్నాస్తికతయా విహితంన కరోతి అవిహితంచకరోతి తస్యపాపీయసఃస్థావరాది జన్మప్రాప్తి లక్షణో నరకానుభవః.

7. యద్యపి మీమాంసకా విహితంకర్మకుర్వంతి తథాపి న. తే ప్రకృతసోపానాధిరూఢాః తేషాం సకామత్వాత్. తైః కర్మ ఫలప్రదాతురీశ్వరస్యానభ్యుపేతత్వాచ్చ.న చ కర్మైవ ఫలం

మగు కర్మను నిష్కామముగ ననుష్ఠించు వానిపైని పరమేశ్వరుడనుగ్రహించును. అట్టిపై చిత్తముసత్త్వపరిశుద్ధముకాగా జ్ఞానసోపానము నధిగమించుటకనువగు సామర్థ్యముదయించును. విహితకర్మను సకామముగ ననుష్ఠించువాడు పరమేశ్వరునిచేతనే సంకల్పింపబడినట్టి ఆయాఫలములం బడయును. ఎవడు నాస్తిక్యముచే విహితకర్మనుమాని, నిషిద్ధకర్మనను ష్ఠించుచుండునో అట్టిపాపాత్మునకు తరుగుల్మలతాది జన్మప్రాప్తిమూలముగ నరకానుభవము సంప్రాప్తమగును.

7. మీమాంసకులు విహితకర్మ ననుష్ఠించువారే యైనను, వారికర్మానుష్ఠానమంతయు ఫలాభిసంధి పూర్వకమగుట చేతను, కర్మఫలప్రదాతయగు నీశ్వరుని వారంగీకరింపక పోవుటవల్లను ప్రకృతమగు కర్మసోపానారూఢులనుగ

ప్రదత్తే కిమీశ్వరేణేతి వాచ్యం.జడస్య కర్మణః ఫలప్రదానా యోగాత్ "అనేన పురుషేణ కృతమిదం కర్మ తస్య చేదం ఫలం దేయమితి విదుషా హి భావ్యం కర్మఫలప్రదాత్రా.నను జడమపి కర్మ ఫలం ప్రదద్యాదేవ.జడో వహ్నిరివ శీతాపహ్రాతిం సేవకస్యేతి చేన్నైవమ్.ఫలసమయే కర్మణ ఏవాసత్త్వాత్. ఇహ లోకే కృతస్య కర్మణో జ్యోతిష్టోమాదేః ఫలం హి

వారిని బరిగణింప గూడదు.

ప్ర:–కర్మయే ఫలమునిచ్చునుగదా! అట్టిచో ఈశ్వరు నంగీకరించవలసిన యవసరమేమి?

ఉ:–కర్మ జడముగాన నది స్వతంత్రముగ ఫలమునీయ జాలదు. ఏలయన, కర్మఫలప్రదాతయగువాడు—"ఈపురుషు డీకర్మ ననుష్ఠించినాడు. దానికీఫలమీయవలెను" అనువివేకము గలవాడై యుండవలెనుగదా! ఇట్టివివేకము జడమున కెట్లు ఘటించును?

ప్ర:–జడమగు నగ్ని తన్ను సేవించువానికి చలిబాధను తొలగించునట్లు కర్మ జడమయ్యు ఫలమీయవచ్చునుగదా!

ఉ:–అట్లుకాదు. ఏలనన, ఫలానుభవకాలమునకీకర్మయే యుండుటలేదు. "కార్యనియత పూర్వవృత్తి కారణమ్" అనునియమము ననుసరించి కార్యమగు ఫలోత్పత్తికి గారణమని జెప్పబడుకర్మ అవ్యవహిత పూర్వక్షణమున నుండి తీరవలయునుగద! ఇహలోకమునం దనుష్ఠింపబడిన

స్వర్గసుఖం. పరలోకే నుభూయతే, యజ్వనా కాలాన్తరే న హి పరలోకే కర్మాస్తి. న చ కర్మజన్యమపూర్వం స్వర్గాదిఫల ప్రదమస్తీతి వాచ్యమ్. అవస్తుత్వాదపూర్వస్య. లోకేపి యథా చౌర్యం చోరం రాజైవ శిక్షయతి న తు చౌర్యం. యథా సేవం భృత్యం రాజైవ పుష్ణాతి, న తు సేవా. కించ మీమాంసకమతే మోక్ష ఇతి కశ్చిత్పురుషార్థో నాస్త్యేవేతి దుష్టం. తన్నైవాను స్వీకర్తవ్యం ముముక్షుణా.

జ్యోతిష్టోమాది కర్మజాత మప్పటికప్పుడే నశించిపోవుచుండ, నది కాలాంతరమునం దనుభవింపఁదగిన స్వర్గాదిఫలముల నీయఁజాలు టెట్లు?

ప్ర:-కర్మనశించిన నేమి? కర్మజన్యమగు నపూర్వము ఫలపర్యంతముండునుగదా! అదియే కర్మఫలములగు స్వర్గాదుల నిచ్చును. అట్టిచో నీశ్వరుఁడేల?

ఉ:- "అవస్తుత్వాదపూర్వస్య" అనుటలో గ్రంథకర్త్రభిప్రాయ మేమో వ్యక్తమగుట లేదు. అపూర్వ మొక వస్తువే కాదు. ఇక నది ఫలమిచ్చు టెట్లు? లోకన్యాయమును బరికింపుఁడు! దొంగను నాతఁడుచేసిన దొంగతనమునకు దగినట్లు ప్రభువే శిక్షించును గాని, దొంగతనము శిక్షించుట లేదు. అట్లే సేవకుని నాతఁడు చేసిన సేవకనుగుణముగ ప్రభుచే పోషించును గాని సేవయే పోషించుట లేదు. ఇంతియేగాదు మీమాంసక మతమునందు మోక్షమను నొక ప్రత్యేకపురుషార్థమే లేదు. కాన ముముక్షువట్టి దుర్మతము నంగీకరింపరాదు.

8. న చాశ్రౌతత్వాదసిద్ధఏవ మోక్షఇతి వాచ్యమ్॥ "బ్రహ్మవిద్బ్రహ్మైవ భవతీతి" శ్రుతేః. బ్రహ్మభావలక్షణత్వా న్మోక్షస్య. న చ బ్రహ్మేతి. కిఞ్చిద్వస్తు నాస్తీతి వాచ్యమ్, సద్రూపస్య బ్రహ్మణోఽసత్వాయోగాత్ న చ బ్రాహ్మణస్స ద్రూపత్వే మానాభావః. "సదేవసోమ్యేదమగ్ర ఆసీత్ ఏకమే వాఽద్వితీయం బ్రహ్మేతి" శ్రుతేస్సత్వాత్. నచోపనిషదాము

---

8. ప్ర:-అసలు మోక్షమనునదియే సిద్ధింపదు. దీనిని వేదము ప్రతిపాదించుటలేదు.

ఉ:-అదిసరికాదు. "బ్రహ్మ విద్బ్రహ్మైవ భవతి" (బ్రహ్మను తెలిసినవాడు బ్రహ్మయే యగుచున్నాడు.) అనుశ్రుతి ననుసరించి బ్రహ్మభావస్థితియె మోక్షమని సిద్ధించుచున్నది.

ప్ర:-బ్రహ్మయను నొకవస్తువున్నేగదా యిదియం తయు ఘటించుట! అసలట్టివస్తువు గలదనుటకు బ్రమాణము మాత్రమేమున్నది?

ఉ:-సద్రూపమగు బ్రహ్మములేకపోవుట యెట్లుఘటిం చును? సదేవసోమ్యేదమగ్రఆసీత్" "ఏకమే వాద్వితీయం బ్రహ్మ" అను శ్రుతిప్రమాణమువలన బ్రహ్మ వస్తువుగల దనియు. నయ్యది సద్రూపమనియు, దెలియుచుండ ప్రమా ణము లేదనుట యసంగతము.

ప్ర:- వేదమునందలి విధివాక్యములు కర్తవ్యార్థము నందు ప్రవృత్తిసంపాదించియు, అకర్తవ్యార్థమునందు నివృ

క్రియార్థత్వేనానర్థక్యాదప్రామాణ్యమితి వాచ్యమ్. మంత్రార్థ వాదాదీనామివోపనిషదామప్యక్రియార్థానాం ప్రామాణ్యస్యేష్టత్వాత్. అనధిగతాబాధితార్థబోధకత్వేనోపనిషదామేవ ప్రమాణత్వాచ్చ. నన్వస్తు బ్రహ్మభావో మోక్షస్తథాపి స కర్మసాధ్య ఏవేతి చేన్నైవమ్, "నాస్త్యకృతః కృతేనేతి" శ్రుతేః, మోక్షస్య కర్మసాధ్యత్వే సత్యనిత్యత్వప్రసంగాచ్చ. యత్కృతకం తదనిత్యం హి, తస్మాన్నిత్యసిద్ధో మోక్షో న కర్మసాధ్యః.

త్తిని గల్గించియు సార్థకములై ప్రమాణము లగుచున్నవి. ఉపనిషత్తు లీరెండువిధములగు నర్థములనుగాక సిద్ధార్థబోధకములగుటవలన వీనికి ప్రయోజనము శూన్యము. కాననివి ప్రమాణములుగాఁజాలవు.

ఉ:- వేదములోని మంత్రములకును, అర్థవాదవాక్యములకును అవి కర్తవ్యార్థబోధకములుగాకున్నను ప్రామాణ్యము నంగీకరింపలేదా? అట్లే యుపనిషద్వాక్యములకు ప్రామాణ్యము నంగీకరించుట న్యాయ్యము. మఱియు ప్రమాణాంతరముచే ప్రాప్తించనట్టియు, బాధితముగానట్టియు విషయమును ప్రతిపాదించుటంజేసి యుపనిషత్తులు తప్పక ప్రమాణము లగుచున్నవి.

ప్ర:- బ్రహ్మస్వరూపియగుటయే మోక్షముగానిమ్ము. కాని అది కర్మవలననే సిద్ధింపవచ్చునుగద!

ఉ:- అట్లుకాదు. మోక్షము కర్మసాధ్యమే యగునేని

నచైవం జ్ఞానాదపి న మోక్షఇతి వాచ్యం.నిత్యసిద్ధమోక్షావా
రకావిద్యాతమోనిరసనార్థం జ్ఞానసూర్యస్యావశ్యకత్వాత్,న
చ"కర్మణైవ హి సంసిద్ధిమాస్థితా జనకాదయః"ఇతి గీతా
వచనాత్కర్మణా మోక్షఇతి వాచ్యం.సంసిద్ధిశబ్దస్య చిత్తశుద్ధ్య
ర్థత్వాత్,తస్మాచ్చిత్తశుద్ధ్యర్థమధికృతేన విహితం కర్మేశ్వ
రార్పణబుద్ధ్యాకార్యమ్॥ "తమేతం వేదానువచనేన బ్రహ్మణా

నదియనిత్యము గావలసివచ్చును. "నాస్త్యకృతఃకృతేన"యను
శ్రుతి యీయర్థము నుపదేశించుచున్నది. 'కృతమగునదియెల్ల
యనిత్యమ'నువిషయములోకానుభవసిద్ధమేగదా! కావున నిత్య
సిద్ధమగు మోక్ష మెన్నడును కర్మసాధ్యముగాదు.

ప్ర.-మోక్షము నిత్యసిద్ధమేయగుచో నిక జ్ఞానము
మాత్ర మెందులకు?

ఉ:-నిత్యసిద్ధ మోక్షస్వరూపము నావరించియుండెడి
యవిద్యాంధకారమును దొలగించుటకు జ్ఞానసూర్యప్రభ యెం
తేని యావశ్యకము.

ప్ర:-"కర్మణైవహిసంసిద్ధిమాస్థితాజనకాదయః" అను
భగవద్గీతా వచనమునుబట్టి సంసిద్ధి (మోక్షము) కర్మసాధ్య
మని తెలియుచున్నదిగదా!

ఉ:-అట్లుకాదు. అచటి 'సంసిద్ధి' శబ్దమునకు చిత్తశుద్ధి
యని యర్థము. కావున చిత్తశుద్ధికై దమతమ యధికారము
నకుఁ దగినట్లు పరమేశ్వరార్పణబుద్ధితో గర్మననుష్ఠింపవలెను.

వివిదిషంతి యజ్ఞేన దానేన తపసాఽనాశకేన" ఇతి శ్రుతేః.

9. తచ్చ కర్మ ద్విజస్య యజ్ఞాధ్యయనదానాత్మకమ్. ఇజ్యాఽధ్యయనదానాని పావనాని మనీషిణా"మితి గీతావచనాత్. తత్ర దేవపూజా ఇజ్యా, స్వాధ్యాయోఽధ్యయనం, దేశే కాలే పాత్రే చ ద్రవ్యత్యాగో దానమితి వివేకః.

శూద్రస్య ద్విజాతిశుశ్రూషణమేవ కర్మ,ద్విజేషు చ బ్రాహ్మణస్య చత్వార ఆశ్రమాః.బ్రహ్మచర్యం గార్హస్థ్యం వానప్రస్థత్వం సన్న్యాసశ్చేతి: తత్ర సన్న్యాసవ్యతిరిక్తాస్త్రియః

ఈవిషయమును "తమేతం వేదానువచనేనతపసాఽనాశకేన" అనుశ్రుతి బోధించుచున్నది.

9. "ఇజ్యాధ్యయనదానాని పావనానిమనీషిణామ్" అనుగీతావచనము ననుసరించి ద్విజులనబడు బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకు ఇజ్య, అధ్యయనము. దానము. అను మూడువిధములగు కర్మలు ఆచరణీయములు. ఇజ్యయనగా దేవతాపూజ. అధ్యయనమనగా వేదాభ్యాసము. దానమనగా సముచితములగు దేశకాలపాత్రములందు విహితమగు ద్రవ్యమును స్వస్వత్వనివృత్తి పూర్వకముగ సమర్పించుట యని గ్రహించునది. శూద్రునకు ద్విజశుశ్రూణమె ముఖ్యకర్మ ద్విజులలో బ్రాహ్మణునకు బ్రహ్మచర్య, గార్హస్థ్య, సన్న్యాసము లనఁబడు నాలుగాశ్రమములును విహితములై యున్నవి.

క్షత్రియవైశ్యయోః, బ్రాహ్మణో నిర్వేదమాయాదితి శ్రుతేః. బ్రాహ్మణేన విధివదూఢాయాం బ్రాహ్మణ్యాముత్పన్నో బ్రాహ్మణః అముఖ్యోఽయం బ్రాహ్మణశ్శూద్రసమః అయమేవోపనయనాదిసంస్కారవశాద్ద్విజో భవతి. వేదపాఠేన విప్రో భవతి. బ్రహ్మజ్ఞానేన తు ముఖ్యో బ్రాహ్మణో భవతి. "జన్మనా జాయతే శూద్రః కర్మణా జాయతే ద్విజః, వేదపాఠేన విప్రస్స్యాద్బ్రహ్మజ్ఞానేన బ్రాహ్మణ ఇతి స్మృతేః. తత్ర వానప్రస్థాశ్రమః కలియుగే నిషిద్ధః.

క్షత్రియ వైశ్యులకు సన్న్యాసముగాక తక్కినమూడాశ్రమములు మాత్రమే. "బ్రాహ్మణో నిర్వేదమాయాత్" అను శ్రుతి యీయర్థమును సూచించుచున్నది. బ్రాహ్మణునకు యథాశాస్త్రముగ పెండ్లాడిన బ్రాహ్మణ స్త్రీయందు బుట్టినవాడే బ్రాహ్మణుఁడనఁబడును. ఈతఁడు వస్తుస్థితిలో శూద్రుఁడు గాకున్నను పరినిష్ఠిత బ్రాహ్మణత్వము లేకపోవుటంజేసి శూద్రసముఁడగుటచే 'శూద్రు'డని వ్యవహరింప బఁడుచున్నాఁడు. ఇట్టిబ్రాహ్మణుఁడె యుపనయనాది సంస్కారములచే 'ద్విజు'డగు చున్నాడు. వేదాధ్యయనముచే విప్రుడనబడుచున్నాఁడు. బ్రహ్మజ్ఞానముచే నీతని బ్రాహ్మణత్వము పరినిష్ఠిత మగుచున్నది, "జన్మనాజాయతే శూద్రః కర్మణా జాయతే ద్విజః, వేదపాఠేన విప్రస్స్యాద్బ్రహ్మజ్ఞానేన బ్రాహ్మణః" అను స్మృత్యర్థమిదియే. పూర్వము పేర్కొన్న

10. బ్రహ్మచారిగృహస్థయతిధర్మామన్వాదిభిరసాంక
ర్యేణ ప్రతిపాదితాః. "స్నానం సంధ్యా జపో హోమోధ్యయ
నమధశ్శ్యయనమష్టాఙ్గమైథునాభావః దండధారణం గురుకుల
వాసః క్షౌరాభ్యంజన కేశప్రసాధనాద్యభావః, భిక్షాటనం" చేతి
బ్రహ్మచారిధర్మాః, స్నానం సంధ్యా జపో హోమో వైశ్వ
దేవమగ్నిహోత్రం దేవబ్రాహ్మణాతిథిపూజనం స్వాధ్యాయ
స్తల్పశయనమృతౌ దారగమనం నిశిపరదారాద్యగమనం

యాశ్రమ చతుష్టయమునందును వానప్రస్థమనునది గలియుగ
మున గ్రాహ్యముగాదని శాస్త్రముపదేశించుచున్నది.

10. బ్రహ్మచారి, గృహస్థ, యతిధర్మములను మన్వాది
మహర్షులు స్పష్టముగ నుపపాదించిరి. స్నానము, సంధ్యా
వందనము, జపము, అగ్నికార్యము, వేదాధ్యయనము, అధశ్శ్య
యనము. స్మరణం కీర్తనం కేళిః ప్రేక్షణంగుహ్యభాషణమ్.
సంకల్పోఽధ్యవసాయశ్చ క్రియానిర్వృత్తి రేవచ. ఏతన్మైథున
మష్టాంగం ప్రవదన్తిమనీషిణః, విపరీతం బ్రహ్మచర్యమేత
దేవాష్టలక్షణమ్. అష్టాంగమైథున వర్జనము, దండధారణము,
గురుకుల (గృహ) నివాసము. క్షౌరాభ్యంజన (తలంటుకొనుట)
కేశప్రసాధనా (తలదువ్వుకొనుట) దులమానియుండుట, భిక్షా
టనము ఇత్యాదులు బ్రహ్మచారి ధర్మములు. స్నానసంధ్యా
జపహోమములు, వైశ్వదేవము, అగ్నిహోత్రము. దేవబ్రా
హ్మణాతిథిపూజనము, స్వాధ్యాయాభ్యసనము, తల్పశ

స్వగృహావాసః క్షౌరాభ్యంజన కేశప్రసాధనాదిసద్భావః, యతి
భ్యో భిక్షాప్రదానం చేతి గృహస్థధర్మాః, శిఖాయజ్ఞోపవీతపరి
త్యాగః దండకమండలుధారణం కాషాయాంబరపరివేష్టన మే
కైకరాత్రావేకైకగ్రామేనివాసః, భిక్షాన్నగిళనమష్టాంగమైథు
నాభావః స్నానం సన్ధ్యా హోమాదికర్మాభావః, వేదాంత
శ్రవణం తదర్థమననం యమనియమాద్యష్టాంగ యోగానుష్ఠానం
సచ్ఛిష్యేభ్యస్తత్త్వోపదేశశ్చేతి యతిధర్మాః" తథా బ్రాహ్మ

యనము, ఋతుకాలమున రాత్రులందు భార్యాసంగమము,
పరదారాపరిహారణము, స్వగృహావాసము, క్షౌరాభ్యంజన కేశ
ప్రసాధనాదులు గల్గియుండుట, యతిబ్రహ్మచారులకు భిక్షనొ
సంగుట మున్నగునవి గృహస్థధర్మములు. శిఖాయజ్ఞోపవీత
పరిత్యాగము, దండకమండలుధారణము, కాషాయవస్త్రముల
గట్టుకొనుట, గ్రామైకరాత్రముగ నివసించుట. భిక్షాన్న భక్ష
ణము, అష్టాంగమైథునవర్జనము, స్నానసంధ్యా హోమాది
కర్మలు లేకయుండుట, వేదాంతమును శ్రవణముచేయుట, తద
ర్థమును మననము గావించుట, యమనియ మా ద్యష్టాంగ
యోగముననుష్ఠించుట, సచ్ఛిష్యులకు తత్త్వోపదేశముఁజే
యుట మొదలగునవి యతిధర్మములు. అట్లే బ్రాహ్మణునకు
యాజనాధ్యాపన ప్రతిగ్రహములు, క్షత్రియునకు యుద్ధము,
పన్నులఁదీసికొనుటయు, వైశ్యునకు కృషివాణిజ్యగోరక్షణము
లును, శూద్రునకు ద్విజశుశ్రూషయు వృత్త్య (జీవికానిర్వ

ణస్య యాజనమధ్యాపనం ప్రతిగ్రహశ్చేత్యయం వృత్త్యర్థో ధర్మః. క్షత్రియస్య యుద్ధం కరాదానం చేతి. వైశ్యస్య కృషి ర్వాణిజ్యం గోరక్షణం చ. శూద్రస్యద్విజసేవేతి.

11. సర్వైర్వర్ణిభిరాశ్రమిభిశ్చ స్వధర్మ ఏవానుష్ఠాతవ్యః "శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాదితి" స్వధర్మే నిధనం శ్రేయః.పరధర్మో భయావహ ఇతి చ గీతా వచనాత్. తే చ స్వధర్మాః కేచిత్కాయేన కార్యా,అన్యే వాచా, పరే మనసా, కతిచిత్త్రితయేనాపి.తత్ర యస్త్రిత యేన క్రియతే జపాదిస్స ధర్మ ఉత్తమోత్తమః.యో మనసా స ఉత్తమః.యో వాచా స మధ్యమః.యః కాయేన కేవలం

హార్థములగు ధర్మములు.

11. ఆయా వర్ణములకును, ఆశ్రమములకుఁ జెందినవా రందఱును వారివారికి శాస్త్రముచే విహితమగు–స్వధర్మము నే యనుష్ఠింపవలయును. "శ్రేయాన్‌స్వధర్మోవిగుణః" అను గీతా వచన మీయర్థమును బోధించుచున్నది. స్వధర్మములలో కొన్ని కాయికములును, మరికొన్ని వాచికములును, వేరొక కొన్ని మానసికములును, నింకను కొన్ని మనోవాక్కాయ ముల మూఁడింటనుగూడ నిర్వర్తింపఁబడగిననై యుండును. అన్ని టిలోఁగూడ త్రికరణములచే సాధ్యమగు జపాదికమే యుత్త మోత్తమ ధర్మము. మానసికముత్తమము. వాచికము మధ్య మము. కేవలము కాయికమగు స్నానాదిక మధమము. జల

స్నానాదిస్సపునరధమః.తత్ర జలస్నానభస్మస్నానాదినా శరీర శుద్ధిః.స్వాధ్యాయాదినా వాక్శుద్ధిః.ధ్యానాదినా తు మనశ్శుద్ధిః.

12. సర్వమపి కర్మ విహితం పరమేశ్వరప్రీత్యర్థకం న బంధకమ్:- "యజ్ఞార్థాత్కర్మణోఽన్యత్ర లోకోఽయం కర్మ బంధన"ఇతి గీతావచనాత్,న చ హింసాదుష్టత్వాదగ్నిష్టోమాదికర్మ న కర్తవ్యమితి వాచ్యం.తత్ర పశువిశసనస్య శ్రుతి చోదితత్వేనాహింసాత్వాత్, "అగ్నిషోమీయం పశుమాల

స్నాన భస్మస్నానాదులచే శరీరశుద్ధియు, వేదాభ్యాసముచే వాక్శుద్ధియు, ధ్యానాదులచే మనశ్శుద్ధియుఁ గల్గును.

12. కర్మ బంధకస్వభావము గలదియైనను అయ్యది శాస్త్రవిహితమై. పరమేశ్వరప్రీత్యర్థముగ ననుష్ఠింపఁబడినపుడు మాత్రము బంధకముగాఁజాలదు."యజ్ఞార్థాత్కర్మణోఽన్యత్ర లోకోఽయంకర్మబన్ధనః" అను గీతావచన మీవిషయమును దెలుపుచున్నది.

ప్ర:-అగ్నిష్టోమాది కర్మలు పశుహింసతోఁ గూడియుం డునవిగాన వానిననుష్ఠించుట దగునా?

ఉ:-" అగ్నిషోమీయంపశుమాలభేత" " వాయవ్యగ్ శ్వేతమాలభేత" ఈవిధముగ శ్రుతివిహిత మగుటఁ జేసి యాగీయపశువిశసనము హింసగాఁజాలదు.

ప్ర:-ప్రత్యక్షముగ ప్రాణివధజరుగుచుండ నది హింస గాకుండు టెట్లు? వందలకొలది వేదవాక్యములు జెప్పినను "నిప్పు

ఛేత" "వాయవ్యగ్ శ్వేతమాలభేత" ఇత్యాదిశ్రూయతే. న చ ప్రత్యక్షప్రాణివధస్య కథమహింసాత్వం! న హి శ్రుతిశతేనా వ్యగ్నిశ్శీత ఇతివ దప్రమాణం భవితుమర్హతీతి వాచ్యమ్. ప్రాణి వధజన్యస్య పాపస్యాతీంద్రియస్య శాస్త్రైక వేద్యత్వేనాప్రత్యక్షత్వాత్. "మా హింస్యాత్సర్వాభూతాన్యన్యత్ర తీర్థేభ్య" ఇతి శ్రుత్యా తీర్థేషు ప్రాణివధః పాపహేతుర్న, ప్రత్యుత స్వర్గహేతురేవేత్యుక్తత్వాత్, నను యది జ్యోతిష్టోమాదౌ పశునధః

చల్లగానుండు" ననునంశము ప్రత్యక్షవిరుద్ధముగ ప్రమాణము గాఁజాలునా?

ఉ:-ప్రాణివధ ప్రత్యక్షముగానచ్చును. కాని దాని మూలమున పాపమేజనించునో. పుణ్యమేపుట్టునో మనయిం ద్రియములకు గోచరించునదిగాదు, అది శాస్త్రైక సమధి గమ్యము. "మాహింస్యాత్సర్వాభూతాన్యన్యత్ర తీర్థేభ్యః" అను శ్రుతిననుసరించి, తీర్థములనబడు యాగాదివిహితకర్మలయందు ప్రాణివధ పాపహేతువుగాదనియు, పైపెచ్చు పుణ్యహేతు వనియు దెలియుచున్నది.

ప్ర:-ఓహో! జ్యోతిష్టోమాదులందు జేయు పశువధవలన నాపశువునకె స్వర్గము లభించుననియూ నిూయాశయము! అగుచో ఏపశువుకో పక్షికో ఆస్వర్గమును గట్టిపెట్టుటకన్న తనతండ్రినే పశువుగా నుపయోగించి యాతనికె యాస్వర్గము నిప్పించవచ్చునుగదా! లేక యజమానునకె స్వర్గహేతువగు

పశోస్స్వర్గహేతుః, తర్హి యజమానేన స్వపిత్రైవ హన్యతామ్.
యది తు స్వస్య స్వర్గహేతుః తర్హి స్వస్యైవ. పశోరపి వస్తో
తీవదుఃఖకరత్వాన్నైవ కర్తవ్యః- న హి స్వదుఃఖమపి సోఢు
మర్హం సత్పురుషేణేతి చేన్నైవమ్. శ్రుత్యా పశ్వాలంభనమేవ
స్వర్గహేతుత్వేన విహితం న తు పితృమాత్రాద్యాలంభనమితి
కృత్వా తీర్థేషు పశ్వాలంభనమేవ కర్తవ్యం, తస్య చ పశో
రాలంభనాత్పశుయజమానయోరుభయోరపి స్వర్గప్రాప్తిరే

నని మీయభిప్రాయమగుచో యజమానుడే పశువుగ నేల
నుపయోగపడరాదు! తనకు మిక్కిలి దుఃఖజనకముగాన మాని
నాడన్నచో, పశువధసైతము పశువునకు దుఃఖకరమేగాన
నదియు మానుట సమంజసము. సత్పురుషులు స్వపరదుఃఖముల
సమానముగ నెంతురుగదా!

ఉ:-అట్లుకాదు; "ఇదిచేయదగును; ఇదికాదు" అని
నిర్ణయించుటలో మనకు శాస్త్రమే సర్వత్ర ప్రమాణము.
అట్టిచో శాస్త్రముచే పశ్వాలంభము స్వర్గహేతువుగ విధింప
బడినదిగాని, పితృమాత్రాద్యాలంభముగాదు. కావున పశ్వా
లంభమే కర్తవ్యము. ఇట్లు విహితమార్గమున పశ్వాలంభమును
జరిపినపుడా పశువునకు, యజమానునకునుగూడ స్వర్గములభిం
చును. విద్యాలాభమునకై దండ్రి కుమారుని శిక్షించునట్లు
సత్పురుషులు యాగాది విహితకర్మలందు స్వర్గప్రాప్తికై పశు
వును హింసింతురు. అయ్యది తాత్కాలికముగ పశువునకు

వేతి కృత్వా యథా విద్యార్థం పుత్రం పితా శిక్షయతి.తథా స్వర్గార్థం సంతః పశుం తీర్థేషు హింస న్త్యేవ.స చ పశువధ స్త త్కాలే పశోర్దుఃఖహేతురప్యుత్తరకాలే సుఖాతిశయహేతు త్వాత్కర్తవ్య ఏ వేతి:- అస్వర్గకామేన తు ముముక్షుణా చి త్తశుద్ధ్యర్థమగ్నిష్టోమాదికం కర్తవ్యమేవ. నను యజ్ఞాదిషు హింసితాః పశవః పరత్ర తం యజమానం పునః హింసంతీతి భాగవతగత ప్రాచీనబర్హ్యుపాఖ్యానాద్గమ్యత ఇతి నైవ కర్త వ్యః పశువధ స్తీర్థేష్వపీతి చేన్నైవం. కర్మసు వైరాగ్యోత్పా

దుఃఖము గల్గించినను నుత్తరకాలమున మహత్తర సుఖసంపా దక మగుటచే గర్తవ్యమనుట కెట్టిసంశయమును లేదు. స్వర్గ కామము లేని ముముక్షువుగూడ చిత్తశుద్ధ్యర్థమై అగ్నిష్టో మాదిక్రతువుల ననుష్ఠించి తీరవలసినదె.

ప్ర:-యజ్ఞములలో హింసింపబడిన పశువులు పరలోక మునందు మరల నాయజమానుని హింసించునని భాగవతము లోని ప్రాచీన బర్హిచరిత్రమువలనఁ దెలియుచుండుటచేత తీర్థములందున్నైతము బసువధ చేయదగనిదని సిద్ధించుటలేదా!

ఉ:-లేదు; కర్మలయందు వైరాగ్యము నుదయింప జేయు నుద్దేశ్యముతో భాగవతమునందట్లు పలుకబడినది. అట్లు గానిచో భగవద్గీతలలో "యజ్ఞశిష్టాశినస్సంతో ముచ్యతేసర్వ కిల్బిషైః" (యజ్ఞములతో నాయా దేవతలకు విహితములగు హవిస్సులనొసగి తచ్ఛేషము నుచితరీతిని భక్షించువారు నిఖిల

దనార్థం తథోక్తత్వాత్తత్ర. కథమన్యథా గీతాసు.యజ్ఞశిష్టాశినస్సంతో ముచ్యంతే సర్వకిల్బిషైరిత్యాదిరుచ్యేత? నను యజ్ఞానాం జపయజ్ఞోస్మీతి” గీతావచనాజ్జపయజ్ఞ ఏవ ముముక్షుణా కర్తవ్యః,న తు పశుయజ్ఞ ఇతి చేన్నైవమ్.యః పశుయజ్ఞవిధానేన పరిశుద్ధ చిత్తస్తస్యైవ జపయజ్ఞాధికారః.శుద్ధచిత్తో హి మనసైకాగ్రేణ జపయజ్ఞం కర్తుం క్షమతే,యః పునర్మనస్యన్యాక్రాంతే సతి వాచా కేవలం జపతి స మిథ్యాచార ఏవ తస్మాన్నియతం యజ్ఞాదికర్మ కర్తవ్యమేవ నిష్కామమ్.

13. నను నిత్యకర్మాచరణేన ఫలభావాన్నిష్కామమితి

పాపనిర్ముక్తు లగుదురు.) అని చెప్పుటెట్లొప్పును?

ప్ర:-ముముక్షువగువాడు “యజ్ఞానాంజపయజ్ఞోఽస్మి” అను గీతావచనము ననుసరించి జపయజ్ఞముఁజేయుట దగును, గాని పశుయజ్ఞ మెంతమాత్రమును గాదు.

ఉ:-ఎవఁడు పశుయజ్ఞానుష్ఠానముచేఁ బరిశుద్ధచిత్తుఁ డగునో వానికే జపయజ్ఞమునం దధికారము. అట్టివాఁడే మనసు నేకాగ్రముగావించి జపయజ్ఞముఁ జేయఁజాలును. మానస మన్య విషయాక్రాంతమై యుండ కేవలము వాఙ్మాత్రముతో జపించువాఁడు మిథ్యాచారుఁడనఁబడును. కావున శాస్త్రవిహితమగు యాగాదినిత్యకర్మను నిష్కామముగ ననుష్ఠించు టావశ్యకము.

13. నిత్యకర్మను మానిన ప్రత్యవాయముగల్గుట మా

విశేషణం వ్యర్థమితి చేన్నైతన్. ప్రాజాపత్యాదిఫలసద్భావాన్ని
త్యకర్మానుష్ఠానస్య. కథమన్యథా పరమదయాళుః పరమేశ్వరో
నిష్ఫలాని నిత్యాని కర్మాణి విదధ్యాత్, న చైవమ్ నిత్యకర్మ
కామ్యకర్మణోరవిశేష ఇతి వాచ్యం. యదకరణే ప్రత్యవాయ
స్తన్నిత్యకర్మేతి విశేషసత్త్వాత్ "న హి కామ్యకర్మాకరణే
ప్రత్యవాయః. కింతు కామాప్రాప్తిరేవ. తస్మాన్నిత్యం నైమి
త్తికం చ కర్మేశ్వరార్థం ముముక్షుణా యావచ్చిత్తశుద్ధి
కర్తవ్యమేవ.

త్రమేగాని, చేసినచో లభించు ఫలవిశేషమేమియు లేకపోవు
టంజేసి "నిష్కామముగ ననుష్ఠించవలె" ననుట యర్థములేని
మాటయని కొందరు భావించవచ్చును. అదిసరిగాదు నిత్య
కర్మానుష్ఠానమునకు *ప్రాజాపత్యాది ఫలముగలదను విష
యము శాస్త్రసిద్ధము, అట్లుగానిచో పరమదయాళువగు బర
మేశ్వరుఁడు నిష్ఫలములగు నిత్యకర్మలను విధించి మనల
బాధించునా? మరియొకవిశేషమేమన. నిత్యకర్మలుగూడ ఫల
వంతములగుచో నిక కామ్యకర్మలకును వీనికిని భేదమేమియని
కొందరు శంకింతురు. సమాధానమునువినుఁడు—ఫలవత్త్వము
రెంటికి సమానమేయైనను 'జేయనిచో ప్రత్యవాయమునుగల్గిం
చుట' యనునొక విశేషము నిత్యకర్మలోమాత్రమే గలదు.
కామ్యకర్మలఁజేయనిచో నాయాకామములు సిద్ధించవనుమాట
యేగాని యట ప్రత్యవాయప్రసక్తియే లేదు. కావున ముముక్షు

14. జాతాయాం తు చిత్తశుద్ధౌ తస్య జ్ఞానమార్గ ఏకాధికారః.నను యావజ్జీవమగ్నిహోత్రం జుహుయాదితి, వీరహా వా ఏష దేవానాం యోగ్నిముద్వాసయతీతి చ శ్రుతేర్యావజ్జీవం నిత్యకర్మకర్తవ్యమేవ,న తు మధ్యే త్యక్తవ్యమితి చేన్నైవమ్, అశుద్ధచిత్తముద్దిశ్యైవ యావజ్జీవాదిశ్రుతిప్రవృత్తిః,కథమన్యథా "పరీక్ష్య లోకాన్ కర్మచితాన్ బ్రాహ్మణో నిర్వేదమాయా"దితి శ్రుతిః.కర్మసన్న్యాసం విదధ్యాత్, యో యత్రాధికృతస్స హి తస్యాకరణే పతతి.అజ్ఞస్తు కర్మ

వగువాఁడు చిత్తశుద్ధి గలుగువఱకు నీశ్వరార్పణ బుద్ధితో నిత్యనైమిత్తికకర్మల ననుష్ఠించ వలసినదే.

14. చిత్తశుద్ధి గలిగినపిదప కర్మానుష్ఠాన మనావశ్యకము. వానికిక జ్ఞానమార్గమునందె యధికారము. "యావజ్జీవ మగ్నిహోత్రంజుహుయాత్" (బ్రతికియున్నంతవఱకగ్నిహోత్రకర్మ ననుష్ఠింపవలెను.) "వీరహా వా ఏష దేవానాం యోగ్నిముద్వాసయతి" "అగ్నిహోత్రానుష్ఠానముఁ జేయక గార్హపత్యాద్యగ్నుల కుద్వాసముగల్పించినవాఁడు వీరహత్యాదోషమునందును) ఇత్యాదిశ్రుతుల ననుసరించి యావజ్జీవము నిత్యకర్మ జేసియే తీరవలెనని యేర్పడుచుండ మధ్యలో (చిత్తశుద్ధి గల్గినంతనె మానవలెననుట యెట్లుపొసగునని యాశంకింప నవసరము లేదు. ఏలనన నీయావజ్జీవాది శ్రుతులన్నియు జిత్తశుద్ధి గలుగనివాని విషయముననే ప్రవర్తించును. అట్లుకానిచో

ణ్యాధికృత ఇతి తదకరణే న ప తేద్విజ్ఞస్తు సాంఖ్యేఽధికృత ఇతి కర్మాకరణే న తస్య పాతిత్యమ్. ఉక్తం హి భగవతా." లోకే స్మిన్ ద్వివిధా నిష్ఠా పురా ప్రోక్తా మయానఘ। జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామితి."

15. నను నిష్కామకర్మానుష్ఠానాచ్చిత్తశుద్ధిరితి న

"పరీక్ష్యలోకాన్ కర్మచితాన్ బ్రాహ్మణో నిర్వేదమాయాత్" ("చిత్తశుద్ధిగల్గిన బ్రాహ్మణుడు కర్మమార్గమున సంపాదించిన యుత్తమ లోకోపభోగాదుల యనిత్యతను పరిశీలించి వాని నుండి విరక్తుడగును.)" ఇట్లు శ్రుతి, కర్మసన్న్యాసమును విధించుచుండ నెట్లు ఘటించును? ఎవనికి దేనియందధికారమో వాడ ద్దానినాచరింపకున్న బతితుడగుట న్యాయము. అజ్ఞుడు కర్మాధికృతుడుగాన వాడు కర్మననుష్ఠింపకున్నఁ బతితుడై తీరును. విజ్ఞుడన్ననో సాంఖ్య (జ్ఞాన) మార్గాధికృతుడుగాన వానికి కర్మలననుష్ఠింపకున్నను పాతిత్యము సంభవించదు. కావుననే భగవానుడు "లోకేస్మిన్ యోగినామ్ (పరిశుద్ధచిత్తులై యాత్మానాత్మ వివేకాదులుగల్గిన యుత్తమాధికారులకు జ్ఞాన మార్గమనియు, చిత్తపరిపాకములేని మందాధికారులకు గర్మ మార్గమనియు నిట్లు రెండుపద్ధతులను సృష్ట్యాదియందు సర్వజ్ఞుడనగు నాచే ప్రజల కభ్యుదయ నిశ్శ్రేయసములు గల్గుటకై ప్రవర్తింపఁ జేయబడినవి.) అని చెప్పియున్నాడు.

15. నిష్కామ కర్మానుష్ఠానమునవలనఁ జిత్తశుద్ధి గల్గు

నియమః.కర్మాననుష్ఠానాదపి కేషాంచిచ్చిత్తశుద్ధ్యుదయాదితి చేన్నైవమ్. జన్మాన్తరీయనిష్కామ కర్మానుష్ఠానాదిహాజన్మని కర్మాకరణాదపి చిత్తశుద్ధిర్భవతి॥ఇహాజన్మని కర్మకర్తౄణాం తు కేషాంచిత్పాపబాహుళ్యాన్నాస్మిన్నేవ జన్మని చిత్తశుద్ధిః,ఉక్తం హి భగవతా“బహూనాం జన్మనామన్తే జ్ఞానవాన్మాం ప్రపద్యతే”ఇతి.

16. కా పునశ్చిత్తశుద్ధిరితి చేదుచ్యతే,శమాదిసాధన

నను నియమ మేమున్నది? కర్మానుష్ఠానము జేయకయే కొందరు బరిశుద్ధ చిత్తులుగ గోచరించుచున్నారు. మరికొందరు కర్మల ననుష్ఠించియు జిత్తశుద్ధిశూన్యులై గనుపట్టుచున్నారు. కావున నీనియమ మనాదరణీయమని కొందరనవచ్చును. కాని నిజమది గాదు. ఈజన్మమునఁ గర్మానుష్ఠానముఁ జేయకున్నను పూర్వజన్మమునఁ దాఁజేసిన కర్మలప్రభావముననే యొకఁడు శుద్ధచిత్తుఁడు గావచ్చును. కొందరీజన్మమున విశేషించి కర్మల ననుష్ఠించినను జన్మాంతరీయమగు పాపబాహుళ్యమునఁ జేసి యీజన్మలో జిత్తశుద్ధిగలుగక పోవచ్చును. కావుననే భగవానుఁడు “బహూనాంజన్మనామన్తే జ్ఞానవాన్మాంప్రపద్యతే” (బహుతరజన్మానుష్ఠిత పుణ్యకర్మ పరిపాకవశమున జ్ఞానియై, ప్రత్యగాత్మ రూపుఁడనగు నన్ను బొందుచున్నాడు.) అని చెప్పియున్నాడు.

16 చిత్తశుద్ధియనగా శమదమాది సాధన సంపత్తియే.

సంపత్తిరితి. తథా చ సూత్రితం వ్యాసేన. "అథాతో బ్రహ్మ జిజ్ఞాసేతి అథేత్యస్య శమాదిసాధనసంపత్త్యానన్తర్యమర్థ ఇత్యభాషి చ శంకరాచార్యైః"శమో దమ ఉపరతి స్తితిక్షా శ్రద్ధా సమాధానాని ఇహాముత్రఫలభోగవిరాగః నిత్యానిత్యవస్తువివేకః, ముముక్షుత్వం శమాదిసాధనసంపత్తిః. యస్యైషా సంపత్తిర్నాస్తి స నిత్యాకరణాత్పతేదేవ. తథా చ మనుః "అకుర్వన్విహితం కర్మ నిన్దితం చ సమాచరన్ ప్రసజ్యంశ్చేన్ద్రియార్థేషు నరః పతనమృచ్ఛతి"ఇతి. న చాయం శుద్ధచిత్తపర

"అథాతో బ్రహ్మజిజ్ఞాసా అను సూత్రమున వ్యాసుఁడీ విషయమును సూచించి యున్నాఁడు. ఈసూత్రమునందలి 'అథ' శబ్దమునకు "శమాదిసాధనలు చేకూరినపిదప"యని యర్థమని శ్రీ శంకరాచార్యులు భాష్యమున వివరించిరి. శమాదులనగా శమ, దమ, ఉపరతి, తితిక్షా, శ్రద్ధా. సమాధానములు, ఇహాముత్రఫల భోగవిరాగము, నిత్యానిత్య వస్తువివేకము, ముముక్షుత్వము ననునవి. ఎవనికీ సాధనసంపత్తిలేదో యాతఁడు నిత్యకర్మల ననుష్ఠింపనివాఁడు పతితుఁడై తీరును. మనువుగూడ "అకుర్వన్విహితంకర్మ...పతనమృచ్ఛతి (విహితకర్మ ననుష్ఠింపకయు, నిషిద్ధకర్మను విడనాడకయు. స్వేచ్ఛాను సారముగ నింద్రియములనాయావిషయములలోఁ బ్రవర్తింపఁజేయు మానవుఁడు పతితుఁడగును.)"అని చెప్పుచున్నాఁడు. కొందరీశ్లోకము శుద్ధచిత్తునికి సంబంధించినదని చెప్పుట కేవలము భ్రమవిల

శ్లోక ఇతి భ్రమితవ్యం. తస్య నిందితానుష్ఠానాద్యయోగాత్. తస్మాద్యో యో వర్ణో యో య ఆశ్రమీ యస్మిన్ కర్మణ్యధికృతస్స స తత్తత్కుర్యాదేవాఫలాభిసంధి. న చ హృదాకాశే చిదాదిత్యస్సదా భాసతి భాసతే। నోదేతి నాస్తమేత్యేవ కథం సంధ్యాముపాస్మహే" ఇతిశ్రుతేర్నైవ కర్తవ్యం సంధ్యాదికమితి వాచ్యమ్, తస్యాం జ్ఞానిపరమహంసపరత్వాత్" తస్మాత్సర్వో జనోధికృతః కర్మణి విహితం కుర్యాత్.

17. తత్ర తావత్. "అత్యంతమలినః కాయో నవచ్ఛి

సితము. ఏలనన నాతనికి నిందితకర్మానుష్ఠాన ప్రసక్తి యేయుండదుగదా! కావున నాయావర్ణములకును. నాశ్రమములకును, చెందినవారు తమతమయధికారమునకుం దగినట్లు ఫలాభిసంధిరహితముగ నాయాకర్మల ననుష్ఠించవలయను. కొందరు—"హృదాకాశే...ఉపాస్మహే" హృదయాకాశమున జ్ఞానసూర్యుఁడుదయాస్తమయములు లేక నిత్యము ప్రకాశించుచుండును. ఉదయాస్తమయ కాలములందుఁ జేయఁదగిన సంధ్యావందనమెట్లుప్రసక్తమగును?)" అనుశ్రుతిననుసరించిసంధ్యావందనాదికముఁజేయ నక్కరలేదని యందురు. అదిసరికాదు. ఈశ్రుత్యర్థము జ్ఞానులగు పరమహంసలకు సంబంధించినది. కావున నధికారితారతమ్యమునుబట్టి విహితకర్మ ననుష్ఠింపక తప్పదు.

17. అందు ప్రాతస్స్నానము ముఖ్యము. "ఈశరీరము మిక్కిలి మాలిన్యముతోఁ గూడినది. ఇందలి తొమ్మిది రంధ్ర

ద్రసమన్వితః.స్రవత్యేవ దివానక్తం స్నానం తస్య విశోధన"
మితి "యామ్యం హి యాతనాదుఃఖం ప్రాతస్స్నాయీ న
పశ్య"తీతి చ స్మరణాత్ప్రాతస్స్నానమవశ్యం కర్తవ్యం.సతి
చాశౌచేశౌ చస్నానం చ కర్తవ్యమ్.ఏవం స్నాత్వా ద్విజ
ఆచమ్య సంధ్యాముపాసీత యథాకాలం యథావిధి.అహరహ
స్సన్ధ్యాముపాసీతేతి శ్రుతేః.సన్ధ్యా యేన న విజ్ఞాతా సన్ధ్యా యే
నానుపాసితా జీవమానో భవేచ్ఛూద్రో మృతశ్శ్వానోఽభి
జాయత ఇతి స్మృతేశ్చ.సన్ధ్యా చ బ్రహ్మైవ.సా సన్ధ్యాయా జగ

ములనుండియు రాత్రింబవలు నానావిధములగు మలములు
వెడలుచుండును. దీనికి శుద్ధి ప్రాతస్స్నానమునఁ జేకూరును
అనియు ప్రాతస్స్నానతత్పరుఁడగువాఁడు యమయాతనా
దుఃఖము ననుభవింపఁడు అనియు స్మృతులు దెలుపుచున్నవి.
ఇట్లు నిత్యస్నానమేగాక, ఆశౌచాదినిమిత్తములందు దత్ప్ర
యుక్తములగు (నైమిత్తిక) స్నానములనుగూడఁ జేయవల
యును. ఇట్లు స్నానముచే బరిశుద్ధుఁడై యాచమనమొనర్చి
"అహరహస్సంధ్యాముపాసీత" అను శ్రుతిననుసరించి సకాల
మున యథావిధిగ సంధ్యోపాసనమును సలుప వలయును.
" సంధ్యాయేననవిజ్ఞాతా...జాయతే (సంధ్యనెవఁడు గుర్తిం
పఁడో, అద్దాని నెవఁ డుపాసింపఁడో అట్టివాఁడు బ్రతికియున్నంత
కాలము శూద్రుఁడై మరణానంతరము శునకముగా జనిం
చును.)" అను స్మృతివచనము సైతము సంధ్యోపాసన మవశ్య

త్వాతిర్మాయాతీతా హి నిష్కలేతి స్మృతేః.తస్యాశ్చాదిత్య
మణ్డలావచ్ఛేదేనోపాసనం విధేయమ్. "ఉద్యన్తమస్తం యన్త
మాదిత్యమభిధ్యాయన్ కుర్వన్ బ్రాహ్మణో విద్వాంత్సకలం
భద్రమశ్నుతేఽసావాదిత్యో బ్రహ్మేతి చ శ్రుతేః" గాయత్రీ
మన్త్రశ్చైతత్పర ఏవేతి కృత్వా సన్ధ్యావన్దనాఙ్గతయా
(గాయత్రీజపశ్చ) కర్తవ్యః॥ న గాయత్ర్యాః పరో మన్త్ర
ఇతి స్మరణాత్,ఏవంకృతసన్ధ్యోపాసనస్య శ్రౌతస్మార్తకర్మా
నుష్ఠానయోగ్యతా సమ్భవతి,తతో వేదాధ్యయనం కర్తవ్యం.

కర్తవ్యమని సూచించుచున్నది. సన్ధ్యయనగా పరబ్రహ్మమే.
సాసన్ధ్యా...నిష్కలా (నిఖిలజగదధిష్ఠానమై మాయాతీతమై
నట్టి యే పరతత్త్వము గలదో, యదియే సన్ధ్య) అను శ్రుతి
యీయర్థమునే నిర్ధారణ చేయుచున్నది. "ఉద్యన్తమస్తం
యన్త...బ్రహ్మేతి" అను శ్రుత్యనుసారము సంధ్యాదేవత
నాదిత్య మండలమునం దుపాసింపవలయును. గాయత్రీమం
త్రమునైత మీయుపాసనమునకు సంబంధించినదియే గావున
సన్ధ్యావందనాంగముగ గాయత్రీజపమునుగూడ చేయవల
యును. "న గాయత్ర్యాఃపరోమన్త్రః గాయత్రికన్న నుత్కృ
ష్టమగు మంత్రము వేరుండలేదు. అని స్మృతి యుద్ఘోషించు
చున్నది. ఇట్లు సంధ్యోపాసనమును సలిపినవానికి శ్రౌతస్మార్త
కర్మానుష్ఠానయోగ్యత సేకూరును. పిదప" స్వాధ్యాయోఽ
ధ్యేతవ్యః" అను శ్రుతిననుసరించి వేదాధ్యయనముఁ జేయవల

స్వాధ్యాయోధ్యేతవ్య ఇతి శ్రుతేః. "వేదాక్షరాణి యావన్తి పఠితాని ద్విజోత్తమైః, తావన్తి హరినామాని కీర్తితాని న సంశయః" ఇతి స్మృతేశ్చ. తతో గృహస్థః పఞ్చసూనాపనుత్త్యర్థం వైశ్వదేవం కుర్యాత్. "కణ్డనీ పేషణీ చుల్లీ ఉదకుమ్భశ్చ మార్జనీ, పఞ్చసూనా గృహస్థస్య తాభిః స్వర్గం న గచ్ఛతీ"తి స్మరణాత్. తతో హోమం దేవతార్చామతిథిభోజనం చ కుర్యాత్, వైశ్వదేవం నిత్యహోమం తథైవాతిథిభోజనమ్ దేవతారాధనం చైవ త్యక్త్వా విప్రో మహామునే; భుక్త్వాఽజ్ఞానాన్మ

యును. "వేదాక్షరాణి... నసంశయః ద్విజోత్తములు వేదమును బఠించుచో నందలి ప్రతి యొకయక్షరమును హరినామ సంకీర్తనమునకు సమానమగు ఫలమునిచ్చును; ఇందులకెట్టిసందియమును లేదు," అని స్మృతి వేదాధ్యయన మాహాత్మ్యమును విశదీకరించుచున్నది. తదనంతరము గృహస్థుడు పంచ సూనాదోష పరిహారర్థమై వైశ్వదేవము నాచరించవలెను. "కణ్డనీ పేషణీ... నగచ్ఛతి" అను స్మృతిననుసరించి దంచుట, విసురుట, వంటచేయుట, గృహసంమార్జము సేయుట(ఊడ్చుట) మున్నగు సందర్భములలో ననేక సూక్ష్మజీవులహింస గృహస్థునకు నిత్యము ప్రసక్తమగుచుండుననియు, అయ్యది యుత్తమ (స్వర్గ) లోకప్రాప్తికి ప్రతిబంధకమనియు, దత్పరిహారార్థము వైశ్వదేవ మవశ్య కర్తవ్యమనియుఁ దెలియుచున్నది. పిదప హోమమును దేవతార్చనమును అతిథిభోజనమును నెరవేర్ప

హాదోషస్సురాపీ కథ్యతేబుధైరితి,వైశ్వదేవం దేవతార్చాం నిత్యహోమం తథాఽతిథిమ్, బ్రహ్మయజ్ఞం పితౄణాం చ తర్పణం ద్విజవల్లభ, త్యక్త్వా భుక్త్వా తథా విప్రస్సురాపీత్యుచ్యతే బుధైరితి చ స్మరణాత్ .ఏవం కృత్వా క్షుతజృంభణాదిరహితం యథా తథా పక్వమన్నమశ్నీయాత్ ,విప్రో భోజనకాలేషు క్షుతం వా జృంభణం తథా।అపానవాయోరుత్సర్గం కృత్వా విప్రస్స పాపభాగితి స్మృతేః॥అథ భోజనానన్తరం దివాస్వా

వలయును."వైశ్వదేవం...సురాపీత్యుచ్యతేబుధైః"(బ్రాహ్మణుఁడు వైశ్వదేవమును, నిత్యహోమమును, నతిథిభోజనమును, దేవతాపూజనమును, బ్రహ్మయజ్ఞమును. పితృతర్పణమును జేయక యజ్ఞానముచే భుజించినచో సురాపానముతో సమానమగు మహాపాపమును బొందును.) అని స్మృతులు బోధించుచున్నవి. ఇట్లు వైశ్వదేవాదుల నొనర్చి తుమ్ములు, ఆవలింతలు లేకుండ స్వస్థుఁడై చక్కఁగా పక్వమైన యన్నమును భుజించవలయును. "విప్రోభోజన...పాపభాక్" (బ్రాహ్మణుఁడు భోజన సమయమునందు తుమ్ముట, యావలించుట, అపానవాయువును విడచుటచేసినచో ప్రత్యవాయము నొందును.) అని స్మృతి యుపదేశించుచున్నది. భోజనమైన పిమ్మట దివాస్వాపా (పగటినిద్రా)దులను మాని యోగ్యులగు శిష్యులున్నచో వారలకు విద్యాదానముఁ జేయవలయును. ఇయ్యది, తగినజీవిక (కుటుంబ నిర్వహణోపయుక్తమగు ధన

పాదికమకుర్వన్ సత్యాం జీవికాయాం సత్సు యోగ్యశిష్యేషు విద్యాదానం కుర్యాదసత్యాం జీవికాయాం జీవనార్థమనిన్దితం కర్మ కుర్యాదసత్సు చ శిష్యేషు స్వయమేవ భాగవతాదిసద్గ్రన్థపఠనం కుర్యాదథవా భగవన్నామ జపేత్॥ "రాశబ్దోచ్చారణాదేవ ముఖాన్నిర్యాన్తి, పాతకాః పునః ప్రవేశభీత్యాత్ర మకారస్తు కవాటవ"దిత్యాదివచనాద్భగవన్నామజపో హి సర్వోత్తమః. సకలపాపనిర్వాపకః క్రమముక్తిప్రదశ్చ. తతః సాయంసమయే సంధ్యోపాసనమగ్నిహోత్రం చ కృత్వా అని

ధాన్యాదికము) గలవాని విషయము. జీవిక లేనివాడగుచో ననిందితమగు వృత్తిచే దాని నార్జింపనగును. విద్యాదానమున కర్హులగు శిష్యులు లభించనప్పుడు స్వయముగ భాగవతాది సద్గ్రంథముల పఠించవలెను లేక భగవన్నామమునైన జపించవచ్చును. "రాశబ్దో...కవాటవత్ ('రామ' నామములోని 'రా'యను నక్షరము నుచ్చరించినతోడనే హృదయాంతర్గతములై యున్న పాపములన్నియు ముఖద్వారమునుండి బయటికి వచ్చును. 'మ'అను నక్షరము నుచ్చరించగనే (అయ్యది ఓష్ఠ్యముగాన) బహిర్నిర్గతములైన పాపములు మరల లోనః బ్రవేశింపకుండ ద్వారమును మూసినట్లగును. కాగా రామ నామము సమస్త పాపహరమనుట.)" ఇత్యాదివచనముల ననుసరించి భగవన్నామజపము సర్వోత్తమమనియు, సకల పాపభంజకమనియు, క్రమముక్తి ప్రదమనియు దెలియుచు

షిద్ధదివసేషు నిశి భుక్త్వా ఋతుదివసేషు శక్తిశ్చేద్రాత్రౌ భార్యాం గత్వా భగవద్గాథాః స్మరన్నేవ శయీత తల్పే గృహస్థః॥పునరరుణోదయాత్పూర్వమేవోత్తిష్ఠేన్మలమూత్రే విసృజ్య శౌచం విధాయ స్నాయాద్య ఏవం ప్రతిదినమనుతిష్ఠతి స ఈశ్వరేణానుగృహీతో భవతి.న హి సతీశ్వరానుగ్రహే పురుషస్య దుర్లభః కశ్చిదర్థః॥అతఏవ అకామస్సర్వకామో వా మోక్షకామ ఈశ్వరం భజేతేత్యుచ్యతే శాస్త్రేషు.

18. ఇదం చ విహితం కర్మ సకామం నిష్కామం చేతి

న్నది. పిదప సాయంకాలమున సంధ్యావందనమును, ఔపాసనమును నెరవేర్చి నిషేధింపబడని దినములయందు ఋతుకాలమున రాత్రులందు యథాశక్తిగ భార్యతో క్రీడించి భగవత్కథలను స్మరించుచు గృహస్థులు పాన్పుపై శయనింపనగును. మఱల నరుణోదయమునకు మున్నే మేల్కాంచి మలమూత్రముల విసర్జించి యథోక్తరీతిని శౌచమును సలిపి స్నానముఁ జేయవలయును. ఎవడిట్లు ప్రతిదినము ననుష్ఠించునో నాతడీశ్వరానుగ్రహమునకుఁ బాత్రుడగును. ఈశ్వరానుగ్రహముగల పురుషునకు దుర్లభమగున దేదియునుండదు. కనుకనే "అకామస్సర్వకామో వా మోక్షకామ ఈశ్వరంభజేత అనిశాస్త్రములలోఁ జెప్పబడినది.

18. ఈవిహితకర్మ సకామమనియు, నిష్కామమనియు రెండు తెఱంగుల నున్నది. అందు నిష్కామము క్రమముక్తి

ద్వివిధం,తత్ర నిష్కామం క్రమముక్తికారణం.సకామన్తు సంచితం ప్రారబ్ధఞ్చేతి ద్వివిధం.తత్ర ప్రకృతదేహారంభకం జన్మాన్తరకృతం కర్మ ప్రారబ్ధం.భోగంవినా తు నాస్య క్షయః. భవిష్యద్దేహారమ్భకం తు జన్మాంతరకృతమిహజన్మని కృతం చ కర్మ సంచితం,తస్య తు జ్ఞానాత్క్షయ ఉపపద్యతే,"జ్ఞానాగ్నిదగ్ధకర్మాణ"మితి గీతావచనాత్.

19. నను అనిచ్ఛయాపి సంస్పృష్టో దహత్యేవ హి పావక ఇతి న్యాయాదకామేనాపి జ్ఞానినాపి కృతం కర్మ బంధకమేవ స్యాదితి చేన్నైవమ్॥భర్జనాద్బీజే ప్రరోహశక్తిరివ కామ

సాధనము. సకామకర్మ సంచితమనియు, ప్రారబ్ధమనియు ద్వివిధము. అందు మన ప్రస్తుత దేహోత్పత్తికి సాధనమగు జన్మాంతరీయమైన కర్మ ప్రారబ్ధ మనఁబడును. ఈజన్మయందు మను, జన్మాంతరములందును జేయబడి మన భవిష్యద్దేహము నకు కారణమగు కర్మ నశించుననని "జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం" అను గీతావచనమువలనఁ దెలియుచున్నది.

19. ఇష్టమున్నను లేకున్నను స్పృశించినవాని నగ్ని దహించునట్లు జ్ఞానియైనను నిష్కాముఁడై చేసినను కర్మబంధకమెట్లు గాకపోవునని కొందరు ప్రశ్నింతురు. అది సరికాదు. విత్తులోనుండు మొలకెత్తునట్టిశక్తి యావిత్తు నగ్నితప్తము గావించినపుడు నశించునట్లు, కర్మయందలి బంధకస్వభావము ఫలాభిలాషను పరిత్యజించుటవల్లను, నాత్మజ్ఞానమువలనను

త్యాగాద్ జ్ఞానాచ్చ కర్మణి బంధకత్వశక్తిర్నశ్యతీత్యభ్యుపగమాత్.న హ్యౌషధికామేన పృథివ్యాం భ్రమన్పురుష ఇవ యథేచ్ఛం విహరన్పురుష ఓషధిం లభతే,అతఏవేదం నిష్కామ కర్మానుష్ఠానం కర్మయోగ ఇత్యుక్తం గీతాసు.నను స్వర్గాది కామపరిత్యాగేపి చిత్తశుద్ధ్యర్థమీశ్వరప్రీత్యర్థం వా కర్మ కుర్వంతి యోగిన ఇతి కృత్వా కథ న్తస్య నిష్కామత్వమితి చేదుచ్యతే.చిత్తశుద్ధిర్మే భూయాదితి ఈశ్వరః ప్రీణాత్వితి చ

మూలముననునశించును. ఏదేని యొక యోషధి నపేక్షించి దానికై భూమిపై సంచరించువాడా యోషధిని సంపాదించునట్లు స్వేచ్ఛగ సంచరించువాఁడు సంపాదింప జాలఁడుగద! కావుననే యీనిష్కామకర్మానుష్ఠానము 'కర్మయోగ'మని భగవద్గీతలలో బేర్కొనఁబడినది. ఇందుపై గొందరు "యోగులు స్వర్గాదిఫలముల బరిత్యజించినను జిత్తశుద్ధినిగాని, ఈశ్వర ప్రీతినిగాని గోరి కర్మననుష్ఠించుటంజేసివారికర్మ నిష్కామ మెట్లగును." అని ప్రశ్నింతురు. సమాధానము వినుఁడు 'చిత్తశుద్ధి నాకుకలుగుగాక' యనిగాని 'ఈశ్వరుఁడు ప్రీతుఁడగుగాక' యనిగాని గోరకయే యతులు గర్మననుష్ఠింతురు. ఇట్లయ్యును వారికా రెండుఫలములును సిద్ధించునని గ్రహించునది. లేదా—ఎయ్యది పురుషులను బంధించునో అదియే కామమగును. బంధకముకానిది కామమేగాదు. కాగా చిత్తశుద్ధ్యాదికము స్వర్గాదులవలె బంధకముగానందున నది కామమనిపించు

కామనాం విహాయైవ యతయః కర్మ కుర్వంతి.ఏవంకరణా దపి తదుభయాత్మకం ఫలం సంభవతి.యద్వా యోగః పుంసాం బన్ధకస్స ఏవ కామ ఇత్యుచ్యతే.అబన్ధకస్తు నైవ కామః.తథాచ చిత్తశుద్ధ్యాదేరబన్ధకత్వాదకామత్వమతఏవ మోక్షకామో నిష్కామ ఇత్యుచ్యతే.తస్మాన్ముముక్షురధికృతః పురుష ఈశ్వరేణ మమేదం విహితమతః కేవలం కర్తవ్యమితి బుద్ధ్యా కర్మ కుర్యాన్న తు పరిత్యజేత్,ఫలాభిసంధిం తు త్యజేత్ "సర్వకర్మ ఫలత్యాగస్యైవ సాత్త్వికత్యాగత్వాత్ "అజ్ఞకర్తృకకర్మ

కొనదు. కావుననే మోక్షకాముఁడు నిష్కాముఁడని చెప్పఁబడుచున్నాఁడు. అందుచే ముముక్షువగు పురుషుఁడు "పరమేశ్వరుఁడు నాకీకర్మను విధించినాఁడు; నాకిదియవశ్యకర్తవ్యము" అనుభావముతోఁ గర్మననుష్ఠింపవలెనుగాని విడనాడఁగూడదు. ఫలాభిసంధిని మాత్రము బరిత్యజింపవలయును. కర్మఫలత్యాగమె సాత్త్వికమైన త్యాగమగునుగాని కర్మత్యాగముగాదు. అజ్ఞుడుసేయు కర్మత్యాగము తామసికమని "నియతస్యతు... పరికీర్తితః" యిట్లు గీతలలో నిందింపఁబడినది.

ప్ర:-భగవద్గీత "నహికశ్చిత్...అకర్మకృత్ (ఎవడుగాని యెప్పుడుగాని నిష్క్రియుడై (కర్మననుష్ఠింపక) యొకక్షణముని గడుపఁజాలఁడు.)" అని బోధించుచుండ ప్రాజ్ఞుడు మాత్రము కర్మనెట్లు విడనాడఁజాలును?

ఉ:-ఆత్మస్వరూపమును కర్తృత్వరహితమైనదానినిగ

త్యాగస్య చ గీతాసు దూషితత్వాత్ ॥నియతస్య తు సన్న్యా
సః కర్మణో నోపపద్యతే.మోహాత్తస్య పరిత్యాగస్తామసః
పరికీర్తిత ఇతి.నను ప్రాజ్ఞోపి కర్మ త్యక్తుం న శక్నుయాదేవ.న
హి కశ్చిత్క్షణమపి జాతు తిష్ఠత్యకర్మకృత్,ఇతి గీతావచనా
దితి చేన్నైవమ్,అకర్తారమాత్మానం విదన్ ప్రాజ్ఞః కర్మ
కర్తుమేవ న శక్నోతి.ఉక్తవచనన్తు అజ్ఞపరమేవ,న చాజ్ఞోపి
యత్కించిదపి కర్మాకుర్వన్ తూష్ణీం తిష్ఠేదేవేతి వాచ్యమ్.
తూష్ణీం స్థితేరపి కర్మత్వాత్ .ప్రవృత్తివన్నివృత్తిరపి కర్మేతి
గీతం హి భగవతా.కించ తూష్ణీం తిష్ఠన్నపి పురుష ఉన్మేషని

గుర్తించిన ప్రాజ్ఞుఁడు గర్మను జేయు టెట్లుఘటించును? కాఁగా
పైభగవద్గీతావచన మజ్ఞజనవిషయమని యెఱుంగునది.

ప్ర:-అజ్ఞుఁడుగూడ నేకర్మను జేయక యుదాసీనుఁడై
యుండవచ్చునుగదా?

ఉ:-అట్టి యుదాసీనస్థితియు నొక గర్మ యగును.
ప్రవృత్తివలె నివృత్తిసైతము కర్మయేయని గీతలలో భగ
వానుఁడు చెప్పియున్నాఁడుగద! మరియు నెంత యుదాసీనుఁడై
యున్న పురుషుఁడైనను నున్మేషని మేషాదికమునైన జేయకుండ
నుండజాలఁడు గాన నజ్ఞుఁడు కర్మను సన్యసించుటయనునది
యసంభావితము.

ప్ర:-మఱి ప్రాజ్ఞుఁడుమాత్ర మున్మేషని మేషాదిక
మును చేయఁడా?

మేషాదికమపి కరోత్యేవేతి నాస్త్యజ్ఞస్యాకర్మకర్తృత్వమ్. న
చ ప్రాజ్ఞోఽపి నిమేషాదికం కరోత్యేవేతి వాచ్యమ్. ప్రాజ్ఞ
ఆత్మా నిష్క్రియత్వాదశరీరత్వాత్కిమపి న కరోతి. యత్తు
నః ప్రాజ్ఞస్య దేహేన్ద్రియాదికం నిమేషాదికర్తృ తన్నైవ
ప్రాజ్ఞః. న హి ప్రాజ్ఞో దేహాదికమనాత్మానమాత్మత్వేన ప
శ్యతి మూఢ ఇవ, అయమేవ హ్యజ్ఞప్రాజ్ఞయోర్విశేషః, యద
నాత్మన్యాత్మదర్శిత్వమాత్మన్యాత్మదర్శిత్వఞ్చేతి. యత్తు నస్త
ర్కవ్యాకరణాద్యభిజ్ఞత్వం తన్నైవ ప్రాజ్ఞత్వమన్యథా కృషీ

ఉ:- ప్రాజ్ఞుఁ డాత్మతత్త్వముకన్న భిన్నుఁడుగాఁడు.
ఆత్మతత్త్వమన్ననో నిష్క్రియ మశరీరమును గావున ప్రాజ్ఞు
నకు గర్మప్రసక్తియే లేదు. ఇక ప్రాజ్ఞుని దేహము, ఇంద్రియ
ములు, ఉన్మేషనిమేషాది వ్యాపారముల జేయుచుండును.
కాని దానితో ప్రాజ్ఞునకెట్టిసంబంధమును లేదు. దేహేంద్రి
యాది జడపదార్థమును మూఢుఁ డాత్మగా భావించునుగాని
జ్ఞానియట్లు భావింపఁడుగద! ఆత్మకాని దానినాత్మగాఁజూచుట
అజ్ఞలక్షణము. ఆత్మ నాత్మగా గుర్తించుట ప్రాజ్ఞ
లక్షణము. ఇదియే యజ్ఞప్రాజ్ఞులలోని విశేషము. తర్కవ్యా
కరణాది శాస్త్రములందు గృషిపరిశ్రమముఁజేసి యుండుట సైత
ము ప్రాజ్ఞలక్షణము గాఁజాలదు. ఇట్లు కానిచో కృషీవలుఁడు
సైతము ప్రాజ్ఞుఁడు గావలసివచ్చును. ప్రాజ్ఞుఁడనగాఁ బండితుఁడు.
పండయనగా నాత్మజ్ఞానము. అది కలవాఁడె పండితుఁడు

వలస్యాపి ప్రాజ్ఞత్వాపత్తేః" ప్రాజ్ఞో హి పణ్డితః.పణ్డా చాత్మ
జ్ఞానమ్.బ్రాహ్మణః పాణ్డిత్యన్నిర్విద్య బాల్యేన తిష్ఠాసేదితి
శ్రుతేః.తస్మాద్య ఏవమాత్మానం న జానాతి తస్య కర్మణ్యే
వాధికారః.తథా చ గీతం భగవతా,"కర్మణ్యేవాధికారస్తే మా
ఫలేషు కదాచన।కురు కర్మైవ తస్మాత్త్వం పూర్వైః పూర్వ
తరం కృతమ్।నియతం కురు కర్మ త్వం కర్మ జ్యాయో హ్య
కర్మణ ఇత్యాది.

20. ఇదం చ కర్మ బన్ధకం మోచకమనుభయాత్మకం

"బ్రాహ్మణః...తిష్ఠాసేత్" అను శ్రుతివచన మీయర్థమును
సూచించుచున్నది. కావున పర్యవసానములో నెవఁడిట్లాత్మ
తత్త్వమును గుర్తింపఁడో అట్టివానికి గర్మలయందె యధికా
రము. గీతలలో భగవానుఁడు "కర్మణ్యేవా...కదాచన"
(నీకు గర్మల ననుష్ఠించుటకె యధికారము. గాని ఫలములను
గోరుటలోగాదు.)" "కురుకర్మైవ...తరంకృతం (పూర్వులగు
జనకాదిముముక్షువు లీకర్మననుష్ఠించిరి. నీవునైతము చింతన
మగు నీకర్మమార్గము నవలంబింపుము.)" "నియతం...అక
ర్మణః (నీవు శాస్త్రోపదిష్టమగుకర్మ ననుష్ఠింపుము. కర్మను
మానివేయుటకంటె ఫలాభిసంధిరహితముగ ననుష్ఠించుట
చాలశ్రేష్ఠము.)" అని యుద్ఘోషించియున్నాఁడు.

20. ఈకర్మబంధకమనియు, మోచకమనియు, ననుభ
యాత్మకమని(ఈరెండురకములలోఁ జేరనిది)యు మూఁడువిధ

చేతి త్రివిధమ్.తత్ర సకామం బన్ధకం,నిష్కామం మోచకం
భిక్షాటనాదికం శారీరం కేవలమనుభయాత్మకమ్,న హి శరీర
స్థితిమాత్రఫలకం భిక్షాటననాదేయపానాదికం కర్మ కుర్వన్యతి
ర్బధ్యతే పుణ్యేన పాపేన వా.అతఏవ స తత్కర్మ కర్మేత్యు
చ్యతే. తత్కర్తాపి పరమహంసపరివ్రాజకః కర్మీతి నోచ్యతే.
పారిశేష్యాద్విహితం ప్రతిషిద్ధం వా కర్మ యః కరోతి స ఏవ
కర్మీత్యుచ్యతే.తత్రాపి యో నిష్కామం విహితం కరోతి స
యోగీత్యుచ్యతే."యోగః కర్మసు కౌశల"మితి గీతావచ
నాత్,అస్యైవ యోగినశ్చిత్తశుద్ధ్యాదిద్వారా క్రమముక్తిః.

ములుగా నున్నది. అందుఫలాభిలాషతోఁ గూడినది బంధకము.
నిష్కామమైనది మోచకము భిక్షాటనాదికమగు కేవలశారీ
రకకర్మ యనుభయాత్మకము. అనగా-బన్ధకమును మోచక
మునుగూడ కానిది. కేవలము శరీరము నిలచుటమాత్రమే
ప్రయోజనముగాగల భిక్షాటన, నదీజలపానాది కర్మ ననుష్ఠిం
చునట్టియతి పుణ్యముచేగాని, పాపముచేగాని బంధింపఁబడుట
లేదుగదా! కావున నే యిట్టి (బంధకము మోచకముగూడ కాని)
కర్మ నిజముగా గర్మయోగాదు. అట్టికర్మను జేయువాఁడు
నిజముగా గర్మి కాఁడు. పరిశేషన్యాయముచే శాస్త్రవిహిత
మైనట్టి లేక-ప్రతిషిద్ధమైనట్టికర్మ నెవడనుష్ఠించునో, వాఁడే
గర్మియనబడును. అందును "యోగఃకర్మసుకౌశలమ్" అను
గీతావచనము ననుసరించి విహితకర్మను నిష్కామముగ నను

21. యస్తు సకామం విహితం కరోతి స ధూమాది మార్గేణ చన్ద్రలోకం గత్వా పునరావర్తతే.స ఏవ కర్మీత్యుచ్యతే,యస్తు ప్రతిషిద్ధకారీ స నరకం ప్రాప్నోతి. యోగీ చ యదీహైవ పరమాత్మానం సాక్షాత్కుర్యాత్తర్హి స బ్రహ్మైవ భవేత్,యది తు పారోక్ష్యేణ బ్రహ్మవిద్యాత్తర్హి అర్చిరాదిమార్గేణ బ్రహ్మలోకం గత్వా తత్ర బ్రహ్మాత్మసాక్షాత్కారం లబ్ధ్వా ద్విపరార్ధావసానే బ్రహ్మణా సహముచ్యేత,బ్రహ్మణా సహ తే సర్వే సమ్ప్రాప్తే ప్రతిసఞ్చరే,పరస్యాన్తే కృతాత్మానః ప్రవిశన్తి పరం పదమితి వచనాత్,తదేవం యో

ష్ఠించువాఁడు 'యోగి'యని చెప్పఁబడును. ఇట్టియోగికే చిత్తశుద్ధ్యాదిద్వారమున క్రమముక్తి లభించును.

21. ఎవఁడు ఫలాపేక్షగలవాఁడై విహితకర్మ ననుష్ఠించునో, వాఁడు ధూమాదిమార్గమున చంద్రలోకమునకేగి కొంతకాలమునకు మరల భూమిపైఁబుట్టును. ఇతఁడే కర్మియన బడును. నిషిద్ధకర్మ ననుష్ఠించువాఁడు నరకమును బొందును. యోగియన్నవో ఇచట (ఈజన్మమున)నే పరమాత్మ సాక్షాత్కారము గలవాఁడగుచో బ్రహ్మీభూతుఁడేయగును. అట్లుగాక పరోక్షముగమాత్రమే బ్రహ్మవస్తువును దెలిసినవాఁడగుచో, నర్చిరాదిమార్గమున బ్రహ్మ (హిరణ్యగర్భ) లోకమునకేగి యచట పరబ్రహ్మసాక్షాత్కారమును బడసి, బరార్ధద్వయకాలపరిసమాప్తిసమయమునం దాబ్రహ్మతో సహముక్తుఁడగును. "బ్రహ్మణాసహ...పరంపదం" అను వచన

గినామర్చిరాదిమార్గః సుకృతినాం ధూమాదిమార్గః దుష్కృ
తినాం నరకాదిమార్గశ్చేతి మార్గత్రయం శ్రుత్యారూఢమ్.

22. యోగశ్చ నిష్కామకర్మానుష్ఠానలక్షణః ప్రథ
మః,తత్రైవాసన్న్యాసినామధికారః, యమనియమాద్యనుష్ఠాన
లక్షణో ద్వితీయః,తత్ర సన్న్యాసినామేవాధికారః,సన్న్యాసం
చ గృహస్థ ఏవ స్వీకుర్యాదితి న నియమః,కిన్తు విరాగీ బ్రహ్మ
చారీ గృహస్థో వా స్వీకుర్యాదేవ. బ్రహ్మచర్యాదేవ ప్రవ్ర

మీయర్థమును బోధించుచున్నది. ఈవిధముగ యోగులకర్చి
రాదిమార్గమనియు, సకామకర్మానుష్ఠాతలకు ధూమాదిమార్గ
మనియుఁబాపులకు నరకమార్గమనియు మూఁడు మార్గములు
శ్రుతియందు ప్రసిద్ధములై యున్నవి.

22. యోగము రెండువిధములుగానున్నది. అందు మొ
దటిది నిష్కామముగ నియతకర్మననుష్ఠించుటయే. సన్న్యాసులుఁ
గానివార లీయోగమునందుమాత్రమే యధికారులగుదురు.
యమనియమాది రూపమగునట్టి యోగము రెండవది. ఇందు
సన్న్యాసులకుమాత్రమె యధికారము. సన్న్యాసమును గృహస్థు
మాత్రమే స్వీకరించవలెనను నియమము లేదు. మరేమన,
వైరాగ్యముగలవాఁడగుచో బ్రహ్మచారియైనను స్వీకరింప
వచ్చును. "బ్రహ్మచర్యాదేవ...ప్రవ్రజేత్ (బ్రహ్మచర్యము
నుండిగాని, గార్హస్థ్యమునుండిగాని ఎప్పుడు వైరాగ్యముదయిం
చునో అపుడే సన్న్యసింపవచ్చును)" అని శ్రుతి యుపదేశించు
చున్నది. యమము, నియమము, ఆసనము, ప్రాణాయామము,

జేత్ గృహాద్వా. "యదహరేవ విరజేత్తదహరేవ ప్రవ్రజే"దితి శ్రుతేః యమనియమప్రాణాయామప్రత్యాహారధ్యానధారణా సమాధిలక్షణాష్టాఙ్గస్స యోగశ్చ కర్మైవ దేహేంద్రియప్రాణమనోనిర్వర్త్యత్వాద్యమాదీనామ్.

23. తత్రయమా ద్వాదశ,అహింసా సత్యమస్తేయమసంగో హ్రీరసంచయః,ఆస్తిక్యం బ్రహ్మచర్యం చ మౌనం స్థైర్యం క్షమాభయమితి నియమాశ్చ- ద్వాదశ బాహ్యశౌచమాభ్యంతర శౌచం జపస్తపో హోమశ్శ్రద్ధా చాతిథ్యమీశ్వరా

ప్రత్యాహారము, ధ్యానము, ధారణ, సమాధియనునట్టి యెనిమిదియంగములతోఁగూడిన యీయోగముసైతము దేహము, ఇంద్రియములు, ప్రాణము, మనస్సునను వానిచే నిర్వర్తింప దగియుండుటంజేసి-కర్మలోనే యంతర్భూతమగుచున్నది.

23. అందు యమమనునది-అహింస, సత్యము, అస్తేయము, అసంగము, హ్రీ, అసంచయము, ఆస్తిక్యము, బ్రహ్మచర్యము, మౌనము, స్థైర్యము, క్షమ, అభయము అను పండ్రెండు బేధములతో నొప్పుచున్నది. నియమముసైతము-బాహ్యశౌచము,ఆభ్యంతరశౌచము,జపము,తపస్సు, హోమం, శ్రద్ధ,ఆతిథ్యము,ఈశ్వరార్చనము,తీర్థాటనము,పరోపకారచింతనము,తృప్తి,ఆచార్యసేవయను పండ్రెండువిధములుగ నున్నది. ఆసనములు కూర్మము,భద్రము,పద్మము, మయూరము, సిద్ధము,శవము మున్నగునానాభేదములనొప్పుచున్నవి.ప్రాణాయా

ర్చనం తీర్థాటనం పరార్థేహా తుష్టిరాచార్యసేవనమితి. ఆసనాని కూర్మభద్రపద్మమయూరసిద్ధశవాదీని బహూని సంతి. ప్రాణాయామ స్త్రివిధః, రేచకః పూరకః కుమ్భక శ్చేతి, ఇంద్రియాణాం హృదశ్చ విషయేభ్యస్సకాశాత్ప్రతినివర్తనం ప్రత్యాహారః, ధ్యేయత్వేన మనసి కల్పితస్య వస్తునశ్చింతనం ధ్యానం, తస్మిన్నేవ వస్తుని మనసస్స్థిరం స్థాపనం ధారణా, సమాధిశ్చిత్తసమాధానం, స చ ద్వివిధః. సవికల్పకో నిర్వికల్పక శ్చేతి, సవృత్తికస్సవికల్పకః నిర్వృత్తికో నిర్వికల్పకః—ఇతి.

24. యదత్ర నియమేషూక్తమీశ్వరార్చనం తద్బాహ్యం యత్తు ధ్యానం తదాంతరమీశ్వరార్చనమితి వివేకః.

మము—రేచకము, పూరకము, కుంభకమునని త్రివిధము. ప్రత్యాహారమనగా—ఇంద్రియములను, మనస్సును విషయములనుండి మరల్చుట. ధ్యానమనగా—మనస్సునందు ధ్యేయముగ కల్పించుకొనినవస్తువును చింతించుట. ధారణయనగా అట్టి ధ్యేయవస్తువునందు మనస్సును స్థిరముగ నిలుపుట. సమాధియనగా-చిత్తసమాధానము. ఇయ్యది సవికల్పకమనియు, నిర్వికల్పకమనియు రెండు విధములుగ నుండును. అందు వృత్తివిశిష్టమైనది అనగా—త్రిపుటితోఁగూడినది సవికల్పకమనబడును. వృత్తిరహితమైనది నిర్వికల్పకమనబడును.

24. పైనఁజెప్పఁబడిన నియమములలో నంతర్భూతమగు నీశ్వరార్చనము బాహ్యమనియు, ధ్యానము అంతరం

ద్వివిధస్య చాస్య భక్తియోగ ఇతి వ్యవహారః,తస్మాద్భక్తి
యోగోఽపి కర్మైవ. దేహేన్ద్రియాదినిర్వర్త్యత్వాద్భక్తియోగ
స్య. దేహేంద్రియాదిచేష్టా హి కర్మ,తత్ర బాహ్యమీశ్వరార్చ
నం నామ విష్ణ్వాదిప్రతిమారాధనం తదేవ గృహస్తస్య నిత్య
కర్మతయా విహితం.తత్ర యద్యపి సన్న్యాసినాం నాస్త్యధికారః
తథాపి మతగురూణాం సన్న్యాసినాం తద్దర్శనాదస్త్యేవాధి
కార ఇతి గమ్యతే,యద్వా అంతరీశ్వరమారాధయితుమశక్తా
నాం విరక్తానాం సన్న్యాసినాం తావత్తత్రైవాధికార ఇతి,

గికమగు నీశ్వరార్చనమనియు గ్రహించునది. ఈరెండురీతుల
ఈశ్వరార్చనయు భక్తియోగమని వ్యవహరింపఁబడును. ఈ
భక్తియోగముగూడ కర్మలోనేఁ జేరుచున్నది. ఏలనన-
దేహేంద్రియాదివ్యాపారములచే నిర్వర్తింపఁబడు దానినేగదా
'కర్మ'యని వ్యవహరించుచున్నాము. భక్తియోగముసైత
మిట్లు దేహేంద్రియాది నిర్వర్త్యమే యగుచున్నది. కావున
నిదియుఁగర్మయే. అందు విష్ణ్వాదిప్రతిమల నారాధించుట
బాహ్యమగు నీశ్వరార్చనము. ఇదియే గృహస్థునకు నిత్య
కర్మగా విధింపఁబడినది. సామాన్యముగఁ జూచితిమేని యిందు
సన్న్యాసుల కధికారము లేదనితోఁచును. కాని బాగుగపరిశీలిం
చుచో మతగురువులగు సన్న్యాసులలో నీబాహ్యపూజావిధా
నము సదాచారముగ నుండుటంజేసి యిందు సన్న్యాసులకుసైత
మధికారము గలదనియే దోఁచుచున్నది. లేక-కేవలము ధ్యాన

ఆభ్యంతరమీశ్వరార్చనం నామ మనసి స్వాభీష్టం దేవతా విగ్రహం కల్పయిత్వా మానసికైరేవ పత్రపుష్పఫలాదిభిస్తస్య పూజనమ్, యద్యపి గృహస్థోపి మానసికపూజాం కుర్యాదేవ. తథాపి విక్షిప్తచిత్తస్య తస్య తదసంభవాన్నాస్తి తత్ర గృహస్థస్యాధికార ఇత్యుక్తమ్. తస్మాదస్మిన్నపి భక్తియోగే విరక్తస్యైవ యతేరధికార ఆభ్యంతరే.

25. అత్రేదం తత్త్వమ్. అజితాత్మనః పురుషార్థాసిద్ధేస్సర్వైరపి పురుషార్థకామిభిర్జితాత్మభిర్భవితవ్యమ్. స వాన్ప్ర

సికముగ నీశ్వరారాధనముఁ జేయు శక్తిజాలనివిరక్తులగు సన్న్యాసులకే బాహ్యపూజావిధానమునందె యధికారమని యైనఁ జెప్పవలసియున్నది. ఇక మనస్సునందు తనకభీష్టమగు దేవతామూర్తిని నిలుపుకొని మానసికములగు పత్రపుష్పఫలాదులతో నామూర్తిని పూజించుటయే యాభ్యంతరమగు నీశ్వరార్చనము. గృహస్థునకైతమీయాభ్యంతరపూజను సలుపవచ్చును. కాని బహువిధములగు సాంసారికవిషయములచే విక్షిప్తచిత్తుడైయుండు నాతనికిది దుర్ఘటముగావున ముందు గృహస్థులకిందధికారము లేదని చెప్పఁబడినది. కావున నీయాభ్యంతర భక్తియోగమునందుకైతము విరక్తుడగు సన్న్యాసికే యధికారము.

25. ఇది యిందలి రహస్యము. ఏమనగా—ఆత్మజయము లేనివారికి పురుషార్థము (మోక్షము)

జయశ్చతుర్విధః దేహజయ ఇన్ద్రియజయః ప్రాణజయశ్చిత్త జయశ్చేతి,తత్ర పూర్వపూర్వజయవత ఏవోత్తరజయసిద్ధిరితి తావద్దేహజయః కర్తవ్యః. దేహజయోనామ యథేచ్ఛం విహరతో దేహస్యైకస్మిన్ కర్మణ్యవస్థాపనం.యద్యపి పశుమారాదయః స్వదేహం పశుహననాదౌ వ్యవస్థాపయన్తి తథాపి న స దేహజయః.విహితే కర్మణి దేహావస్థాపనస్యైవ దేహజయత్వాత్.తస్మాత్ప్రవృత్తి స్వభావతయా స్వత ఏవ కుత్ర చిత్కర్మణి వ్యగ్రం దేహం తావత్పురుషకర్మణి విహితే

సిద్ధింపదుగాన పురుషార్థకాములగు ప్రతి వారును జితాత్ములగుట యత్యావశ్యకము. ఆత్మజయము- దేహజయమనియు, నింద్రియమనియు, ప్రాణజయమనియు, జిత్తజయమనియు నాల్గువిధములుగనున్నది. ఈజయము క్రమ సాధ్యమేగాని ముందువానిఁజయింపకఁ దరువాతవాని జయించుట యసాధ్యము. కావున మున్ముందు దేహజయమును సంపాదింపవలయును. దేహజయమనగా-యథేచ్ఛగా విహరించు శరీరము నొకనియతమగు కర్మయందు నిలుపుటయే. మాంసమునకై పశువుల వధించువారా యొక్కపనియందే తమ దేహమును నియమించుచున్నను నది దేహజయముకాదు. బాగుగ పరిశీలించితిమేని శాస్త్రవిహితమగు కర్మయందు శరీరమును బ్రవర్తింపజేయుటయే దేహజయమగును. కావున ప్రవృత్తిస్వభావమగుటఁజేసి స్వయముగనే విధినిషేధముల నాదరింపక యే దేని

స్థాపయేత్. ఏవం విజితదేహః స్వతఏవ శబ్దాదివిషయవ్యగ్రాన్
శ్రోత్రాదీన్ హి తేషు వేదశ్రవణాదిషు నియమయేత్తతో స్యేంద్రి
యజయస్స్యాత్. ఏవం జితేంద్రియః ప్రాణాయామం విధాయ
ప్రాణజయం సంపాదయేత్. న హి ప్రాణాయామం వినా
ప్రాణో జేతుం శక్యతే. అస్మింశ్చ ప్రాణజయే సన్న్యాసినామే
వాధికారః, ప్రాణాయామినామూర్ధ్వరేతస్కతయా భావ్యత్వా
త్. యద్యపి గాయత్రీమంత్రోచ్చారణపర్యంతకాలప్రాణా
యామో గృహస్థస్యాపి విషయః, తథాపి దీర్ఘకాలికప్రాణా

నొక కర్మయందు లగ్నమగుచుండు దేహమును బురుషుండు
ప్రయత్నపూర్వకముగ విహితకర్మలందుఁ బ్రవర్తింపఁ జేయ
వలయును. ఇట్లు దేహజయమును సంపాదించినపిదప శబ్దస్ప
ర్శాదివిషయములందు స్వేచ్ఛాసంసక్తములై యుండు శ్రోత్రత్వ
గాదీంద్రియములను వేదశ్రవణాదివిహితములందు నియమింపవల
యును. ఇట్లు జితేంద్రియుడై సవాహ ప్రాణాయామమును చేసి ప్రా
ణజయమును సంపాదింపగలుగును. ఏలయన, ప్రాణాయామము చే
యక ప్రాణజయము శక్యముగాదుగద! ప్రాణాయామము జేయు
వారూర్ధ్వరేతస్కులుగా నుండవలెగాన ఈప్రాణజయములో స
న్న్యాసులకు మాత్రమే యధికారము. గాయత్రీ మంత్రోచ్చారణ
సమకాలమున జేయు లఘుప్రాణాయామము గృహస్థులకు విహి
తము స్నానసంధ్యావందనాది కర్మాంగముగ ప్రసక్తమగుచుం
డును. కాని దీర్ఘకాలిక ప్రాణాయామము మాత్రము గృహస్థ
విషయకము గాదని తెలియునది. ఇట్లు ప్రాణనిరోధరూపమగు

యామో న తస్య విషయ ఇతి వేద్యమ్.ఏవంసతి ప్రాణజయే ప్రాణనిరోధాత్మకే మనోజయస్సంభవతి,సతోర్హ్యుచ్ఛ్వాసనిశ్వాసయోః ప్రాణవృత్త్యోః మన స్తత్తద్విషయాన్ కామయతే సుఖేన,ఏవం జితమానసః జితేంద్రియో భవతి,మనః ప్రవృత్తిపూర్వకత్వాదింద్రియవ్యాపారస్య.న హి మనసి శబ్దవ్యగ్రే చక్షురున్మీలితమపి రూపం గృహ్ణాతి.ఏవం జితేంద్రియో జితదేహశ్చ భవతి॥ఇంద్రియవ్యాపారపూర్వకత్వాద్దేహవ్యాపారస్య.చక్షుషా త్వచా వా పురుషో ఘటం గృహీత్వా హి హస్తాభ్యాం గృహ్ణాతి:-న చ హస్తాదయః కర్మేంద్రియాణ్యేవ

ప్రాణజయము లభించినపుడె మనోజయము సంభవించును. ఏలయన ప్రాణవృత్తులగు నుచ్ఛ్వాస నిశ్వాసము లున్నంత వరకే గదా యాయావిషయములను సులభముగ మనస్సు గోరుచుండుట! ఇట్లు మనస్సును జయించినవాఁడు జితేంద్రియుడగును. ఏలయన చక్షురాదీంద్రియములు నెరపు వ్యాపారమంతయు మనస్సుపై ఆధారపడియుండును. మనస్సు శ్రవణేంద్రియముతోఁజేరి శబ్దమును గ్రహించుసమయమున కన్ను దెఱువఁబడియున్నను నీలపీతాదిరూపముల గ్రహింపజాలదు గద! ఈవిధముగనే శరీరవ్యాపారమంతయునింద్రియవ్యాపారాధీన మగుటంజేసి జితేంద్రియుఁడగువాఁడు జితదేహుఁడగును. చక్షురింద్రియముచేఁగాని, త్వగింద్రియముచేఁగాని ముందు తెలిసికొనియేగదా పిదప హస్తములచే గ్రహింపగడంగును!

న దేహ ఇతి వాచ్యమ్.కర్మేంద్రియాణాం దేహఏవాంతర్భా వాత్.తస్మాన్మనోజయవతస్సులభా అపీంద్రియజయాదయః మ నోజయం ప్రత్యుపాయభూతా ఏవేతి కృత్వా తావద్దేహ జయాయ నిష్కామకర్మానుష్ఠానమవశ్యం కర్తవ్యమ్.మత్తస్య దేహజయో దుష్కర ఇత్యభిప్రాయాదేవ ఏకాదశ్యుపవాసా దికం విహితం.కూర్మాసనాదీన్యపి దేహజయార్థాన్యేవ.న హి జితేష్వపి దేహాదిషు కదాచిత్కోఽపి విశ్వాసం కుర్యాత్.యేన జితదేహస్య సన్న్యాసినఃపునర్దేహజయార్థమాసనవిధానం వ్యర్థ మితి చోద్యేత.

హస్తాదులుసైతముకర్మేంద్రియములేగాని దేహముగాదుగదా యని శంకింపవలదు. కర్మేంద్రియములన్నియు దేహములోఁ జేరినవేగద! కాగా మనోజయముగలవానికింద్రియజయాదులు సులభములే యైనను మనోజయమునకివి సాధనభూతములగు టంజేసి మున్ముందు దేహజయమునకై నిష్కామకర్మానుష్ఠాన మవశ్య కర్తవ్య మగుచున్నది. మదించియున్నవానికి దేహ జయము దుష్కరమను నభిప్రాయముతోనే నేకాదశ్యాదులం దుపవాసము విహితమైనది. కూర్మాసనాదులుసహితము దేహ జయమున కుద్దేశింపఁబడినవే. ఈ దేహము మిక్కిలి దుర్దాంత మైనట్టిది. దీనినొకప్పుడు జయించినను అంతటితో నమ్మియుం డుట కవకాశములేదు. ఎప్పటికప్పుడు దానిని శిక్షించి సరి యైన మార్గములోనుంచు టావశ్యకము. ఈరహస్యమును

26. ఏవం జితాత్మనే స్వముపపన్నాయ శిష్యాయ వక్ష్యమాణలక్షణం జ్ఞానయోగముపదిశేత్ తత్త్వవిత్. యస్తు అనేవంవిధాయ మహావాక్యోపదేశం కుర్యాత్స పతేదేవ॥ అజ్ఞస్యాశ్రద్దధానస్య శుద్ధం బ్రహ్మేతి యో వదేత్। మహానరకజాలేషు స తేన వినియుజ్యత ఇతి శ్రుతేః, నను శ్రౌతమేవాయమర్థః న తు యౌక్తిక ఇతి చేన్నైవమ్, అజ్ఞో హి కర్మణ్యధికృతః ప్రాప్య మహావాక్యోపదేశం చిత్తశుద్ధ్యభావాజ్జ్ఞాన

గుర్తించితిమేని, విహితకర్మానుష్ఠానముచే బూర్వమే జితదేహుడై యుండు సన్యాసికి మఱల దేహజయార్థము కూర్మాసనాదుల విధించుట వ్యర్థమనుశంక గలుగజాలదు.

26. ఈవిధముగ జితాత్ముడై నతికడకరుగుదెంచిన శిష్యునకు తత్త్వవేత్తయగునాతడు ముందుసెప్పబోవు జ్ఞానయోగము నుపదేశింపదగును. ఇట్టియోగ్యతలేనివానికి మహావాక్యముల నుపదేశించువాడు పతితుడైతీరును. "అజ్ఞస్యాశ్రద్దధానస్య...వినియుజ్యతే(అజ్ఞునకును, శ్రద్ధావిరహితునకును బ్రహ్మతత్త్వము నుపదేశించువాడు మహానరకముల పాలగును.)" అనుశ్రుతి యీయర్థమును బోధించుచున్నది. ఈవిషయము శ్రుతిప్రాప్తమేగాని యుక్తిసిద్ధముగాదని శంకింపవలదు. అజ్ఞతాదశలో కర్మాధికారియై యుండువాడు మహావాక్యోపదేశమును బొందినచో సరియగు చిత్తశుద్ధి లేకపోవుటచే తత్త్వజ్ఞానము లభింపకుండుటయు, విహితకర్మానుష్ఠాన

మప్రాప్యైవ విహితకర్మత్యాగాత్పతితత్వస్యార్థస్య యౌక్తికత్వాత్. కిఞ్చ అజితాత్మా హి విద్యామదేనాభక్ష్యభక్షణమగమ్యాగమనం చ కుర్వన్క్రమేణ తాం విద్యామపి విస్మృత్యాధఃపతేదేవ, తస్మాజ్జితాత్మనః ప్రశాన్తస్యైవాత్మవిద్యాయామధికారః. అతఏవ శాన్తో దాన్త ఉపరత స్తితిక్షుస్సమాహితశ్శ్రద్ధావిత్తో భూత్వాఽఽత్మన్యేవాత్మానం పశ్యేదితి శ్రూయతే, యద్యప్యుపరతిశ్చిత్తవిక్షేపాభావ ఏవ న సన్న్యాస ఇతి సిద్ధాన్తస్తథాప్యసన్న్యాసినశ్చిత్తవిక్షేపాభావాభావాదుపరతిస్సన్న్యాస ఇత్యుచ్యతే లక్షణయా॥ అతఏవ సన్న్యాసిన ఏవ జ్ఞానమార్గే వక్ష్యమాణేఽధికారః.

మును పరిత్యజించుటయు సంభవించి పతితుడగుననువిషయము యౌక్తికమేయగును. మఱియు నజితాత్ముఁడగువానికి బ్రహ్మవిద్య నుపదేశించినచో నాతడావిద్యామదముచే నభక్ష్యభక్షణము, అగమ్యాగమనము మున్నగువానిఁజేయుచు క్రమముగ నావిద్యనుగూడ విస్మరించి యధఃపాతము నొందిపోగును. కాగా నాత్మజయము గలిగిన ప్రశాంతుఁడుమాత్రమే యాత్మవిద్యయం దధికారి కావుననే "శాంతో దాంత ఉపరత. . . పశ్యేత్" అని శ్రుతియుపదేశించుచున్నది. ఈ శ్రుతివాక్యములోని యుపరతిపదమునకు 'చిత్తవిక్షేపము లేకుండుట' యే సహజమగు నర్థము. కాని సన్న్యాసమర్థము గాదనియే సిద్ధాంతము. అయినను సన్న్యాసిగానివానికి చిత్తవిక్షేపము లేకుండుట యసం

27. యద్యపి గృహస్థస్య విప్రస్య వేదాధ్యయనసత్త్వా దుపనిషదధ్యయనమపి సిద్ధమేవేతి వేదాంతాధికారోఽస్త్యేవ, తథాపి న గృహస్థస్య బ్రహ్మమీమాంసాయామధికారః. న హి వేదాంతాధ్యయనమాత్రసత్త్వేన బ్రహ్మమీమాంసాధికార స్సంభవతి. తస్మాద్గృహస్థో వేదాన్తాన్ పఠిత్వా తదర్థమాపా తతో జానాత్యేవాతఏవ నిత్యానిత్యవస్తువివేకసత్త్వాత్తస్య ముముక్షా జాయతే. పశ్చాత్సన్న్యస్యైవ స బ్రహ్మమీమాం సాం కుర్యాత్, బ్రహ్మమీమాంసా చ భగవతా బాదరాయ

భావితముగాన నుపరతిశబ్దమునకు లాక్షణికముగ సన్న్యాసమే యర్థమని గ్రహించునది. కావున సన్న్యాసికే చెప్పబోవు జ్ఞాన మార్గమునం దధికారము.

27. సామాన్యముగ జూచినచో గృహస్థుఁడగు బ్రాహ్మణునకుఁగూడ వేదాధ్యయనకాలమునందంతర్భూతమగు నుపనిషదధ్యయనము సైతము సిద్ధించియుండునుగాన, వేదాంతాధికారముండియేయున్నది. అయినను గృహస్థునకు బ్రహ్మమీమాంసయం దధికారములేదు. వేదాంతాధ్యయనము జేసినంతమాత్రమున బ్రహ్మమీమాంసయం దధికారము సంభవించదుగద! అందువలన గృహస్థుఁడుపనిషత్తులఁబఠించి దదర్థమునాపాతమాత్రముగ గుర్తించును. తన్మూలమున నిత్యానిత్యవస్తువివేకము గలుగుటంజేసి యాతనికి ముముక్ష (ముక్తి నందవలెననుకోరిక) యుదయించును. అనంతరము సన్న్యసించి

ణేన కృతా అథాతో బ్రహ్మజిజ్ఞాసేత్యాదిశ్చతురధ్యాయీ. తద్భాష్యఞ్చాకృత శ్రీశఙ్కరాచార్యః. సభాష్యాయాస్తస్యా ఏవ వేదాన్తశాస్త్రమితి వ్యవహారః. నైతావన్మాత్రేణ వేదాన్తానామశాస్త్రత్వం శఙ్కనీయం, వేదాన్తకుసుమగ్రథనార్థత్వాచ్ఛారీరకసూత్రాణాం. తస్మాదధీతవేదాంతానామపి గృహస్థానాం న శారీరకసూత్రాధ్యయనాధికారః, అతఏవ పాణినాపి పారాశర్యశిలాలిభ్యాం భిక్షునటసూత్రయోరితి శారీరకసూత్రాణాం భిక్షుసూత్రత్వముక్తమ్. భగవద్గీతాధ్యయనే

బ్రహ్మమీమాంస (విచారము) కు బూనుకొనవలయును. బ్రహ్మమీమాంసను భగవద్బాదరాయణమహర్షి 'అథాతో బ్రహ్మజిజ్ఞాసా' యను సూత్రముతో నారంభించి నాలుగధ్యాయముల గ్రంథముగ వెలయించెను. తద్భాష్యము శ్రీశంకరాచార్యప్రణీతమై ప్రసిద్ధినందినది. భాష్యముతోగూడిన యా బ్రహ్మమీమాంసకే వేదాంతశాస్త్రమని వ్యవహారము. ఉపనిషద్వాక్యములు శాస్త్రమెట్లగునని శంకింపరాదు. విడివిడిగానున్న యుపనిషద్వాక్యములనెడి పుష్పములనొక దారమునకు గుచ్చినటుల శారీరకసూత్రము పూర్వపక్షసిద్ధాంతఫక్కికతో సమన్వయపరచుటంజేసి శాస్త్రత్వం సిద్ధించియున్నది. ఈశాస్త్రమభ్యసించుటకుపనిషదధ్యయనంచేసినను గృహస్థులకధికారము లేదు కావున నేవ్యాకరణసూత్రప్రణేతయగుపాణిని "పారాశర్యశిలాలిభ్యాం భిక్షునటసూత్రయోః" అనుసూత్రమున శారీరకసూ

తు గృహస్థోప్యధికరోత్యేవ, ఏవం భిక్షుసూత్రాధ్యయనాభావే పి గీతాధ్యయనేన గృహస్థోపి తత్త్వం జానీయాదేవేతి కృత్వా కేచిద్గృహస్థస్యాప్యాత్మవిద్యాధికారో స్తీతి బ్రువతే. ఏవం తత్త ద్భాషాప్రబంధాధ్యయనవశా త్తత్తద్భాషావిదస్సర్వేపి తత్త్వం విద్యురేవ, అతఏవ సర్వేషామపి జ్ఞానేస్తి స్త్రీశూద్రాదీనా మప్యధికార ఇతి శ్రీశఙ్కరాచార్యా ఊచుః.

28. మమత్వేవం ప్రతిభాతి. యః ప్రశాంతో జితేం ద్రియశ్చ ముముక్షుయా తత్త్వం జిజ్ఞాసతి జ్ఞాతుం చ శక్నోతి,

---

త్రములను భిక్షు(సన్యాసి)సూత్రములనుగ నిర్దేశించియున్నాడు. భగవద్గీతాధ్యయనమునందు గృహస్థునకు సైత మధికారము గలదు. పైనఁజెప్పినరీతిని భిక్షుసూత్రముల నధ్యయనము సేయుటకధికారము లేకపోయినను భగవద్గీతాధ్యయనముచే గృహస్థుఁడు తత్త్వజ్ఞానమును సంపాదింపవచ్చునని యేర్పడు చుండుటచే గృహస్థునకుఁగూడ ఆత్మవిద్యాధికారము గలదని కొందఱు సెప్పుచున్నారు. ఇట్లె ఆయాభాషలలోని ప్రబంధము లను పఠించుటమూలమున నాయాభాషలఁ బరిచయముగల వారందరును తత్త్వజ్ఞానమును బడయువచ్చును. కనుకనే స్త్రీ శూద్రాదులతోసహా సర్వులకును జ్ఞానమునందధికారము గల దని శ్రీ శంకరాచార్యులు పలికిరి.

28. నాకుమాత్రమిట్లుతోచుచున్నది. ఎవఁడు ప్రశాం తుఁడై, జితేంద్రియుఁడై ముక్తినందు తలంపుతో దత్త్వమును

స యేన కేనాపి విధినా తత్త్వం జానీయాదేవ, జ్ఞాతే తు తత్త్వే కూపఖానకన్యాయేన శాస్త్రాతిక్రమణజస్య పాపస్య నిర్మూలనాశసద్భావాదితి. తస్మాత్ తత్త్వజ్ఞానోపయోగిచిత్తశుద్ధ్యర్థం నిష్కామకర్మానుష్ఠానలక్షణం కర్మయోగం గృహస్థః-

శ్రీ శ్రీ శ్రీ

దెలియఁగోరునో, అట్లు దెలియఁసమర్థుడై కూడనుండునో యట్టివాఁడేవిధముగ నైనను తత్త్వజ్ఞానమును సంపాదించి తీరును. తత్త్వజ్ఞానముదయించినతోడనే-బావినిత్రవ్వినపుడు శరీరమున కంటుకొనినపంక మాబావిలోనినీటిచేత నే బ్రక్షాళితమగునట్లు-శాస్త్రాతిక్రమణజనితమగు పాపముసమూలముగ నున్మూలితమగును. పర్యవసానములో-తత్త్వజ్ఞానోపయుక్తమగు చిత్తశుద్ధి గల్గుటకై నిష్కామ కర్మానుష్ఠానరూపమగు కర్మయోగమును గృహస్థుఁడును, నష్టాంగ యోగానుష్టానరూప

శ్రీ శ్రీ శ్రీ

అష్టాంగయోగానుష్ఠానలక్షణం కర్మయోగం యతిశ్చావశ్యం కుర్యాదితి సఙ్క్షేపః.

ఇతి మోక్షప్రాసాదస్య ప్రథమంకర్మసోపానమ్

శ్రీ హయగ్రీవార్పణమస్తు

విరోధికృత్ ఫాల్గుణబహుళ ప్రతిపత్

మగు యోగమును సన్యాసియు దప్పక చేయవలయునని సారాంశము.

ఇది మోక్షప్రాసాదముయొక్క కర్మసోపాన మనెడి ప్రథమసోపానము.

శ్రీ హయగ్రీవార్పణమస్తు

విరోధికృన్నామసంవత్సర ఫాల్గుణ బహుళ పాడ్యమినాడు రచింపఁబడెను.

ఆంధ్రవివరణకర్త

"పూర్వమీమాంసప్రవీణ" సన్నిధానంలక్ష్మీనారాయణమూర్తి
మునిసిపల్ హైస్కూలు పండితుఁడు
విజయవాడ

కోటేశ్వర ప్రెస్, నరసరావుపేట.

శ్రీ హయగ్రీవాయ నమః

అథ

మోక్షప్రాసాదస్య

ద్వితీయం జ్ఞానసోపానమ్

1. ద్వావేవ పదార్థౌ ఆత్మా అనాత్మా చేతి. న ను పరమాత్మేతి తృతీయః పదార్థోఽస్తీతి వాచ్యమ్. స ఆత్మేతి శ్రుత్యాపరమాత్మనఏవాత్మత్వాత్. న చ తర్హి జీవస్తృతీయోఽస్తీతివాచ్యమ్. జీవాత్మనోరభేదాత్ 'అనేనజీవేనాత్మనానుప్రవిశ్యేతి' శ్రుతేః. తయోరాత్మానాత్మనోరవగతిర్జ్ఞానం, తచ్చాత్మా

---

1. ఆత్మయనియు, అనాత్మ (ప్రపంచము) యనియు రెండుపదార్థములుగలవు. పరమాత్మయను మూడవపదార్థము గలదనుట సరిగాదు. ఏలయన-"స ఆత్మా" అను శ్రుతిననుసరించి పరమాత్మయే ఆత్మయని తెలియుచున్నది. కావున నీరెండును వేర్వేరుపదార్థములు గాజాలవు. జీవుడను వేరొక పదార్థముగలదనుటయు భ్రమయే. కారణమేమన "అనేనజీవేనాత్మనానుప్రవిశ్య" అను శ్రుతిననుసరించి జీవుడాత్మకన్న భిన్నుడుగాడని విదితమగుచున్నది. ఈయాత్మానాత్మల నెఱుంగుటయే జ్ఞానమనబడును. ఈజ్ఞానము ఆత్మానాత్మలలక్షణములపై ఆధారపడి యున్నది. లోకమున సయితము కంబు

నాత్మనోర్లక్షణాధీనం. న హి కంబుగ్రీవాదిలక్షణమవిజ్ఞాయ కోఽపి ఘటం జానాతి.

2. తచ్చ లక్షణం స్వరూపం తటస్థం చేతి ద్వివిధం. తత్ర స్వరూపలక్షణమాత్మనస్సచ్చిదానందం "సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ. విజ్ఞానమానందం బ్రహ్మేతి" చ శ్రుతేః. జగజ్జన్మస్థితి లయకారణత్వమాత్మనస్తటస్థలక్షణం. "యతో వా ఇమాని భూతాని జాయంతే. యేన జాతాని జీవంతి, యత్ప్రయన్త్యభి సంవిశంతి. తద్బ్రహ్మేతి" శ్రుతేః. అనృతం జడం దుఃఖఞ్చా నాత్మనస్స్వరూపం. కార్యత్వం తు తటస్థలక్షణమనాత్మనః.

గ్రీవాదిలక్షణము నెఱుంగక యెవఁడుగాని ఘటాదివస్తువులను గుర్తింపజాలఁడుగదా!

2. ఆలక్షణముగూడ స్వరూపలక్షణమనియు, తటస్థ లక్షణమనియు రెండువిధములుగ నుండును. అందు "సత్యంజ్ఞాన మనన్తంబ్రహ్మ" "విజ్ఞానమానన్దంబ్రహ్మ" అను శ్రుత్యను సారము సచ్చిదానందమే ఆత్మకు స్వరూపలక్షణమని తెలియు నది. ఇక 'జగత్తుయొక్క సృష్టిస్థితిలయములకు కారణమై యుండుట' ఆత్మకు తటస్థలక్షణము. "యతోవా...తద్బ్రహ్మ"అను శ్రుతివలన నీయర్థము సిద్ధించుచున్నది. ఇట్లే-అనృత జడదుఃఖాత్మకమైయుండుట అనాత్మరూపమగు ప్రపంచము నకు స్వరూపలక్షణము, కార్యత్వము - అనగా - ఇతర వస్తువులనుండి పుట్టినదై యుండుట తటస్థ లక్షణము.

3. కారణత్వాదేవాత్మా సత్యః, కార్యత్వాదేవానాత్మాఽనృతః. యథా కారణత్వాన్మృత్తికా సత్యా, కార్యత్వాద్ఘటాదిరనృతః. "వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్య"మితి శ్రుతేః.

4. ఆత్మనా చానాత్మా వేద్యత ఇత్యాత్మా జ్ఞానస్వరూపః, జడస్త్వనాత్మా. న చాత్మాపి మనసాఽనాత్మనా

ఆత్మకు సత్యజ్ఞానానందములు స్వరూప లక్షణమనియు, అనాత్మకు అనృతజడదుఃఖములు స్వరూపమనియు పైన పేర్కొనబడినది. ఈయాత్మానాత్మస్వరూపములిక. క్రమక్రమముగ వివరింప బడును.

3. కారణముగావుననే యాత్మ సత్యమైనది. కార్యమగుటంజేసియే యనాత్మభూతిమగు ప్రపంచమనృతము. మృత్తునుండి ఘటశరావాదులుబుట్టుచున్నవి. అందుకారణమగు మృత్తుసత్యమనియు, కార్యములగు ఘటశరావాదిరూపము లనృతములనియు మనకు తెలియును. ఈయర్థమునే "వాచారంభణం... సత్యం" అను శ్రుతిసమర్థించుచున్నది.

4. ఆత్మచే అనాత్మ తెలియబడుచున్నదిగాన ఆత్మ జ్ఞానస్వరూపము, అనాత్మ జడము. ఇచటకొందరు–"మనసైవానుద్రష్టవ్యం" అను శ్రుతి యాత్మసాక్షాత్కారమునకు అనాత్మవస్తువగు మనస్సుసాధనమని బోధించుచున్నది. ఐనపుడు తెలుసుకొనునదిగాన మనస్సె జ్ఞానస్వరూపమనియు, తెలియ

వేద్యత్వే. మనసైవానుద్రష్టవ్యమితి శ్రుతేరితి వాచ్యం, మనసా య ఆత్మానం వేత్తి స ఆత్మైవ వేత్తి. అతఏవ స్వయంజ్యోతిరాత్మా. జ్ఞానం సర్వావభాసకం స్వప్రకాశఞ్చ. న హి జ్ఞానమన్యేన

జడమనదిగాన ఆత్మయే జడమనియు నేల చెప్పరాదు? అని శంకింప వచ్చును. సమాధానమును వినుము—మనస్సుచే ఆత్మ తెలియబడు ననువిషయము సరియైనదే. కాని అట్లాత్మను తెలుసుకొనునది ఆత్మయేకాని మనస్సుకాదు. తెలుసుకొనుటలో మనస్సు ఉపకరణముమాత్రమే. కావుననే యాత్మ స్వయంజ్యోతీరూపముగ పేర్కొనబడినది. జ్ఞానము సర్వమును ప్రకాశింప జేయునదిమాత్రమేగాక స్వప్రకాశముగూడ నైయున్నది. అనగా— తాను ప్రకాశించుట కితరాపేక్ష గలదిగాక తనకుతానై ప్రకాశించునది. జ్ఞానముగూడ మఱియొకదాని సాహాయ్యముచే ప్రకాశించునని చెప్పినచో దానిని ప్రకాశింప జేయుటకు మఱియొకటియు, తత్ప్రకాశమునకు వేరొకటియు, ఇట్లనంతముగ ప్రకాశకవస్తువుల నంగీకరింపవలసివచ్చి అనవస్థాదోషము సంక్రమించును. ఇట్లు జ్ఞానస్వరూప మగుటనుబట్టి గూడ ఆత్మ ఇతరముచే తెలియబడునదిగాదు. ఇందుపై మఱియొకశంక బయలుదేరుచున్నది. ఏమనగా — ఆత్మజ్ఞాతయే (తెలుసుకొనువాడే) గాని జ్ఞానము (తెలివి) గాదుగదా.—కాగా పైనచెప్పినట్లు స్వయంప్రకాశాదికము జ్ఞానమునకు సంభవించినను జ్ఞాతయగు ఆత్మ కెట్లుఘటించును? అని, ఇందుకు సమాధా

భాస్యతే,అన్యథా అనవస్థాదోషాత్.ఏవం జ్ఞానస్వరూపత్వాది ప్యాత్మా నాన్యేన వేద్యతే.న చ జ్ఞాతైవాత్మా న జ్ఞానమితి వాచ్యం,జ్ఞాతురేవ జ్ఞానం స్వరూపమితి.తచ్చ జ్ఞానమేక మే వేత్యాత్మైక ఏవ,ఘటాదివిషయభేదాదేవ జ్ఞానభేదవ్యవహారః.

5. స చాత్మా భూమత్వాత్సుఖరూపః,యత్ర నాన్య త్పశ్యతి నాన్యచ్ఛృణోతి నాన్యద్విజానాతి స భూమా,యో వై

నము-ఇతరస్థలములలో జ్ఞాతకును జ్ఞానమునకు నభేదవ్యవహార మున్నవిషయమును కాదనుటలేదు. కాని యచట జ్ఞానశబ్ద ముచే ముఖ్యజ్ఞానముగాక, అంతఃకరణవృత్తియే చెప్పబడు చుండును. ప్రకృతమునందన్ననో అట్లుగాక జ్ఞాతయగు ఆత్మకు స్వరూపభూతమగుజ్ఞానమును గ్రహింపవలసియున్నది. అట్టిచో నిక పై శంక కవకాశముండదని విజ్ఞులు తెలియకపోరు. ఇట్టిజ్ఞాన మొక్కటియేగాని యిందునానాత్వము లేదు. జ్ఞాన మొక్కటి యైనపుడు జ్ఞానస్వరూపమైన యాత్మయునొక్కటియే యనక తప్పదు. ఘటజ్ఞానము, పటజ్ఞానము ఇట్లు నానాజ్ఞానములు వ్యవహారములో నున్నవిగద. జ్ఞాన మొక్కటేయనుట యెట్లు పొసఁగునని కొందరనవచ్చును. అదిసరిగాదు. ఏలయన-నిజము నకీనానాత్వము జ్ఞేయములగు (తెలియబడు) ఘటపటాది వస్తువులకు సంబంధించినదేగాని జ్ఞానమునకు చెందినదిగాదు.

5. ఆయాత్మవస్తువు భూమమగుటంజేసి సుఖరూపమై యున్నది. "యత్రనాన్యత్పశ్యతి. . .తదమృతమ్"అను శ్రుతి

భూమా తదమృతమితి చ శ్రుతేః.సర్వస్య పుత్రమిత్రకళత్రాదే రాత్మార్థమేవ ప్రియత్వే న ప్రియతమత్వాదాత్మా హి సుఖ రూపః.సుఖం హి సర్వేషాం ప్రీతివిషయః,ఆత్మనస్సుఖరూప త్వాదేవసర్వే సుషుప్తింవాంఛంతి గచ్ఛంతి చ,సుషుప్తావేక ఏవాఽత్మానుభూయతే.నాన్యః కోపి ప్రపంచః,ఉత్థితశ్చ స్వా నుభూతమాత్మసుఖం స్మరతి,సుఖమహమస్వాప్సమితి.తస్మా

వలన నీవిషయము తెలియుచున్నది. ప్రతివానికిని తనకుపయో గింతురను కారణమున నేగదా పుత్రమిత్రకళత్రాదులు ప్రియు లగుచున్నారు. దీనినిబట్టి యాలోచించినచో వీరికన్న నాత్మ ప్రియతమమని యేర్పడుచున్నది. ఎవరుగానీ ప్రేమించునది సుఖము నేగద! ఆత్మ సుఖరూపమైనది గావున ఎల్లవారును సుషుప్తిని (నిద్రను) కోరుచుండుటయు, దానినిపొందుటయు సంభవించుచున్నది. ఏలయనగా – గాఢనిద్రలో ఆత్మాను భవముమాత్రమే యుండును. కాని వేఱుప్రపంచమేమియు గోచరింపదు. నిద్రనుండి మేల్కాంచినవాఁడు "నేనుహాయి (సుఖము)గా నిద్రించితిని అని తానను భవించిన యాత్మసుఖ మును స్మరించుచుండును. కావున నాత్మ సుఖస్వరూపమని యంగీకరింపకతప్పదు. ఇందుపై కొందఱు– "ఆత్మసుఖస్వరూప మగుచో, మనకు గలుగుచుండు సుఖమనిత్యము గావున నాత్మయు ననిత్యముగావలసి వచ్చునుగదా"యని ప్రశ్నింప వచ్చును. కాని మనకుగలుగుసుఖ మనిత్యమగుటకు కారణ

త్సుఖరూపఏవాత్మా.న చైవమనిత్య ఆత్మేతి మన్తవ్యం, తత్ర ద్విషయానిత్యత్వాదేవ విషయసుఖస్యానిత్యత్వం,న తు వస్తుత ఇతికృత్వా సుఖస్య నిత్యత్వాత్ .అంతర్ముఖమనోవృత్తిప్రతి ఫలితమాత్మసుఖం హి విషయసుఖమితి వ్యపదిశ్యతే.యథా ఘటాద్యాకారమనోవృత్తిప్రతిఫలితం చైతన్యం జ్ఞానమితి. అనాత్మా తు దుఃఖరూపఏవ. దేహాదే స్తథాత్వదర్శనాత్ .న చ ప్రియత్వాదనాత్మా సుఖరూపశ్చేతి వాచ్యమనాత్మగతస్య

మాయాసుఖసాధనములగు విషయము లనిత్యములగుటయే గాని యన్యముగాదు. కావున సుఖస్వరూపమగునాత్మ నిత్యమగుట కెట్టిసందియమును లేదు. బాహ్యప్రదేశమునందలి ఘట పటాదులను మనము గ్రహించునపుడు మనమనోవృత్తి బహిర్ముఖమై ఆయాఘటపటాద్యాకారములను ధరించును. అట్టి వృత్తిలో ప్రతిబింబించిన చైతన్యరూపమగు నాత్మయే 'జ్ఞాన' మని చెప్పబడుచుండును. అట్లే అంతర్ముఖమైన మనోవృత్తిలో ప్రతిబింబితమైన సుఖరూపమైన యాత్మయే 'సుఖ'మనివ్యవహరింపబడును. అనాత్మయంతయు దుఃఖరూపమే. దేహాదులు దుఃఖరూపములనునదియందఱెరిగినదేగద! పుత్రమిత్రకళత్రాదికమగు ననాత్మవస్తుజాతము సైతము ప్రియమగుటఁజేసి సుఖరూపమనుట సరిగాదు. ఈయనాత్మవస్తువులయందు మనకు గలుగుచుండు ప్రీతి యాత్మవస్తువును నిమిత్తము జేసికొనికలుగు నదియేగాని వాస్తవికముగాదు. ఆత్మకు సుఖమునుగలిగించు

ప్రియత్వస్య తస్యాత్మోపాధికత్వేనాతాత్త్వికత్వాత్. ఆత్మన
స్సుఖజనకో హ్యనాత్మా ప్రియ ఇత్యుచ్యతే. కిఞ్చ ప్రియో౽ప్య
నాత్మా అనిత్యత్వాద్దుఃఖరూపఏవ. సంసారిణో హి పుత్రాదిషు
ప్రీతిం కుర్వాణాస్తన్నాశాచ్ఛోచంతో దృశ్యంతే. న హ్యేవ
మాత్మరతః పరమహంసశ్శోచతి, నిత్యత్వాదాత్మనః, తస్మాత్స
చ్చిదానంద ఆత్మా అనృతజడదుఃఖరూపో నాత్మేతి సిద్ధమ్.

6. ఏవం సత్యత్వేన నిత్యత్వాదేవ ఆత్మా సర్వానాత్మ
కారణమిత్యుచ్యతే, అసత్యత్వేనానిత్యత్వాదేవానాత్మవర్గః కా

టనుబట్టియేగదా యనాత్మ ప్రియమని చెప్పబడుచుండుట!
మఱియు ననాత్మవస్తు వొకవేళ ప్రియమని యంగీకరించినను
అది యనిత్యమగుటచే దుఃఖరూపమనక తప్పదు. పుత్రాదులు
ప్రీతిపాత్రములుగనున్నను అవి నశించినపుడు సంసారులెంతగా
శోకింతురో మనము చూచుచునేయున్నాము. కాని యాత్మ
రతుడగు పరమహంస అట్లుదుఃఖింపడుగద! ఇట్లగుటకు కారణ
మేమి? ఆత్మవస్తువు నిత్యమగుటకన్న వేరుకారణమేమున్నది.
కావున ఆత్మ సచ్చిదానందస్వరూపమనియు, అనాత్మ అనృత
జడదుఃఖాత్మకమనియు సిద్ధించుచున్నది.

6. ఇట్లాత్మపదార్థము సత్యమగుటచే నిత్యముగూడ
నగుచున్నది. కావుననే అనాత్మభూతమగు సమస్తజగత్తుకును
కారణమని చెప్పబడుచున్నది అసత్యముగావున. అనిత్యమగుటం
జేసియే యనాత్మవర్గము 'కార్య' మనబడుచున్నది. ఇచట

ర్యమిత్యుచ్యతే. నను కార్యకారణయోస్సాలక్షణ్యనియమా న్నాత్మకార్యమనాత్మేతి చేన్నైవమ్, అనాత్మకారణస్యాన్యస్యా భావాత్. అనాత్మనః కార్యత్వేన తత్కారణస్యావశ్యకత్వా చ్చ. కార్యకారణయోస్సాలక్షణ్యనియమః రజ్జుసర్పాదౌ భగ్న ఏవ. తస్మాదాత్మైవానాత్మకారణమ్.

కొందఱు-"కార్యకారణములు చాలవరకు సమానలక్షణములు గలవైయుండుట (ఘటము—మృత్తు, పటము—తంతువులు ఇత్యాదులలో) మనకనుభవసిద్ధమైయున్నది. కాని కారణ మగు ఆత్మ సత్యజ్ఞానానంద స్వరూపమనియు, కార్యమగు అనాత్మ అనృతజడదుఃఖాత్మకమనియు చెప్పుటచే నీరెండు పదార్థములకు సాలక్షణ్యమిసుమంతయు లేకపోగా, పై పెచ్చు వైలక్షణ్యము (పరస్పరవిరుద్ధలక్షణములు గల్గియుండుట) తటస్థించుచున్నది. కావున నీకార్యకారణభావము సరిగాదు" అని శంకింపవచ్చును. ఇందుకుసమాధానమును తెలుపుచున్నాము అసలున్నవి ఆత్మానాత్మలు రెండేవస్తువులని మొదటనే నిరూపించియున్నాము. అందనాత్మ కార్యరూపమనియు పేర్కొనియుంటిమి. ఉన్నవిరెండేవస్తువులైనపుడు, అందనాత్మ కార్యరూపమైనపుడు పరిశేషన్యాయముచే ఆత్మ కారణమైయుండక తప్పదుగద! కారణములేని కార్యముండుటయు సర్వానుభవ విరుద్ధము. ఇంతియుగాదు. కార్యకారణములు సమానలక్షణ ములుగలవై యుండవలెనను నియమముకూడ సార్వత్రికము

7. స చానాత్మా తావదేకఏవ అవ్యాకృతపదార్థః అస్యైవావ్యాకృతస్య మాయేతీశ్వరశక్తిరితి ప్రకృతిరిత్యవ్యక్త మితి చ నామాని సంతి.నీలపీతాదిరూపాని తు న సంతి.స చావ్యాకృతః సత్త్వం రజస్తమశ్చేతి త్రివిధో జాతః.ఏవం త్రిగుణాత్మకాదవ్యాకృతాత్త్రివిధో మహాన్ జాతస్తతస్త్రి విధో౽హఙ్కారో జాతః.తస్మాచ్చాహఙ్కారాత్సాత్త్వికాన్మ నో దేవాశ్చ జజ్ఞిరే.రాజసాత్త్వింద్రియాణి తామసాదహఙ్కా

గాదు. రజ్జుసర్పాదులయం దానియమము వ్యభిచరించక తప్పదుగదా! కావున నాత్మయే యనాత్మకు కారణమనుట కెట్టియాటంకమును లేదు.

7. ఆ యనాత్మయొకేఅవ్యాకృతపదార్థముగ నుండెను. ఈయవ్యాకృతమునకే మాయయనియు, ఈశ్వరశక్తియనియు, ప్రకృతి యనియు, అవ్యక్తమనియు నామములు మాత్రము గలవు. కాని నీలపీతాదిరూపము లెవ్వియు లేవు. ఆ యనాత్మ సత్త్వము, రజస్సు తమస్సుఅను మూడువిధములుగ నయ్యెను ఇట్లు త్రిగుణాత్మకమగు అవ్యాకృతమునుండి త్రివిధమగు మహత్పదార్థమును అట్లే మహత్తునుండి త్రివిధాహంకార మును జనియించెను. అందు సాత్త్వికాహంకారమునుండి మన స్సును దేవతలును బుట్టిరి. రాజసాహంకారమునుండి యింద్రి యములును, తామసాహంకారమునుండి 'శబ్ద'మను గుణముతో గూడిన యాకాశమును నుత్పన్నములయ్యెను. "తస్మాద్వా...

ర్రాత్తావచ్ఛబ్దగుణకమాకాశమాసీత్.న చ ఆత్మన ఆకాశస్సం భూత ఇతి శ్రుతేరాత్మన ఏవాకాశం జాతమితి వాచ్యం,మా యామహదాదిక్రమేణ జాతమితి తదర్థాత్.ఆకాశాద్వాయు శ్శబ్దస్పర్శగుణో జాతః వాయోరగ్నిశ్శబ్దస్పర్శరూపగుణో జాతః.అగ్నేర్జలం శబ్దస్పర్శరూపరసగుణం జాతం జలాచ్ఛ భూమిశ్శబ్దస్పర్శరూపరసగంధగుణా జాతా.తత్ర యో బాహ్యో వాయుస్స ఏవాంతరః ప్రాణ ఇత్యుచ్యతే.యద్వా యో మహానిత్యుక్తస్స ఏవ ప్రాణః.హిరణ్యగర్భరూపత్వా

సంభూతః" అను శ్రుతిననుసరించి ఆత్మనుండి యాకాశము పుట్టె నట్లు తెలియుచుండ, తామసాహంకారమునుండి పుట్టినదనుట యెట్లు పొసగునని శంకింపవలదు. ఇతర శ్రుతివచనములతో నీశ్రుతి సమన్వితము గావలెనన్నచో ఆత్మనుండి యాకాశము పుట్టుట మాయామహదహంకారాది క్రమముననేయని యంగీకరింపవలసియున్నది. శబ్దగుణకమగు నాకాశమునుండి శబ్ద, స్పర్శగుణములతోఁగూడిన వాయువును, అందుండి శబ్ద, స్పర్శ, రూప, గుణములుగల అగ్నియు, దానినుండి శబ్ద స్పర్శ రూప రస గుణములుగల జలమును అద్దానివలన శబ్ద, స్పర్శ, రూప, రస, గన్ధగుణములుగల పృథివియు జనియించెను. అందు బాహ్యదేశమున సంచరించువాయువే శరీరాంతర్భాగ మున చరించినపుడు 'ప్రాణ'మని వ్యవహరింపబడును. లేదా— హిరణ్యగర్భతత్త్వము సమష్టిప్రాణమగుటచే మహత్పదార్థమే

న్మహాతః. హిరణ్యగర్భస్య చ సమష్టిప్రాణత్వాదితి. ఏతేభ్యః
పంచభ్యో భూతేభ్య ఆకాశాదిభ్య ఈశ్వరేణ మాయినా పంచీ
కృతేభ్యస్స్థావరజంగమాత్మకం భౌతికజాతం సర్వం
జాతమచేతనం చ పర్వతాదికమితి దిక్.

8. అయమేవానాత్మవర్గో భోక్తురాత్మనో భోగ్యం
భవతి. యద్యప్యకర్తాఽభోక్తా చ కేవలఆత్మా తథాపి తత్తద
నాత్మతాదాత్మ్యాధ్యాసాత్తం తం భోగమనుభగవతీవ. తథాహి అ
వ్యాకృతాజ్ఞానాదినామక కారణశరీరధ్యాసాత్సుషుప్తమానంద
మజ్ఞానం చాత్మానుభవతి. ఇంద్రియపంచక ప్రాణపంచక తన్మా
త్రాపంచకాంతః కరణరూపషోడశతత్త్వాత్మక లిఙ్గశరీర తాదా

ప్రాణమని చెప్పబడునని గ్రహించునది. ఈయాకాశాది పంచ
భూతములును మాయి(వశీకృతమాయుడు, మాయోపాధికుడు)
అగు నీశ్వరునిచే పంచీకృతములుకాగా వానినుండిస్థావరజంగ
మాత్మకమగు చేతనాచేతన భౌతికప్రపంచమంతయుఁబుట్టినది.
ఇది సృష్టిక్రమసంగ్రహము.

8. ఆత్మభోక్త. ఆతనకీయనాత్మవర్గ(ప్రపంచ)మంతయు
భోగ్యము, నిజమున కాత్మ కర్తృత్వముగాని, భోక్తృత్వము
గాని లేని శుద్ధస్వరూపుడే. అట్లయ్యును ఆయాయనాత్మపదార్థ
ముతో తదాత్మ్యమును పొందుటచే ఆయాభోగము ననుభ
వించుచున్నట్లుండును చూడుడు! అవ్యాకృతము, అజ్ఞానము
మున్నగు పేర్లతో పిలువబడు కారణశరీరము నభిమానించు

త్మ్యధ్యాసం చ ప్రపద్యస్వప్నాననుభవతి.దృశ్యమానమనుష్య పశ్వాదిస్థూలశరీర తాదాత్మ్యధ్యాసమపి ప్రపద్యజాగ్రద్భోగా ననుభవతి,ఏవమయం తం తం భోగమనుభవంతం యావన్మన్యతే తావత్సంసారసాగరే మజ్జతి.యావత్తు గురూపదేశాదినా నిష్కలం నిష్క్రియం శాంతం సచ్చిదానందమాత్మానం మన్యతే,తదా ముక్తో భవతి."సమానే వృక్షే పురుషో నిమగ్నో నీశయా శోచతి ముహ్యమానః,జుష్టం యదా పశ్యత్యన్యమీ శమస్య మహిమానమితి వీతశోక" ఇత్యుపనిషత్ప్రమా ణ్యాత్.

టంజేసి యాత్మ సుషుప్తికాలములోని యానందమును అజ్ఞాన మును అనుభవించును. అట్లే పంచజ్ఞానేంద్రియములు, పంచ ప్రాణములు, పంచతన్మాత్రలు అంతఃకరణమునను పదునాఱు తత్త్వముల సమష్టిరూపమగు లింగశరీరాభిమానముచే స్వా ప్నిక పదార్థముల ననుభవించును, ఆవిధముగనే మనకిపుడు గోచరించుచున్న మనుష్య పశ్వాది స్థూలశరీరముల నభిమా నించుటమూలమున జాగ్రత్కాలికములగు భోగముల ననుభ వించును. ఇట్లాత్మ తన్నాయాభోగముల ననుభవించువానినిగ నెంతకాలము భావించునో అంతవఱకు సంసార సాగరమున నిమగ్నుడై యుండును. ఎన్నడు గురూపదేశాదులవలన తన స్వరూపము-నిష్కలము, నిష్క్రియము, శాంతము, సచ్చిదా నందమునని తెలియునో, అపుడు ముక్తుడగును. ఈవిషయము

9. నను కథమీశ్వరస్యైవ సంసారసముద్రే మజ్జనమితి చేత్పృచ్ఛ!మాయాం.న హి వయం మాయాకృత్యం నిరూపయితుం శక్నుమః.సా హి సర్వమప్యఘటితం ఘటయతి.

10. యద్వాఏక ఏవాత్మా బింబప్రతిబింబభావే నేశజీవభావం ప్రాప్తః.తత్ర బింబేశ్వరస్య నాంతఃకరణసంసారః కింతు ప్రతిబింబజీవస్యైవ, ఉపాధేః ప్రతిబింబపక్షపాతిత్వాత్ !॥

"సమానవృక్షే...వీతశోకః" అను ఉపనిషద్వచన ప్రామాణ్యముచే సిద్ధించుచున్నది.

9. "ఈశ్వరుడే సంసారసముద్రములో మునుగుటయా! ఇదియెట్లు?"అను ప్రశ్నను మమ్మడుగకుడు అంతగ నడుగవలసినచో ఆమాయనె యడుగుడు. అఘటిత ఘటనా పటీయసియగు నామాయయొక్క విలాసమును నిరూపించుటకు మేమెంతవారము?

10. లేక ఒకేయాత్మ బింబప్రతీబింబభావముచే ఈశ్వరుడనియు, జీవుడనియు పేర్కొనబడుచున్నాడు. అట్టిచో నీయంతఃకరణకృతమగు సంసారమంతయు తత్ప్రతిబింబభూతుడగు జీవునకు సంబంధించినదేగాని, బింబభూతుడగు నీశ్వరునకు సంబంధించినది గాజాలదు. ఉపాధి ప్రతిబింబపక్షపాతియైయుండుట సర్వానుభవసిద్ధమే. నీరుచలించుచున్నపుడందలి సూర్యప్రతిబింబమే చలించుచుండునుగాని యాకాశమందలి సూర్యబింబము చలింపదుగద! ఇట్లే అంతఃకరణము సంచరించినపుడు తత్ప్రతి

జలేచలతి ఖలు ఖద్యోతప్రతిబింబఏవ చలతి న తు గగనగతః
ఖద్యోతబిమ్బః. ఏవమంతఃకరణే సంసరతిసతి తత్ప్రతిబింబజీవఏవ
సంసరతి న త్వీశ్వరః, ప్రతిబింబస్యాప్యయం ధర్మో న స్వాభావి
కః, కిం తూపాధికృతఏవేతి వస్తుతో౽సంసార్యేవ జీవః. ఏవ
మనాదేరంతఃకరణతాదాత్మ్యాధ్యాసాత్సంసరన్నయం జీవో
యదా శ్రవణమననాదినా తదంతఃకరణమాత్మప్రవణం విదధ్యా
త్తదా స్వస్వరూపం పరమాత్మానమాత్మత్వేన విదిత్వా
ముచ్యేత. ప్రతిబింబస్య హి బింబో భవతి స్వరూపమాత్మా చ.
అస్య చ విదుషో యావద్దేహపాతమంతః.కరణభంగాభావాజ్జీ

బింబ భూతుడగు జీవుడే సంసారించుచుండునుగాని యీశ్వరుడుగా
జాలడు. ప్రతిబింబమునకునైత మీసంసారము స్వాభావికము
గాదు. మరేమన అంతఃకరణరూపమగు నుపాధిని నిమిత్తముగ
జేసికొని యేర్పడినట్టిదే. కాగా వస్తుస్థితిలో జీవు డసంసారియే
ఇట్లనాదియగు నంతఃకరణ తాదాత్మ్యాధ్యాసమువలన సంసా
రిగానున్న యీజీవుడు శ్రవణమననాదుల ద్వారమున నంతః
కరణము నాత్మప్రవణముగ జేయజాలినపుడు తనను పరమాత్మ
స్వరూపునిగ గుర్తించి ముక్తుడగును. ప్రతిబింబమునకు
వాస్తవికస్వరూపము బింబమేగద! ఇట్టి తత్త్వవేత్తకు వర్త
మానశరీరపాత (వినాశ) పర్యంతము లింగశరీరము భంగము
నొందక నిలచియుండునుగాన జీవన్ముక్తియే లభించును. శరీర
పాతమైనపిదప లింగశరీరభంగమగుటచేసి విదేహముక్తియే

వన్ముక్తిరేవ.పతితే తు దేహే లింగభంగాద్విదేహముక్తిరేవ,
ఇమామేవకైవల్యమితి బ్రహ్మసాయుజ్యమితి చ వదంతి.

11. ఇదం చ పరమాత్మవేదనం ప్రత్యక్షమితి పరోక్షమితి చ ద్వివిధమ్.తత్ర ప్రత్యక్షాదేవ సాక్షాన్ముక్తిః."తద్విద్వాన్ పుణ్యాపాపే విధూయ నిరంజనః పరమంసామ్యముపై"తీతి శ్రుతేః,పరోక్షాద్వేదనాత్తు బ్రహ్మలోకప్రాప్తిద్వారా క్రమముక్తిః.జ్ఞానస్య పరోక్షత్వప్రత్యక్షత్వే తు స్వానుభవైకవేద్యే"అహం బ్రహ్మా"స్మీతి నిశ్చయస్తు ద్వివిధాదపి జ్ఞానాత్సంభవతి.యస్య తు నాస్తి స నిశ్చయస్స పరోక్షజ్ఞాన్యపి

సిద్ధించును. ఈవిదేహముక్తినే కైవల్యమనియు, బ్రహ్మసాయుజ్యమనియుఁ జెప్పుదురు.

11. ఈ యాత్మజ్ఞానము ప్రత్యక్షమనియు, పరోక్షమనియు ద్వివిధము. అందు ప్రత్యక్షజ్ఞానమే సాక్షాన్ముక్తిసాధనము. "తద్విద్వాన్...సామ్యముపైతి (తత్త్వజ్ఞానసంపన్నుఁడు పుణ్యపాప సంబంధ బంధములేక నిరంజనుఁడై సాక్షాత్పరమాత్మ భావమునే పొందుచున్నాఁడు.)" అని శ్రుతియీవిషయమును తెలుపుచున్నది. పరోక్షజ్ఞానమువలన నన్ననో బ్రహ్మలోక ప్రాప్తిద్వారమున క్రమముక్తి లభించును. జ్ఞానము ప్రత్యక్షమా పరోక్షమాయన్నవిషయము స్వానుభవైకవేద్యము, "అహంబ్రహ్మాస్మి" (నేనుబ్రహ్మస్వరూపిని) అన్ననిశ్చయము ప్రత్యక్షపరోక్ష జ్ఞానములరెంటను సంభవించును.ఎవనికట్టినిశ్చయముండదో, ఆతఁడుపరోక్షజ్ఞానిగూడ గాఁజాలఁడు.రాగద్వేషాద

ఏ భవత్యేవ. యస్య తు కామాదిలక్షణహృదయగ్రంథిర్నాస్తి స విద్వాన్కృతాత్మసాక్షాత్కార ఇత్యుచ్యతే. "భిద్యతే హృదయగ్రంథి శ్ఛిద్యంతే సర్వసంశయాః. క్షీయన్తే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే" ఇతి శ్రుతేః. తస్మాన్ముముక్షుణాఽఽత్మైవ జ్ఞాతవ్యః. "ఆత్మా వాఽరే ద్రష్టవ్య" ఇతి "తమేతం విదిత్వాఽతిమృత్యుమే" తీత్యాదిశ్రుతేః. ఆత్మజ్ఞానాదన్యో నాస్తి ముక్తిమార్గః. "నాన్యః పన్థా విద్యతేఽయనాయే" తిశ్రుతేః. తచ్చాత్మజ్ఞానం శ్రవణమనననిదిధ్యాసనాధీనం. తత్ర శ్రవణం నామ గురుసకాశాద్వేదాన్తశాస్త్రశ్రవణం, మననం నామ శ్రుతియుక్తిభ్యాం తదర్థావధారణం, నిదిధ్యాస

లక్షణమగు హృదయగ్రంథి యెవనికి విడివడునో, యట్టివిద్వాం సుడేయాత్మసాక్షాత్కారముగలవాడని చెప్పబడును. "భిద్యతే ...పరావరే" అని శ్రుతి యుపదేశించుచున్నది. కావున "ఆత్మావారేద్రష్టవ్యః" "తమేతంవిదిత్వాఽతిమృత్యుమేతి" "నాన్యఃపన్థావిద్యతేఽయనాయ" ఇత్యాదిశ్రుతులననుసరించి ముముక్షువునకాత్మజ్ఞానసంపాదన మత్యావశ్యకమనియు ముక్తి నందుటకు వేఱుమార్గము లేదనియు తెలియుచున్నది. ఆ యాత్మజ్ఞానము శ్రవణమనన నిదిధ్యాసనములపై నాధారపడి యున్నది. అందు శ్రవణమనగా–గురుసమీపమునుండి వేదాంత శాస్త్రమునువినుట మననమనగా–శ్రుతియుక్తులతో గురూప దిష్టమైన యర్థమును నిర్ధారణము గావించుట. నిదిధ్యాసన మనగా–ఆత్మ తత్త్వమునందే మనస్సును లగ్నముచేయుట

నం నామాత్మన్యేవమనసః స్థాపనమితి వివేకః.తత్ర మననమేవ జ్ఞానసోపానత్వేనేహోదాహ్రియతే.నిదిధ్యాసనం తు భక్తిసోపానత్వేన వక్ష్యతే.

12. తథాహి గురుణా తత్త్వమసీత్యుపదిష్టమహావాక్యః శిష్యః స్వయం విజనే దేశే తిష్ఠన్నేవం విచారయేత్. "అనాది కాలాదారభ్య జన్మమరణాదిలక్షణసంసారసముద్రే పతితస్య శోచతో జీవస్య మమ కథమసంసారీశ్వరభావః? గురుణా చ

యని గ్రహించునది. అందుమననమనునదియేయీ ప్రకరణమున జ్ఞానసోపానముగ నుదాహరింప బడుచున్నది. నిదిధ్యాసన మన్ననో భక్తిసోపాన రూపమున ముందు ప్రకరణమున జెప్పబడును.

12. ఆ మననము చేయురీతియే నిరూపింపబడుచున్నది. గురువువలన "తత్త్వమసి (ఆపరబ్రహ్మమే నీవైయున్నావు)" అను మహావాక్యోపదేశమును బడసి శిష్యుడేకాంతప్రదేశమున గూర్చుండి స్వయముగనిట్లువిచారింపవలయును. అనాదికాలము నుండి జననమరణప్రవాహరూపమగు సంసారసాగరములోబడి దుఃఖించుచున్న జీవుడనుగదా నేను! ఇట్టినేను అసంసారియగు బ్రహ్మమగుటయెట్లు? గురువులునాకు జీవేశ్వరుల కభేదమను విషయమును బోధించియున్నారు. అయ్యది శ్రుత్యారూఢమై గూడ నుండుటచే అప్రమాణము గాజాలదు. కాగా దీని కేమి యుపపత్తి? ఔను. నిజమే! వస్తుస్థితిలో జీవు డసంసారియే.

జీవస్యేశ్వరభావ ఉపదిష్టో మమ? స చ శ్రుత్యాద్యూఢత్వాన్నా
ప్రమాణం,అతః కానన్యస్యేశ్వరస్యోపపత్తిరితి విమృశ్య సత్యమ
సంసారిత్వాజ్జీవస్యేశ్వరభావ ఉచిత ఏవ.సంసారో హ్యనాత్మ
గతః.జన్మసత్త్వవృద్ధివిపరిణామాపక్షయనాశానాం షడ్భావవి
కారాణాం సంసారసముద్రగతానాం దేహధర్మత్వాత్.క్షుత్పి
పాసయోః ప్రాణధర్మత్వాత్సుఖదుఃఖయోర్మనోధర్మత్వా
చ్చ.యద్యయం సంసార ఆత్మధర్మస్స్యాత్ సుషుప్తావపి స ఉప
లభ్యేత.ఆత్మా హి సుషుప్తావప్యస్తి,అన్యథా సుషుప్తేరసాక్షి
కత్వాపత్తేః.కామాదయశ్చ మనోధర్మా ఏవ.కామాదీన్ప్రవి

అందువలన నాత్మకీశ్వరభావ ముచితమే. ఈసంసారమంతయు
ననాత్మగతమే. సంసార సముద్రగతములగు పుట్టుట, ఉండుట,
పెరుగుట,విపరిణామము, అపక్షయము (వినాశోన్ముఖమగుట)
నశించుటయను నార్గువికారములును దేహధర్మములై యు
న్నవి.ఆకలిదప్పులు ప్రాణధర్మములు సుఖదుఃఖములు మనోధర్మ
ములు. ఈసంసారమాత్మధర్మమే యగునేని సుషుప్తికాలమున
సైతము తెలియుచుండవలసియుండును కానియట్లుండుట లేదు. ఆత్మమా
త్రము సుషుప్తిలో గూడ నున్నది. సుషుప్తిలో ఆత్మకూడ లేని
చో నిద్రనుండి సుఖముననుభవించితిననుటకు సాక్షి లేక
లేకపోవలసివచ్చును. కామాదులుసైతము మనోవికారములే
యని "...సర్వం మన ఏవ" అను శ్రుతి తెలుపుచున్నది. సుషుప్తిలో
మనస్సేయుండనప్పుడిక మనోవికారములగు కామాదులకు

కృత్స్యా సర్వం మన ఏవేతి శ్రుతేః.సుషుప్తౌ మనసోఽభావే కామాద్యభావాచ్చ.ఏవం కామాదిసాహిత్యరాహిత్యయోర్మనోధర్మత్వాదేవ మనఏవ పురుషస్య బన్ధమోక్షయోర్హేతుః "మనఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః.గుణేషు సక్తం బన్ధాయ రక్తం వా పుంసి ముక్తయే"ఇతి.వస్తుతస్తు బన్ధమోక్షావప్యంతఃకరణగతావేవ.అంతఃకరణస్య విషయాసక్తిర్బన్ధః.అన్తఃకరణనాశఏవ మోక్షఇతి.న చాన్తఃకరణస్య స్వనాశః కథమ్పురుషార్థఇతి వాచ్యమంతఃకరణనాశో జీవస్య పురుషార్థ ఇతి వచనాత్. యద్వా అంతఃకరణమాత్మరూపేణ తిష్ఠతి

తావెక్కడ? ఇట్లు కామక్రోధాదులు మనోధర్మములు గావుననే అవియుండుట, లేకపోవుట యనునది మనస్సుపై నాధారపడియున్నది. కాగా పురుషునిబంధమునకుగాని మోక్షమునకుగాని మనస్సే కారణము. "మనఏవ...ముక్తయే (మనస్సే మనుష్యుల బంధమోక్షములకు కారణము. సత్త్వరజస్తమోగుణములయం దాసక్తమైనపుడు బంధకమగును. పరమాత్మకభిముఖమైనపుడు ముక్తిహేతువగును)"అని శ్రుతిచెప్పుచున్నది. వస్తుస్థితిలో బంధమోక్షములుగూడ నంతఃకరణగతములే. అంతఃకరణము విషయాసక్తమైయుండుట బంధము. అన్తఃకరణవినాశమే మోక్షము. ఇందుపై తానునశించుటయే తనకుమోక్షమా? అగుచో నిదిపురుషార్థమె (పురుషులచేగోరబడునదె)ట్లగును? అనుశంక కవకాశములేదు. ఏలయన-అంతః

ముక్తావితి న స్వనాశప్రసఙ్గః.సర్వం హి కార్యం కారణరూపేణ వర్తమానం సన్నైనష్టమిత్యుచ్యతే,యథా భగ్నో ఘటో మృద్రూపేణ వర్తమానస్సన్నైనష్ట ఇతి.తదేవం బ్రహ్మణస్సకాశాదుదితమిదం సర్వం జగద్బ్రహ్మైవ.మృద ఉదితో ఘటాదిర్యథా మృదేవ.అతఏవ "సర్వం ఖల్విదం బ్రహ్మేతి"శ్రూయతే. ఏవమాత్మకార్యస్యానాత్మవర్గస్యైవ బ్రహ్మత్వే సతి కా పునర్మమాత్మాంశస్య జీవస్యాత్మభావే విప్రతిపత్తిః?జీవో హ్యస్య

కరణ నాశమున సిద్ధించెడి పురుషార్థము(మోక్షము) జీవునకు గాని యంతఃకరణమున కనుట లేదుగద! లేక ముక్తిదశలో అంతఃకరణము నశించుటయనగా ఆత్మరూపమై యుండుటయే యని గ్రహించునది. ఘటాదివస్తుజాతము శిథిలమై మృద్రూపముగా నున్నపుడు 'నశించిన'దని చెప్పుచున్నట్లె కార్యజాతమంతయు కారణరూపమైనపుడు వినాశమునొందినట్లు వ్యవహరింపబడును. మృత్తునుండిపుట్టిన ఘటాదికము మృద్రూపమైనట్లే బ్రహ్మనుండిపుట్టినయీజగత్తంతయు బ్రహ్మరూపమే. కావుననే "సర్వంఖల్విదంబ్రహ్మ"అని శ్రుతియుద్ఘోషించుచున్నది. ఇట్లాత్మకార్యమగు అనాత్మవర్గమే బ్రహ్మరూపమైనపుడిక ఆత్మయొక్కయంశమేయగు జీవుడాత్మరూపుడగుట కాటంకమేమి? ఘటాకాశము మహాకాశముయొక్క అంశమైనట్లు జీవుడీశ్వరునియంశమే. కావుననే గీతలలో "మమైవాంశో జీవలోకేజీవభూతస్సనాతనః"

రస్యాంశః.ఘటాకాశ ఇవ మహాకాశస్య.అతఏవ "మమైవాంశో జీవలోకే జీవభూతస్సనాతన" ఇతి గీతం భగవతా. అయం చాంశాంశిభావఃకల్పితో మాయయా నిరంశే అపరిచ్ఛిన్నేఽద్వైతే ఆత్మని భూమ్ని.సతి హ్యంతఃకరణాదిద్వైతే ఘటాదినేవ తేనాత్మనః పరిచ్ఛేదస్స్యాత్.సతి చ పరిచ్ఛేదే గగనవదాత్మాపి జడఏవ స్యాత్.తస్మాదపరిచ్ఛిన్నోఽద్వైత ఏక ఏవానంశ ఆత్మా మాయయా పరిచ్ఛిన్న ఇవానేక ఇవ సాంశ ఇవ ప్రతిభాతి.యథా మాయయా రజ్జుస్సర్ప ఇవ ప్రతిభాతి తద్వత్.

13. నను పరమాత్మా భవత్వేకః.జీవస్తు నైకః,ప్రతి

అని భగవానునిచే బోధింపబడినది. నిజమునకీ యంశాంశిభావము సైతము నిరంశమై, అపరిచ్ఛిన్నమై,అద్వితీయమై,సర్వవ్యాపకమైన యాత్మతత్త్వమునందు మాయచే కల్పింపబడినదియేగాని వాస్తవికముగాదు. ఎట్టిపరిచ్ఛేదమును (విభాగములు) లేనట్టి యాకాశము ఘటాదివస్తువులచే పరిచ్ఛిన్నమైనట్లు ఆత్మయు అంతఃకరణము మున్నగు ద్వైతప్రపంచమున్నపుడు పరిచ్ఛిన్నమగును. పర్ఛిన్నమైనపుడు ఆకాశాదులవలె జడము గూడ గాకతప్పదు. కాగా అజ్ఞానముచే త్రాడుపాముగ భాసించినట్లు అపరిచ్ఛిన్నము, అద్వైతము, ఏకము, అనంశనమునగు ఆత్మ–మాయచే పరిచ్ఛిన్నముగ, అనేకముగ, సాంశముగ గోచరించుచున్నది.

13. పరమాత్మ యొకడేకావచ్చును. జీవులుమాత్ర

జీవం సుఖాదిభోగభేదాదితి చేన్నైవమ్. అపరిచ్ఛిన్నస్య జీవస్య నానాత్వాయోగాత్, అనన్తో హి జీవః. స చానన్త్యాయ కల్పత ఇతి శ్రుతేః., అనన్తత్వం దేశవస్తుకాలత్రయ పరిచ్ఛేద రాహిత్యం. నిత్యత్వాదాత్మనో జీవస్య న కాలతః పరిచ్ఛేదః. వ్యాపిత్వాన్న దేశతః. సర్వాత్మత్వాన్న వస్తుతః. న చాణుర్జీవ ఇతి వాచ్యమనన్తస్య తస్యాణుత్వాయోగాత్. అతఏవ న మధ్యమపరిమాణోఽపి. న చాసర్వాత్మా జీవ ఇతి వాచ్యం "పుర

మనేకులే. ప్రతిజీవునకును గలుగుచుండు సుఖదుఃఖానుభవములు భిన్నభిన్నములుగ నున్నట్లు మనకు తెలియును. అట్టిచో జీవైకత్వవాద మెట్లుసరిపడును?" అని కొందరుశంకింతురు. అది సరిగాదు. జీవుడపరిచ్ఛిన్నుడుగాన నతనికినానాత్వము సుటింపదు. "సచానన్త్యాయకల్పతే" అను శ్రుత్యనుసారము జీవుడనంతుడై యున్నాడు. దేశముచేగాని, కాలముచేగాని, వస్తువుచేగాని విభాగముచేయ శక్యముగాని పదార్థ మనంత మనబడును. జీవుడు నిత్యుడగుటంజేసి 'ఈకాలమునన్నాడు. ఆకాలమున లేడు' అని విభాగముచేయుట శక్యముగాదు. సర్వవ్యాపకుడగుటంజేసి 'ఈదేశమునగలడు–ఆదేశమున లేడు' అని వేరు చేయుటకును వలనుపడదు. సర్వాత్మకుడగుటంజేసి 'ఈవస్తువు జీవస్వరూపము–ఈవస్తువుకాదు' అని విభజించుటయు నసంభవము. కాగా త్రివిధపరిచ్ఛేదములులేని జీవు డనంతుడనుటకు సందియమేమి? కావుననే జీవు డణుస్వరూపుడనియు, మధ్యము

త్రయే క్రీడతి యస్తు జీవ స్తతస్తు జాతం సకలం విచిత్ర”మితి శ్రుత్యా సర్వకారణస్య జీవస్య సర్వాత్మత్వాత్. స్వప్నే జీవాత్మన ఏవ సర్వజగదుదయస్థితిలయహేతుత్వస్య సర్వవిదితత్వాచ్చ. ఏవమనన్తస్య జీవస్య నానాత్వం కథం సఙ్గచ్ఛేత! సత్సు హ్యనేకేషు జీవేషు తేషామన్యోన్యం వస్తుపరిచ్ఛేదస్స్యాత్. యత్రైకో జీవోఽస్తి తత్రాన్యజీవస్థిత్యయోగాద్దేశ పరి

పరిమాణుడనియు, జెప్పుమతములు సయితము నిస్సారములని తెలియవలయును. అనంతపదార్థమున కణుత్వముగాని, మధ్యమ పరిమాణముగాని సంభవించదనుటలో నాశ్చర్యమేమి? జీవునకు సార్వాత్మ్యము లేదనువాదమును భ్రమజనితమే “పురత్రయే... విచిత్రం” అను శ్రుతిననుసరించి సర్వకారణుగా నున్న జీవుడు సర్వాత్మకు డగుటయు నుచితమేగద! ఇంతయేల, స్వప్నావస్థలో బాహ్యేంద్రియ విషయజాతమంతయు నుపరతమై యున్నతరి, నానావిధప్రపంచసృష్టి స్థితిలయములుజరుగుచుండుట కాధారము జీవతత్త్వమునకన్న వేరేమున్నది? వేరేమియు లేదని యందరెఱింగినవిషయమే. ఈవిధముగ విమర్శించుచో జీవుడనంతుడని యేర్పడుచుండ నాతనికి నానాత్వ (అనేకత్వ) మెట్లుఘటించును? జీవులనేకులైనపక్షమున వారిలో పరస్పరము వస్తుకృతమగు పరిచ్ఛేదము ప్రాప్తించును. ఒక జీవుడున్నచోట మఱియొక జీవుడుండుటకు వలనుపడదు గావున దేశనిమిత్తకమగు పరిచ్ఛేదముసయితమనివార్యమగును. ఇట్లు

చ్ఛేదోపి స్యాత్.ఏవం పరిచ్ఛేదే సతి జీవస్యాదేవ జడో ఘటాదివత్.న హి పరిచ్ఛిన్నమజడం స్యాత్.న చ జ్ఞానం పరిచ్ఛిన్న మేవేతి వాచ్యం. విషయపరిచ్ఛేదాజ్జ్ఞానపరిచ్ఛేద భ్రమ ఏవ.అపి చ యది పరిచ్ఛిన్నా జీవాస్స్యుః తహీశ్వరోపి పరిచ్ఛిన్న ఏవ స్యాత్.జీవై రీశ్వరస్య వస్తుతః పరిచ్ఛేదః. యత్ర జీవోస్తి తత్ర నేశ్వర ఇతి దేశతః పరిచ్ఛేదోపి.ఉభయమపీద

జీవునకు పరిచ్ఛేదమునంగీకరించుచో జడత్వమునుగూడ నంగీక రింపవలసివచ్చును. ఏవస్తువుగాని పరిచ్ఛిన్నమై యుండుటయు, జడముగాకుండుటయు ఘటింపదుగద! జ్ఞానమునందన్ననో పరి చ్ఛేదము భ్రమాత్మకమేగాని వాస్తవికముగాదు. అయ్యది విషయపరిచ్ఛేద మూలకము అనగా–జ్ఞేయములగు వస్తువులు భిన్నభిన్నములుగనున్న వగుటంజేసి వానిని గ్రహించుజ్ఞాన ములుగూడ భిన్నభిన్నములుగనున్నట్లు భ్రమించుచున్నామే గాని నిజమునకు జ్ఞానములో నెట్టిభేదములును లేవు. అది యేకా కారమే. ఇంతియెగాదు. జీవులు పరిచ్ఛిన్నులగుచో నీశ్వరు డును పరిచ్ఛిన్నుడేగావలసి వచ్చును. ఏలయన–జీవులద్వార మున నీశ్వరునకు వస్తుపరిచ్ఛేదము ప్రాప్తించును. మఱియు "జీవుడున్నచోట నీశ్వరుడు లేడ"ని చెప్పుటకు బాధకములేదు గాన దేశపరిచ్ఛేదమునయితము ప్రసక్తమగును. ద్వైతమతావ లంబులకునైత మీశ్వరునకిట్టి పరిచ్ఛేదములు గలవనుట సమ్మ తముగాదు. ద్వైతులీశ్వరుని సర్వవ్యాపకునిగను, అనంతుని

మనిష్టం ద్వైతినామపి,ద్వైతినోపి హీశ్వరం సర్వవ్యాపినమ నన్తమాచక్షతే.అన్యథా ఈశ్వరస్య సర్వజ్ఞత్వాదికం న స్యాత్, తస్మాజ్జీవభేదవాదః జీవేశ్వరభేద వాదశ్చ నిర్మూల ఏవ.

14. న చైవం "ద్వాసుపర్ణాసయుజాసఖాయా" ఇతి జీవేశ్వరభేదవాదిన్యాః శ్రుతేః కా గతి రితి వాచ్యమ్.కిమస్మాభిర్జీవేశయోర్వస్తుతోఽభేదః ప్రతిపాద్యతే ఉత వ్యవహారతః? ఆద్యే వస్తుతో జీవస్య భోగ ఏవ నాస్తీతి కథ న్తస్యా జీవేశ్వర

గను పేర్కొనుచున్నారు. అట్లుగానిచో ఈశ్వరునకు సర్వజ్ఞత్వాదులుసయితము సిద్ధింపకపోవలసి వచ్చును. కావున జీవ భేదవాదమును, జీవేశ్వరభేదవాదమునుగూడ నిరాధారములని యెఱుంగనది.

14. ఇట్లగుచో జీవేశ్వరభేదవాదినియగు "ద్వాసుపర్ణాసయుజాసఖాయా" అనుశ్రుతికి గతియేమియని కొందరు ప్రశ్నింపవచ్చును. కాని జీవేశ్వరులకు మేముప్రతిపాదించునట్టి యభేదము వాస్తవికమా లేక వ్యావహారికమాయను విషయము మును గ్రహించుచో నిట్టిప్రశ్నయే పుట్టదు. ఏలయన–వస్తుస్థితిలోజీవునకుభోగమేలేనపుడాశ్రుతి జీవేశ్వరభేదమును బోధించు టెట్లుఘటించును? ఇకవ్యవహారమున నన్ననో–జీవేశ్వరభేదమును మేమునంగీకరించుచునే యున్నాము. జీవుడువ్యావహారిక దశలోనున్నంతవఱకు ననాత్మ తాదాత్మ్య ధ్యాసమువలన

భేదవాదిత్వం?ద్వితీయే తు వయమపి జీవేశ్వరభేదం బ్రూమ ఏవ.జీవో హి యావద్వ్యవహారమనాత్మతాదాత్మ్యాధ్యాసా ద్భోగాననుభవత్యనేకశ్చ భవతి బిభేతి చేశ్వరాత్. తస్మా ద్వ్యావహారికం జీవేశ్వరభేదమనువదత్యేవ సా శ్రుతిః.న తు తత్త్వమసీత్యాదిశ్రుతిప్రసిద్ధమభేదముపలపతి.

15. న చ భేదశ్రుతిరేవ ప్రమాణం,వ్యవహారానురోధాతిది వాచ్యం.భేదశ్రుతేరుపపత్తిశూన్యత్వేన దుర్బలత్వాత్, సా చోపపత్తిర్దర్శితైవ.పునరప్యుపపత్త్యంతరం దర్శయామి. సతి జీవేశ్వరభేదే తయోరేకో ద్రష్టృత్వేన చిద్రూపస్స్యా

భోగముల ననుభవించుటయు, నానాత్వముగల్గియుండుటయు, ఈశ్వరునివలన భయపడుటయు అన్నియునున్నవే. కాగా "ద్వాసుపర్ణా"అనుశ్రుతి వ్యావహారికమగుజీవేశ్వరభేదమునను వదించునేగాని, "తత్త్వమసి" మున్నగుశ్రుతివచనములచే సిద్ధమగు వాస్తవికమైన యభేదమును బాధింపఁజాలదు.

15. అందుపై కొందఱు–తత్త్వమస్యాదివాక్యము లభేదమును బోధింపవచ్చును. కాని వ్యవహారానురోధిని యగుటచే భేదశ్రుతియే దానికన్న ప్రబలప్రమాణమని యేలచెప్పరాదు? అనిశంకింతురు. కాని భేదబోధకశ్రుతి నిర్యుక్తిక మగుటంజేసి దుర్బలమేయగుఁగనుగాని యభేదబోధకశ్రుతికన్న ప్రబలమెన్న డునుగాఁజాలదు. భేదబోధకశ్రుతి దుర్బలమనుట కింతకుము న్నె

దన్యో దృశ్యత్వేనాచిద్రూపస్స్యాత్, తత్ర యదీశ్వర ఏవ ద్రష్టే
త్యుచ్యతే, తర్హి దృశ్యస్య జీవస్యేశ్వరదర్శనాయోగాద్వేదాంత
శాస్త్రస్యైవ వైయర్థ్యమ్, యది జీవ ఏవ ద్రష్టేత్యుచ్యతే
తర్హీశ్వరస్యాసర్వజ్ఞత్వాపత్తిః. యది తూభావపి ద్రష్టారౌ
దృశ్యౌ చేత్యుచ్యతే, తర్హి ద్రష్టృదృశ్యధర్మద్వయసాఙ్కర్యం
స్యాత్. కిఞ్చ నాన్యోఽతోఽస్తి ద్రష్టేతి శ్రుత్యా ద్రష్ట్రన్తరం
నిషిధ్యతే తచ్చానుపపన్నం స్యాదితి జీవాభిన్న ఏవేశ్వర ఏకో
ద్రష్టా 'సలిల ఏకో ద్రష్టాఽద్వైత' ఇతి శ్రుతేః. నాపివ్యావహారికో

యుపపత్తిచూపఁబడినది. మఱల వేఱొకయుపపత్తినిచటఁజూపు
చున్నాము. ఏమనగా—జీవేశ్వరులకు భేదమునంగీకరించినపుడా
యిరువురిలో నొకఁడు ద్రష్టయగుటంజేసి చిద్రూపుఁడగును. రెం
డవవాఁడు దృశ్యత్వమునంజేసి జడరూపుఁడగును. అంతను ఈశ్వ
రుఁడే ద్రష్టయన్నచో దృశ్యరూపియగు జీవున కీశ్వరదర్శనము
సంభవింపదు గావున (ఈశ్వరసాక్షాత్కారమున ముక్తిని
బోధించు) వేదాన్తదర్శనమే వ్యర్థముగావలసివచ్చును. అట్లు
గాక జీవుఁడేద్రష్టయన్నచో ఈశ్వరుఁడు సర్వజ్ఞుఁడు కాకపోవలసి
వచ్చును. జీవేశ్వరు లుభయులును ద్రష్టలు, దృశ్యులునగుదు
రన్నచో వ్యవస్థితములై (విభిన్నవస్తుగతములై) యుండవలసిన
ద్రష్టృత్వదృశ్యత్వములకు సాంకర్యము (ఏకవస్తుగతత్వము) సంభ
వించును. మఱియు "నాన్యోఽతోఽస్తిద్రష్టా" (ఇంతకన్న ద్రష్ట
యగువాఁడు వేఱొకఁడులేఁడు)" అనుశ్రుతియు మఱియొక ద్రష్ట

జీవేశ్వరభేదో నాపలపనీయ ఇతి వాచ్యమ్, వ్యవహారస్యాజ్ఞాన
మూలకత్వాత్. అభేదస్యైవ విద్వద్వ్యవహార సిద్ధత్వాచ్చ.
"యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ.
యస్యాం జాగ్రతి భూతాని సా నిశా పశ్యతో మునే"రితిగీతా
వచనాన్నైకో౽స్తి వ్యవహారో౽జ్ఞప్రాజ్ఞయోః॥ ప్రాజ్ఞో హ్యాత్మ
రతిరాత్మక్రీడశ్చ భవతి. అజ్ఞస్తు బాహ్యారతిర్బాహ్యాక్రీడశ్చేతి:-
నైకో౽స్తి వ్యవహారో విద్వదవిదుషోః. అపి చ విద్వాంస ఏక

యున్నాడనుటను నిషేధించుచున్నది. అయ్యది యసంగతము
కావలసి వచ్చును. "సలిలఏకోద్రష్టా౽ద్వైతః"
అను శ్రుతియు జీవాభిన్నుడగు ఈశ్వరుడొకడే ద్రష్ట
యని బోధించుచున్నది. 'లోకవ్యవహారసిద్ధమగు జీవేశ్వరభేద
మునుమాత్రము కప్పిపుచ్చుట యుచితమా' యని కొందరన
వచ్చును. కాని యీవ్యవహారమంతయు నజ్ఞానమూలకమను
విషయమును విస్మరింపరాదు. పైపెచ్చు విద్వద్వ్యవహారమున
నభేదమే గోచరించుచున్నది. "యానిశా......మునేః"
అనుగీతావచనము ననుసరించి అజ్ఞప్రాజ్ఞవ్యవహారములు విభి
న్నములనువిషయము విదితమగుచున్నది. ప్రాజ్ఞుడాత్మరతిగల్గి
యాత్మవస్తువునందే క్రీడించుచుండును. అజ్ఞుడన్నో బాహ్యా
రతినిదగిలి బాహ్యవస్తువునందే క్రీడించుచుండును. కాగా విద్వ
దవిద్వద్వ్యవహారములేకరీతినుండవు. మఱియు ఆస్తికులు దేహా
తిరిక్తాత్మవస్తువు కలదనియు, నాస్తికులు దేహమేయాత్మ

ఏవాత్మేతి వ్యవహరన్తి.అవిద్వాంసస్తు నానేతి. యథా ఆస్తికా దేహావ్యతిరిక్త ఆత్మేతి నాస్తికాస్తు దేహ ఏవాత్మేతి.

16. న చైవమేకజీవవాదే చైత్రానుభూతం మైత్రః స్మరేదితి వాచ్యమ్.యేనాన్తఃకరణేనానుభవస్తేనాన్తఃకరణే నైవ స్మరణమితి కృత్వా తద్దోషాయోగాత్.తస్మాదేక ఏవ

యనియు జెప్పినట్లు విద్వాంసు లాత్మయొక్కటేయని వ్యవహరించుచున్నారు. అవిద్వాంసు లనేకాత్మలనుచున్నారు.

16 ఇచటకొందఱు-"లోకములో ఏవ్యక్తి యనుభవించిన సుఖదుఃఖముల నావ్యక్తియే కాలాన్తరమున స్మరించుచుండుటను మనము చూచుచున్నాము. కాని పైనఁజెప్పినట్లు జీవుడొకడేయనుపక్షమున చైత్రుడను వ్యక్తిచే అనుభూతములైన సుఖాదులను మైత్రుడను వేరొకవ్యక్తిచేసయితము స్మరింపబడవలసి వచ్చును. కాని యట్లుస్మరించుటను కనము. కావున నేకజీవవాదము సరికాదు"అని శంకింతురు. సమాధానమును వినుడు. జీవుడొకడేకానచ్చును. కాని యాతడు స్వతంత్రముగ సుఖదుఃఖముల ననుభవించడు. అందుకంతఃకరణము మున్నగుసాధనము లాతనికిఁగావలసియుండును. అట్లేస్మరించుటకుసయితమంతఃకరణమే సాధనము. కాగా ఏసుఖదుఃఖముల ననుభవించుట కేయంతఃకరణము జీవున కాలంబన మయ్యెనో వానిని స్మరించుటకుగూడ నదియేయాలంబన మగుచున్నది. మేము జీవున కేకత్వముఁ జెప్పుచున్నామేగాని యంతఃకరణ

జీవస్య చేశ్వరాదనన్య ఇతి సిద్ధాంతః.

17. నను యద్యేవం జీవేశ్వరాభేద స్తర్హి జీవాతిరిక్తేశ్వరాభ్యుపగమన య్యర్థత్వాన్నిరీశ్వరసాఙ్ఖ్యవాద ఏవాద్వైతిన స్తవ ప్రాప్తః.సాంఖ్యా హి వర్ణయంతి — "మూలప్రకృతి ర వికృతిర్మహదాద్యాః ప్రకృతివికృతయస్సప్త। షోడశకస్తు వికారో న ప్రకృతిర్న వికృతిః పురుష"ఇతి చేన్నైవమ్ వస్తుతో

ముకు చెప్పుటలేదు గద! కావున నేక జీవవాదమునం బూర్వోక్తదోషము ప్రసక్తముగాదని గ్రహించునది. పర్యవసానమున—జీవుండొకడే యనియు, అతడీశ్వరుని కన్న భిన్నుడు గాడనియు సిద్ధాంతము.

17. "ఇట్లు జీవేశ్వరుల కభేదమే యగుచో జీవునికన్న భిన్నముగ నీశ్వరునొకని నంగీకరించుటం నిరర్థకమే యగుటం జేసి నిరీశ్వరసాంఖ్యవాదమునే యద్వైతులగు మీరంగీకరించినట్లైనది. సాంఖ్యులు మూలప్రకృతి... పురుషః(మూలప్రకృతి యొక్కటియే సమస్తమునకును ప్రకృతి. అది యేపదార్థము యొక్క వికృతియునుగాదు. మహత్తు, అహంకారము పంచతన్మాత్రలు అనబడు పదార్థము లేడును వక్ష్యమాణషోడశ పదార్థములకు జనకములగుటను, మూలప్రకృతి జన్యములు నగుటం జేసి ప్రకృతులు వికృతులు గూడ నగుచున్నవి. ప్రాణ పంచకము, జ్ఞానేంద్రియ పంచకము, కర్మేంద్రియ పంచకము అన్తఃకరణము అను నీపదునారు పదార్థములను కేవలము వి

జీవస్యానన్యత్వేపీశ్వరాద్వ్యవహారతోఽన్య ఏవేతి జీవాతిరిక్తే
శ్వరోఽస్మాభి రభ్యుపగత ఏవ యావద్వ్యవహారమ్, 'భీషాఽస్మా
ద్వాతః పవత'' ఇత్యాదిశ్రుతేః.కిఞ్చ వయం పురుషం సర్వజగ
త్కారణం బ్రూమ ఇతి కృత్వా న ప్రకృతిర్న వికృతిః పురు
ష ఇతి వదతస్సాంఖ్యస్య మమ చైకమత్యమ్, యద్యపి పురుష
ఆత్మా వస్తుతో న జగత్ప్రకృతిః, వస్తుతో జగత ఏవాభా
వాత్తథాపి మాయాతో జగత్ప్రకృతిరేవ. అపి చ సాఙ్ఖ్యాః
స్వతంత్రాం ప్రకృతిమేవ జగత్కారణం బ్రువతే వయం తు

కృతులె, ఇవి వేనికిని బ్రకృతులుగావు. పురుషుడు(ఆత్మవాతి)
ము దేనికిని ప్రకృతియుగాడు వికృతియును (గాడు)" అనియే
గదా వర్ణించుచున్నారు! అను నొక శంక వొడము చున్నది
వస్తుస్థితిలో—ఈశ్వరుని కన్న జీవుడు వేరుకాక పోయినను వ్య
వహారమును బట్టి భిన్నుడే యగుటంజేసి వ్యవహార దశలోను
న్నంతవఱకు "భీషాస్మాద్వాతఃపవతే" ఇత్యాది శ్రుత్యనుసార
ము జీవునికన్న భిన్నముగ నీశ్వరుని మేమంగీకరించుచున్నాము.
మఱియు మేము పురుషుని(ఆత్మను) సర్వజగత్కారణముగ
జెప్పువార మగుటంజేసి 'నప్రకృతిర్న వికృతిః పురుషః' అని
చెప్పు సాంఖ్యులతో మాకేకీభావము చేకూరదు. వస్తుస్థితిలో
జగత్తె లేదుగాన పురుషుడు (ఆత్మ) జగత్తునకు ప్రకృతియగుట
ఘటింపక పోవచ్చును. కాని మాయాదృష్టిలో జగత్ప్రకృతి
యగుచునేయున్నాడు. ఇంతియేగాదు. సాంఖ్యులు ప్రకృతి

ప్రకృతిరస్వతన్త్రా జడత్వాన్న జగన్నిర్మాణక్షమేతి బ్రూమః, "మాయాం తు ప్రకృతిం విద్యాన్మాయినన్తు మహేశ్వరమితి శ్రుతేర్వయం పురుషం మాయినం బ్రూమః, సాఙ్ఖ్యాస్తు నిర్మాయమేవ. తస్మాన్నాస్మాకం సాఙ్ఖ్యవాదః.

18. నను భవన్తో వస్తుతోఽభేదం వ్యవహారతశ్చ భేదం వదన్తీతి భేదాభేదవాదిన ఏవేతి చేన్నైవమ్, దశాభేదేన భేదాభేదయోరుపపన్నత్వేనాదోషత్వాత్. ఏకస్యామేవ దశాయాం భేదాభేదవాదో హ్యనుపపన్నత్వాద్దుష్టః. తస్మాత్

స్వతంత్రముగ జగత్కారణమగు ననుచున్నారు. మేమన్ననో ప్రకృతి యస్వతంత్రయనియు, జడమనియు కావుననే జగన్నిర్మాణ క్షమము గాజాలదనియు వాక్కుచ్చుచున్నాము. "మాయాంతు........ ... మహేశ్వరం" అను శ్రుత్యనుసారము పురుషుడు 'మాయి' (మాయాధిష్ఠానము– లేక వశీకృతమాయుడు) అని చెప్పుచున్నాము. వారో 'పురుషుడు నిర్మాయు' డనుచున్నారు. అందువలన మేము సాంఖ్యవాదమున కంగీకరించితి మనుకొనుట పొరపాటు.

18. పారమార్థికముగ నభేదమును, వ్యావహారికముగ భేదమును నంగీకరించుటఁజేసి మీరు భేదాభేదవాదము నంగీకరించినట్లేగదా యని కొందరనవచ్చును. అదిసరిగాదు ఒకేదశలో భేదాభేదముల రెంటిని నంగీకరించుట నిర్యుక్తికమగుటచే నిందితము గావచ్చును కాని దశా (అవస్థా) భేద

వస్తుతః కిమపి ద్వైతం నాస్తి, 'నేహ నానాస్తి కిఞ్చ నేతి శ్రుతేః, న చైతావతాస్మాకం బౌద్ధవాదాపత్తిః తే హి జగతోఽత్యంతాపలాపం బ్రువన్తి. వయన్తు వ్యవహారతో జగతస్సత్త్వమభ్యుపగచ్ఛామః, ప్రతీయతే బాధ్యతే చేతి మిథ్యైవేదం జగన్నతు శశశృఙ్గాభమ్, ఇతి.

19. నను విజ్ఞానం బ్రహ్మైవ మాయావశాజ్జగద్రూపేణ ప్రతిభాతీతి వదతస్తవ విజ్ఞానవాదిబౌద్ధత్వం ప్రాప్తమితి

ముచే భేదాభేదముల రెండింటినంగీకరించుట న్యాయమగుటచే పారమార్థికాభేదమును వ్యావహారిక భేదమును నంగీకరించుటలో దోసఁగుపొసఁగదు. కావున "నేహనానాస్తికించన" అను శ్రుతిననుసరించి పరమార్థదశలో నీద్వైతప్రపంచ మేమియు లేదు. ఇట్లు చెప్పినంతమాత్రమున బౌద్ధవాదము నంగీకరించినట్లు భ్రమించగూడదు. బౌద్ధులు జగత్తును (శశశృంగాదులవలె) అత్యంతాసద్వస్తువనుచున్నారు. మేమన్ననో వ్యావహారిక సత్త్వము నంగీకరించుచున్నాము. అజ్ఞాన (వ్యావహారిక దశలో నీజగత్తు భాసించుచుండుటచేతను, విజ్ఞాన (పారమార్థిక) దశలో బాధితమగుచుండుటయును బట్టి 'మిథ్య' యేగాని, కుందేటికొమ్మువంటిది (అత్యంతాసత్తు) మాత్రము కాదు.

19. ఇందుపై—"విజ్ఞానరూపమగు బ్రహ్మమే మాయావశమున జగదాకారముగ గోచరించుచున్నదను మీ వా

చేన్నైవం, న వయం బౌద్ధా ఇవ క్షణికం విజ్ఞానం బ్రూమః
కిన్తు నిత్యమేవేతి, నను కిం విజ్ఞానం సతో బాహ్యార్థస్యాకారం
ప్రతిపద్యతే ఉతాసతః? ఆద్యే జగత్సదేవేతి ప్రాప్తం, ద్వి
తీయే కిమితి శశశృఙ్గాద్యాకారం విజ్ఞానం న ప్రాప్నుయాది
తి చేదుచ్యతే, "తస్మాన్న విజ్ఞానమృతేఽస్తి కిఞ్చిత్క్వచిత్క
దాచిద్ద్విజ వస్తుజాత" మితి పరాశరవచనాద్విజ్ఞానాతిరిక్తం
కిమపి నాస్త్యేవ. మాయయా తు విజ్ఞానే బ్రహ్మణి జగత్క

దమునకును, బౌద్ధుల విజ్ఞానవాదమునకును భేదములేకపోవలసి
వచ్చును" అని కొందరు శంకింపవచ్చును. కాని ఇందలితత్త్వ
మును మిక్కిలి మెలకువతో తెలియవలసియున్నది. మేము
బౌద్ధులవలె విజ్ఞానము క్షణికమనుటలేదు. మఱినిత్యమను
చున్నాము. మఱియు బౌద్ధులు విజ్ఞానమె బాహ్యార్థముల
(వస్తువుల) యాకృతిని ధరించుచున్నదనుచున్నారుగద! అట్టి
చో — వాస్తవికములగు బాహ్యార్థములుండుట నంగీకరించి
తదాకారమును విజ్ఞానము పొందుచున్నదనియు వారియాశయ
మా? లేక — బాహ్యార్థములనునవి ప్రత్యేకముగ లేకనే వాని
యాకృతిని ధరించుచున్నదనియా? అని విమర్శింపవలసి
యున్నది. మొదటిపక్షమున — జగత్తు సద్రూపమని యే
ర్పడుచున్నది, కాని యిది వారికి సమ్మతముగాదు ఇక
రెండవపక్షమునో — విజ్ఞానము (స్వసహార సిద్ధములగు)
బాహ్యార్థముల యాకృతినే ధరింపనేల? (అత్యంతాసత్తులగు

ల్పితం. తజ్జగదాకారస్తు సాభాసమంతఃకరణం ప్రతిపద్యతే, సాభాసమంతఃకరణం హి చక్షుర్ద్వారా బహిర్నిర్గత్య ఘటాత్మనా పరిణమతే. స ఏషో౽న్తఃకరణ పరిణామ ఏవ వృత్తిరిత్యుచ్యతే. ఇయం చ వృత్తిః క్షణికా, ఇమామేవ వృత్తిం విజ్ఞానమితిబౌద్ధాః, జ్ఞానమితి తార్కికాదయశ్చవదన్తి. న తు నిరవయవస్య నిర్వికారస్య చ బ్రహ్మణః కదాచిదపి జగదాకారతా స్యాద్యేన జగత్సత్యత్వాదికం చోద్యేత, తస్మాద్ఘటాదిజగ

శశశృంగాదులయాకృతిని ధరింపకుండుటేల? అను ప్రశ్నకును వారు సముచితమగు సమాధాన నియ్యజాలకున్నారు. కాని యద్వైత మతానుసారమీవిషయమిట్లు పరిష్కృతముగావచ్చును, "తస్మాన్న విజ్ఞానజాతం.....(విజ్ఞానరూపమగు ఆత్మతత్త్వముకన్న భిన్నమగు ఎట్టివస్తువుగాని యెన్నడుగాని లేదు) అను పరాశరవచనమునుబట్టి విజ్ఞానాతిరిక్తమగుపదార్థమేదియు లేనే లేదు. విజ్ఞానాత్మకమగు బ్రహ్మమునందు మాయచే జగత్తు కల్పింపఁబడినది. చైతన్య ప్రతిబింబముతో గూడిన యంతఃకరణమె జగదాకారమును పొందుచున్నది. అదియెట్లనగా—చిత్ప్రతిబింబముతో గూడిన యంతఃకరణమె చక్షురాదీంద్రియముల ద్వారమున వెలుపలకు వచ్చి ఘటాదిరూపమున పరిణమించును. ఆయాయన్తఃకరణ పరిణామమునకె 'వృత్తి' యని నామము. ఇయ్యది క్షణికము. ఈవృత్తినే బౌద్ధులు 'విజ్ఞాన'మని వ్యవహరించుచున్నారు. తార్కికులు మున్నగువారు 'జ్ఞాన'మని చెప్పుచున్నారు. సావ

ద్రూపేణ పరిణమమానాద్వృత్తిరూపాత్క్షణికాచ్చ విజ్ఞానాదన్యదేవాపరిణతం బ్రహ్మనామకం విజ్ఞానం నిత్యమ్.

20. న చాద్వైతే కేవలే బ్రహ్మణి మాయాపి కథంస్యాదితి వాచ్యమ్. యస్యజగద్భ్రమోఽస్తితద్దృష్ట్యైవ బ్రహ్మణిమాయాఽస్తి యథా ఘూకదృష్ట్యైవసూర్యేతమః, యస్యపునరాత్మజ్ఞస్య న జగద్భ్రమః,తద్దృష్ట్యాబ్రహ్మణి నైవాఽస్తి మాయా.యథా మనుష్యాదిదృష్ట్యాసూర్యే నాఽస్తి తమః,తత్ర యా భ్రాంతదృష్టిస్తైన

యవములగు పదార్థములు పదార్థాంతరములుగ పరిణమించుట కవకాశముండునేగాని నిరవయవమై నిర్వికారమైన బ్రహ్మము జగద్రూపముగ పరిణమించుటెన్నటికిని ఘటింపని విషయము. కాగా—జగత్తుసత్యమనుశంకకు తావేలేకుండ పోయినది. కావున ప్రాపంచికములగుఘటాదిరూపములఁ బరిణమించుచుండెడి 'వృత్తి' రూపమగు విజ్ఞానమునకన్న పరిణామరహితము నిత్యమునగు బ్రహ్మవిజ్ఞానముసర్వవిధముల భిన్నమైనది.

20. అద్వితీయమగు కేవలబ్రహ్మతత్త్వమందుమాయ కేమాత్రము తావెక్కడ?' అని శంకింప నవసరములేదు. జగద్భ్రాంతి కలవానికి మాత్రమే (భ్రాంతదృష్టిచే) బ్రహ్మమునందు మాయయుండుటయును, తత్త్వవేత్తయగు ఏమహాత్మునకు ప్రపంచభ్రాంతి నశించెనో, వాని (తత్త్వ) దృష్టి ననుసరించి బ్రహ్మమునందు మాయ లేనేలేదు. గుడ్లగువ్వ

వ్యవహారదశేతి. యాతుతత్త్వదృష్టిస్సైవపరమార్థదశేతి చోచ్య
తే తథాచ తత్త్వదృష్ట్యా బ్రహ్మణి మాయాయా ఏవాభావా
దద్వైతమేవ బ్రహ్మ, యద్వా అగ్నేఃస్వదాహకత్వశక్త్యాయ
థా న సద్వితీయత్వం తథాబ్రహ్మణఃస్వశక్త్యామాయయా న
సద్వితీయత్వమ్. న చైవమగ్నిశక్తేరివ బ్రహ్మశక్తేరపి యావ
దాశ్రయనాశమనాశ ఏవ. బ్రహ్మ చ నిత్యత్వాన్న నశ్యతి
నైవ మాయాయా నివృత్తిరిత్యనిర్మోక్షఏవేతి వాచ్యమ్,

(దివాంధము) చూపునకుమాత్రమె సూర్యునియందు తమస్సు
గోచరించునుగాని మానవదృష్టికట్లు గోచరింపదుగద! అందు
భ్రాన్తదృష్టియె వ్యవహారదశయనియు, తత్త్వదృష్టి పరమా
ర్థదశయనియుఁ జెప్పబడును. కాగా—తత్త్వదృష్టిలో బ్ర
హ్మయందు మాయయే లేకపోవుటనుబట్టి బ్రహ్మవస్తువద్వైత
మనుటకెట్టి యాటంకమును లేదు. లేక—అగ్నిలో 'దాహ
శక్తి' యున్నట్లంగీకరించుచు చున్నాము. అంతెమాత్రమున
(శక్తియొకటి యున్నంతమాత్రమున) అగ్నిని రెండుపదార్థ
ములని యెవరును భావించుటలేదు. అట్లేమాయయు బ్రహ్మ
శక్తియె ఐనను తన్మూలమున బ్రహ్మకు సద్వితీయత్వము
ప్రసక్తముకాదు. కాని యిట్లుచెప్పినపుడు "అగ్నియొక్క
శక్తి అగ్నియున్నంతకాలముండును అగ్నినశించినపుడు తాను
ను నశించును. అంతియేగాని అగ్నియుండగా — తచ్ఛక్తి
నశించుట యనునది యస్వాభావికము. అట్లేమాయయు

యథా మన్త్రౌషధాదినా అగ్నేస్సత్త్వేపి తద్గతదాహకత్వశక్తే ర్నివృత్తి స్తథా తత్త్వజ్ఞానాన్మాయాయా నివృత్తిః, జ్ఞానాజ్ఞాన యోర్విరోధాత్. ఇదం చ మాయానివర్తకం జ్ఞానం న బ్రహ్మణః స్వరూపభూతం.మాయాబ్రహ్మణో ర్నాశ్రయాశ్రయి

బ్రహ్మశక్తియైనపుడు బ్రహ్మ నశించినగాని మాయనశించు టకవకాశములేదు. కాన నిత్యమగు బ్రహ్మ వస్తువు నశించు నదిగాదు. కాగా మాయయు నశించునది గాదని యేర్పడుచు న్నది. మాయ నశింపకున్ననేమందురా? ఇక ముక్తికి ప్రస క్తియే లేకపోవలసి వచ్చును గద! " అని శంకయుదయించుట కవకాశము లేకపోలేదు. కాని దీనికి సమాధానమును లేకపో లేదు. వినుము-అగ్నియందు దాహకత్వ శక్తి బొత్తుగా నశింప కున్నను మణి మంత్రౌషధాదుల మాహాత్మ్యమున (అగ్నియుండ గనే) నివృత్త మగుట సంభావితమే గదా! అవిధముగనే బ్ర హ్మము నిత్యమే యైనను తత్త్వజ్ఞానముచే బ్రహ్మలోని యజ్ఞాన రూపమగు మాయాశక్తి నివర్తించును. జ్ఞానాజ్ఞానములకు తేజస్తిమిరములకు వలె విరోధ మన్న విషయము సర్వవిదిత మే. కాగా ముక్తికెట్టి విపత్తియు నుండబోదు ఈయజ్ఞానరూ పమగు మాయను నివర్తింపజేయునట్టి జ్ఞానము బ్రహ్మస్వ రూప జ్ఞానము మాత్రము గాజాలదు. అట్లగుచో పరస్పర వి రోధముగల నీరెండు(మాయ-బ్రహ్మ) పదార్థములకు నాశ్రి తాశ్రయిభావమే సంభవింపక పోయియుండును. పరస్పర

భావేనావిరోధాత్. కిం తు బ్రహ్మాకారపరిణతాంతఃకరణ
వృత్తిరూపమహం బ్రహ్మాస్మీతి నిశ్చయజ్ఞానం.

21. నను యది విదుషాజ్ఞానేన బ్రహ్మనిష్ఠా మాయా
నాశితా తర్హి నిర్మాయమేవ తద్బ్రహ్మేతి కథమ్పునస్తస్మా
ద్బ్రహ్మణస్సంసారోదయః? ఏకముక్తేరేవ సర్వముక్తేర్భవిత
వ్యత్వాదితి చేన్నైవమ్. యస్య మణిమంత్రాదికమస్తి తస్యై
వాగ్నిరదాహకః, నాన్యస్య. ఏవం యస్య తత్త్వజ్ఞానమస్తి
తస్యైవ బ్రహ్మ సంసారాజనకం నాన్యస్యేతి.

విరుద్ధములగు వస్తువులొకదాని నాశ్రయించి మరియొకటి
యుండుటెందును గానము గద! మరేమన—బ్రహ్మాకారాకా
రితమైనయంతఃకరణవృత్తిరూపమగు అహం బ్రహ్మాస్మి.
అనునిశ్చయాత్మక జ్ఞానమే మాయను నివర్తింప జేయునది,

21. తత్త్వవిదుడు జ్ఞానముచే బ్రహ్మయందలి మాయ
ను నశింపజేసి నప్పుడా బ్రహ్మము మాయా విరహిత మగుచు
న్నది గద! అట్టిశుద్ధ బ్రహ్మ పదార్థము నుండి మరల సంసార
ము(ప్రపంచము)దయించు టెట్లు ఘటించును? కాగా ఒకండు ము
క్తుడగుచో (వానిజ్ఞానముచె బ్రహ్మనాశ్రయించియున్న మాయ
నశించినదిగాన) సర్వులును ముక్తులు గావలసి యుండునుగదా
యని యడుగ వచ్చును. కాని యెవనికి మణిమంత్రౌష
ధాదులు గలవో వానికి మాత్రమే అగ్ని దాహకము గాక తది
రులకు దాహకమగునట్లు తత్త్వజ్ఞానము గలవానికిమాత్రమే

22. నన్వేవం జీవన్ముక్తస్య విదుషస్సంసారాభావో భవతు,విదేహముక్తస్య తు బ్రహ్మసాయుజ్యప్రాప్త్యా అహం బ్రహ్మాస్మీతి జ్ఞానాభావాద్భవేదేవ సంసార ఇతిచేన్నైవం సంస్సాః.యథాఽగ్నిరాత్మానం న దహతి ఏవం బ్రహ్మాత్మభూతం ముక్తం న సంసారయతి—యద్వా ద్వివిధం బ్రహ్మ సమాయం నిర్మాయం చేతి.తత్ర సమాయం బ్రహ్మ ఈశ్వర ఇత్యుచ్యతే.నిర్మాయం తు కేవలమితి,ఈశ్వరః పునరవిద్వాంసమేవ సంసారయతి న తు విద్వాంసం,యథా రాజా చోరమేవ శిక్షయతి నాచోరం.యథా చ మర్త్యః పశుమేవ హినస్తి నాత్మానం. విద్వాన్ ఖల్వీశ్వరస్యాత్మభూతః, "జ్ఞానీ త్వాత్మైవ మే మతమితి గీతావచనాత్ ,స చ విద్వాన్ దేహపాతే

మాయా విలయమగుటంజేసి శుద్ధమగుబ్రహ్మపదార్థముసంసార సంపాదకకాకము పోవచ్చునుగాని యితరులకేల కాకపోవును!

22. జీవన్ముక్తుడగు విద్వాంసునకుసంసార సంబంధము నశించుగాక. కాని విదేహముక్తుడుబ్రహ్మ సాయుజ్యము నధిగమించిన వాడగుటంజేసి యాతనికి అహంబ్రహ్మాస్మి, యను జ్ఞానముండుట కవకాశము లేకపోవుటచే సంసారము తప్పనిసరియగును గదా! యని కొందరు పూర్వపక్షముం జేయుదురు. కాని—అగ్నిస్వేతర పదార్థముల దహించును గాని తన్నుం దా దహించనట్లు బ్రహ్మయుస్వస్వరూపియైన ముక్తుని సంసారినిగ జేయదని వారుగ్రహింప వలసియున్నది. లేదా—బ్రహ్మము

నిర్మాయమేవ బ్రహ్మ ప్రాప్నోతి న తు సమాయమితి న
ముక్తస్య సంసారాపత్తిర్నాప్యజ్ఞజనస్య విద్వన్ముక్త్యా నిర్ము
క్తిః. నచైకమేవ బ్రహ్మేతి కథం తస్య ద్వైవిధ్యమితి వాచ్యం.
వస్తుత ఏకమపి వ్యవహారతో ద్వివిధమేవ. ఇతి.

సమాయమనియు. నిర్మాయమనియు ద్వివిధము. అందు సమా
యమగు బ్రహ్మమేయీశ్వరుఁడనఁబడును. నిర్మాయము కేవల
(శుద్ధ) బ్రహ్మము. ఈశ్వరుఁడజ్ఞానిని మాత్రమె సంసారినిగఁ జే
యును కాని విజ్ఞునట్లు చేయఁడు. లోకమున సైతము దొంగత
నము జేసిన వానినే రాజుశిక్షించును గాని చేయని వానిని
శిక్షింపడుగద! మఱియు మనుజులు (స్వేతరములగు) పశ్వాదుల
లను హింసించుచుండుటను చూచుచున్నాము. కాని తమ్ముఁ
దాహింసించుకొను వారినెచ్చటను గాంచము. జ్ఞానిసైత మీ
శ్వరున కాత్మభూతుఁడను నీయంశమును "జ్ఞానీ త్వాత్మైవమే
మతమ్' అనుగీతావచన ముపదేశించుచున్నది. అట్టిజ్ఞానివర్త
మాన దేహావసానమున నిర్మాయమగు బ్రహ్మస్వరూపమును
పొందును. కాగా—ముక్తునకు మఱల సంసార ప్రసక్తిగాని, జ్ఞా
ని ముక్తుడగుచో నజ్ఞానులు సైతము ముక్తులగుటగాని
ఘటింపవని యెఱుఁగునది.

ప్ర॥ ఒక్కటియే బ్రహ్మవస్తువని వెనుకఁ జెప్పియుంటిరి
గద. మరల నిపుడు సమాయ, నిర్మాయ భేదముచే ద్వివిధ
ముగనున్నదనుచున్నారె! ఇందేది సత్యము?

ఉ॥ వస్తుస్థితిలో బ్రహ్మమేకరూపమే. కాని వ్యవహా

23 ఇయం చ కైవల్యలక్షణా ముక్తిః పదార్థతత్త్వ
జ్ఞానాధీనేత్యుక్తమ్, పదార్థౌ చ దర్శితావాత్మానాత్మానౌ,
తత్ర ఆత్మనస్తత్త్వం బ్రహ్మైవ, బ్రహ్మణ ఏవాత్మత్వాత్
అనాత్మనాం చ తత్త్వం బ్రహ్మైవ. కల్పితస్య హ్యధిష్ఠానమేవ
తత్త్వం కార్యస్య చ కారణమ్ ఏవం బ్రహ్మణస్తత్త్వత్వాదేవ
తత్త్వం నారాయణః పర ఇతిశ్రూయతే, యద్యప్యేవం బ్రహ్మై
కమేవ తత్త్వం, తథాపి కేచిత్ చతుర్వింశతితత్త్వాని వ్యవ
హరంతి, ప్రకృతిః మహాన్ అహఙ్కారః దశేంద్రియాణి భూత
పఞ్చకం ప్రాణపఞ్చకం పురుషశ్చేతి. కేచిత్పఞ్చవింశతి తత్త్వా
ని ఈశ్వరేణ సహ తాన్యేవ, కేచిత్ షడ్వింశతి తత్త్వాని

రమును బట్టి యీభేదము కల్పింపబడినది. కాన నిందు విరో
ధ మేమియు లేదు.

23 కైవల్యరూపమగు ఈముక్తి పధార్థ తత్త్వజ్ఞానా
ధీనమని మున్ను తెలిపి యున్నాము. పదార్థమును సయిత
మాత్మానాత్మ భేదమున రెండుగ నిరూపించి యున్నాము. అందు—
కల్పిత వస్తువు(సర్పము)యొక్క తత్త్వము అనగా—సత్యస్వరూ
పము అధిష్ఠాన (రజ్జ్వాదిక) మైనట్లు కార్యము యొక్క త
త్త్వము కారణ మైనట్లు అనాత్మ యొక్క తత్త్వము
బ్రహ్మమేగాని తదన్యముగా జాలదు. ఇట్లు బ్రహ్మము తత్త్వ
స్వరూపము గావుననె "తత్త్వం...పరః (పరబ్రహ్మ స్వరూ
పియగు నారాయణుడే పరమార్థ తత్త్వము)"అని శ్రుతి తెలు

బ్రహ్మణా చ సమం తాన్యేవ, కేచిత్ సప్తవింశతి తత్త్వాని,
మనసా చ సమం తాన్యేవ కేచిద్ద్వాత్రింశ త్తత్త్వాని శబ్దాదిత
న్మాత్రా పఞ్చకేనాపి సహ తాన్యేవ, కేచిదష్టత్రింశ త్తత్త్వాని
ధనంజయాద్యుపవా యుపఞ్చకేనాపిసమం తాన్యేవ. వస్తుతస్తు
బ్రహ్మ తదుపాధిః ప్రకృతిః జీవః, తదుపాధిరవిద్యా అంతః
కరణఞ్చ. త్వక్చక్షుఃశ్రోత్రం జిహ్వాఘ్రాణఞ్చేతిజ్ఞానేన్ద్రియప
ఞ్చకం, వాక్పాణిపాదపాయూ పస్థాఖ్యకర్మేంద్రియపఞ్చకం,
శబ్దస్పర్శరూపరసగంధపఞ్చకం పృథివ్యప్తేజో వాయ్వాకా

పుచున్నది. ఇట్లు బ్రహ్మ మొక్కటే తత్త్వమై యున్నను కొం
దఱు—ప్రకృతి, మహత్తు, అహఙ్కారము, పంచ జ్ఞానేన్ద్రియ
ములు, పంచ కర్మేన్ద్రియములు, పంచభూతములు, పంచప్రా
ణములు, పురుషుడు అను ఇరువదినాల్గు తత్త్వము లనుచు
న్నారు. మరికొందరు—ఈశ్వరునితో గలసి యిరువదియైదు త
త్త్వములని చెప్పుచున్నారు. ఇంకను కొందరు—బ్రహ్మను
గూడ జేర్చి యిరువదియారు తత్త్వములని పలుకు చున్నారు.
మనస్సును సయితము లెక్కించి యిరువదియేడు తత్త్వములని
మరికొందరందురు. పంచతన్మాత్రలను గూడఁజేర్చి గణించి
ముప్పదిమూడు తత్త్వము లను వారు నింకకొందరు గలరు.
ఉపవాయు పంచకమునుగూడ జేర్చి ముప్పదియెనిమిది తత్త్వ
ము లను వారును లేకపోలేదు. కాని వస్తుస్థితిలో— బ్రహ్మ,
తదుపాధియగు ప్రకృతి జీవుడు తదుపాధియగు అవిద్య, అంతః

శపంచకం చేతి పఞ్చవింశతి తత్త్వాని. తత్రాన్తఃకరణం
శక్తిద్వయాత్మకం, జ్ఞానశక్తిః క్రియాశక్తి శ్చేతి శక్తిద్వయం.
తత్ర సంశయ నిశ్చయ గర్వస్మరణాఖ్య వృత్తి
భేదాత్ మనోబుద్ధ్యహఙ్కారచిత్త నామభిశ్చతుర్ధా
జ్ఞానశక్తిర్వ్యవహ్రియతే. క్రియాశక్తిస్తు ప్రాణః, సచప్రాణ
నాదివృత్తిభేదాత్పఞ్చవిధః, ప్రాణోఽపానో వ్యానస్సమాన

కరణము త్వక్చక్షు శ్శ్రోత్ర జిహ్వా ఘ్రాణములను జ్ఞానేంద్రి
యములైదు, వాక్పాణి పాదపా యూపస్థ లను కర్మేంద్రియ
ములైదు, శబ్దస్పర్శ రూపరస గన్ధములైదు, పృథివ్యప్తే జో
వాయ్వాకాశము లైదు కలసి మొత్తమిరువది యైదు తత్త్వ
ములని తెలియునది. అందంతః కరణము—జ్ఞానశక్తి క్రియా శ
క్తుల సమిష్టి రూపము. సంశయ, నిశ్చయ, గర్వ, స్మరణము
లనబడు వృత్తిభేదముల ననుసరించి మనస్సు,బుద్ధి, అహంకా
రము, చిత్తమను నాల్గు నామములతో జ్ఞానశక్తి వ్యవహరిం
పబడుచున్నది. క్రియాశక్తి ప్రాణస్వరూపము. అయ్యది ప్రా
ణనాది వృత్తి భేదములను బట్టి ప్రాణము—అపానము— వ్యాన
ము—సమానము—ఉదానము అను ఐదు రీతుల పిలసిల్లుచున్న
ది. ఈచెప్పబడిన తత్త్వములలో ప్రకృత్యవచ్ఛిన్నమగు బ్ర
హ్మ తత్త్వమెయ్యది కలదో, అదియె అవిద్యా వచ్ఛిన్నమై జీ
వ తత్త్వముగ వ్యవహరింప బడును. ఇట్లుపాధులు (ప్రకృతి-
అవిద్య) భిన్నము లైనను ఉపహితమగు వస్తువేకమే గాన

ఉదానశ్చేతి. ఉక్తేషు తత్త్వేషు యత్ప్రకృత్యవచ్ఛిన్నమీశ్వరాఖ్యం బ్రహ్మ తదేవావిద్యావచ్ఛిన్నం సజ్జీవ ఇత్యుచ్యతే.తదేవముపాధిభేదేప్యుపహితాభేదవవేతి బ్రహ్మైవ జీవః, తదేవోపదిష్టం తత్త్వమసీతి మహావాక్యేన.

24. తథాహి, తత్పదస్య మాయావచ్ఛిన్నం చైతన్యమర్థః, త్వమ్పదస్యావిద్యావచ్ఛిన్నం చైతన్యమర్థః. ఉభయోరసిపదోపదిష్టైక్యా సమ్భవాదత్ర భాగత్యాగలక్షణా ప్రవ

జీవుడు బ్రహ్మమేగాని తద్భిన్నుడు గాడు. కావుననే "తత్త్వమసి" యను మహావాక్యము జీవబ్రహ్మైల కైకత్వమును బోధించుచున్నది.

24 తత్త్వమసి మహావాక్యమున జీవబ్రహ్మల కైకత్వమును బోధించు విధానము విశదీకరింప బడుచున్నది. ఈవాక్యమునందు తత్ త్వం అసి అనుమూడు పదములున్నవి. వానిలో'తత్' పదమునకు మాయావచ్ఛిన్న చైతన్య (బ్రహ్మ) మర్థము. 'త్వం' పదమునకు అవిద్యా వచ్ఛిన్న చైతన్యము (జీవుడు) అర్థము. ఈ రెండు పదార్థములకును 'అసి' పదము బోధించు నట్టి యైక్యము సంభవింపదు గాన నీ (తత్—త్వం) పదద్వయము నందును భాగత్యాగ లక్షణను (అనగా—పదములు సహజ శక్తిచే బోధించిన యర్థమునందు కొంత భాగమును విడచి మిగిలిన భాగమును మాత్రమే స్వీకరించుట)

ర్తతే. ముఖ్యార్థబాధో హి లక్షణాబీజమ్. తయా మాయా విద్యయోరుపాధ్యోస్త్యాగే శుద్ధం చైతన్యం నిర్భేదమవశిష్యత ఇతి మహావాక్యస్య చైతన్యమర్థః, అయమేవాఖణ్డార్థ ఇత్యుచ్యతే.

25 నను పదద్వయే లక్షణావ్యర్థా, ఏకస్మిన్నేవ పదే లక్షణాశ్రయణేన నిర్బాధార్థసిద్ధేః. ఉపాధిద్వయే సతి హి ముఖ్యార్థబాధః. నత్వేకోపాధిసత్త్వే ఇతి చేన్నైవమ్. వినిగమ

ప్రవర్తింప జేయవలసి యున్నది. ముఖ్యార్థ బాధయే గదా లక్షణా వృత్తి నంగీకరించుట కుగల బీజము! కాగా తత్-త్వం పదముల ముఖ్యార్థములలో విశేషణాంశముల(మాయావచ్ఛిన్నము—అవిద్యావచ్ఛిన్నము అను అంశముల) విడువగా ఎట్టిభేదములును లేని శుద్ధమగు చైతన్యమే మిగులుటంజేసి మహావాక్యము చైతన్యార్థక మగుచున్నది. ఇదియే అఖండార్థమనియు వ్యవహరింపంబడుచున్నది.

25 ఇచట కొందరు—"లక్షణాంగీకరణ మగతికగతి గదా! అట్టిచో తత్-త్వం పదములలో నొక దానికి మాత్రమే లాక్షణికార్థము స్వీకరించినను నిర్బాధముగ నర్థము సరిపోవుచుండ రెండు పదములలో లక్షణ నంగీకరింపనేల? చూడుడు! విశేషణద్వయము నంగీకరించి నపుడు గదా (విశేషణమునకు వ్యావర్తనమే—అనగా ఇతరవస్తువునుండి ప్రకృత వస్తువును వేరుపరచుటయే ప్రయోజనము గాగలవి

నావిరహేణ పదద్వయేపి లక్షణా ప్రవర్తత ఏవ. కిఞ్చ ఏక
పదే లక్షణాశ్రయణాత్ చైతన్యమవిద్యావచ్ఛిన్నచైతన్యం
చైకమితి, చైతన్యం మాయావచ్ఛిన్నచైతన్యం చైకమితి వా
సమ్పద్యతే ఖల్వర్థః, స చ దుష్టః, శుద్ధచైతన్యస్యావిద్యావ
చ్ఛిన్నత్వే నాశుద్ధచైతన్యస్య చైక్యాయోగాత్. ఏవం శుద్ధ

గాన) ముఖ్యార్థము బాధితమగుట. విశేషణ మొక్కటి
యే యైనపుడట్టి బాధకు తావులేదు. కాగా పదద్వయ లక్ష
ణాంగీకరణ మన్యాయ్యము" అని శంకింపవచ్చును. సమాధా
నము నవధరింపుడు. ఈలక్షణను 'తత్' పదమునం దంగీకరిం
ప వలెనా? లేక 'త్వం' పదములో నంగీకరింప వలెనాయని
శంకించి నపుడు ఏయొక పక్షమును గాని సాధించునట్టి ప్రబల
ప్రమాణము లేనపుడు అగతికముగ రెండు పదములలో లక్ష
ణ నంగీకరింపక తప్పదు. మఱియు నొక (తత్)పదమునందే
లక్షణ నంగీకరించుచో "చైతన్యము—అవిద్యా వచ్ఛిన్న
చైతన్యము నొక్కటే" అనిగాని (త్వం పదమున లక్షణ నం
గీకరించుచో) మాయావచ్ఛిన్న చైతన్యము—చైతన్యము
నొక్కటేయని గాని యర్థము సిద్ధించును శుద్ధ చైతన్యము
నకును, అవిద్యావచ్ఛిన్న మగుటచే నశుద్ధమగు చైతన్యము
నకు నేకత్వము దుర్ఘటము. అట్లే శుద్ధ చైతన్య మాయావచ్ఛి
న్నచైతన్యములకు, నయిత మైక్యమసంగతము. కావున నీ
మత మనుచితమని గ్రహించునది.

చైతన్యస్య ప్రకృత్యవచ్ఛిన్న చైతన్యస్య చాయుక్తమేవైక్య మితి.

26. నను లక్షణయా విశేషణాంశత్యాగాజ్జీవేశ్వరయో రైక్యమితి యదుక్తం తత్ప్రభుత్వభృత్యత్వ ద్వయపరిత్యాగే భవతి రాజభృత్యయోరైక్యం మనుష్యత్వాదితి వదపహాస్య మేవ.న హి వాఙ్మాత్రేణానాదిసిద్ధోపాధినివృత్తిః, యది

---

26 "లక్షణావృత్తి నంగీకరించి విశేషణాంశముల విసర్జించుటమూలమున జీవేశ్వరుల కైక్యము సిద్ధించునని మీరు చెప్పుట—ప్రభుత్వ భృత్యత్వములఁ బరిత్యజించి కేవల మనుష్యత్వమును మాత్రము పరిగ్రహించుచో రాజభృత్యు లైక్యము సిద్ధించు ననుటవలె పరిహాసాస్పదమే యగును. అనాది సిద్ధములగు మాయాఽవిద్యోపాధులు మాట మాత్రమున తొలగిచనునా! జీవుఁడు తన యవిద్యోపాధిని ఈశ్వరుని మాయోపాధిని గూడ ఘటమునువలె భగ్నము గావించుట ఘటించుచో ఘటాకాశము మహాకాశము నం దైక్యము నొందునట్లు జీవేశ్వల కైక్యము సిద్ధింపవచ్చును" అనుకొందరి శంకకు సమాధానమును వినుడు:—అసంగుడగు ఈశ్వరునకుగాని, జీవునకుగాని, ఉపాధి సంబంధము కల్పితమే గాని వాస్తవికముకాదు. అట్టి కల్పనా మాత్ర (మిథ్యాభూత) మగు సంబంధము వాఙ్మాత్రమున నివర్తించుట యసంభావిత ము కానక్కరలేదు. భ్రమవశమున రజ్జువు సర్పముగ భా

తు జీవః స్వోపాధిమీశ్వరోపాధిం చ ఘటవన్నాశయేత్తర్హి భవేజ్జీవేశ్వరైక్యం ఘటాకాశమహాకాశైక్యవత్ ఇతి చేదుచ్యతే. అసఙ్గేశ్వరస్య జీవస్య వా ఉపాధిసమ్బన్ధాయోగాన్మిథ్యాభూతతత్సమ్బన్ధస్య వాఙ్మాత్రేణ నివృత్తిస్సమ్భవత్యేవ, రజ్జురేషేత్యాప్తోపదేశేన హి సర్పో నివర్తతే.

27. న చైవం జ్ఞానోదయకాలే ఏవ విదుషః కిమితి న శరీరనాశ ఇతి వాచ్యమశరీరస్య విదుషశ్శరీరస్యైవాభావాత్కథ న్తన్నాశః. "అశరీరం వా వసన్తం న ప్రియాప్రియే

సించునపుడాప్తుడగు వాడు వచ్చి 'ఇది రజ్జువేగాని సర్పము కాదు' అనిచెప్పినంత మాత్రముననే అంతవరకు మహాభీతిహేతువైన సర్పము మటుమాయు మగుటలేదా?

27 "బ్రహ్మజ్ఞానముదయించుట తోడనే(అజ్ఞానమునశించునుగాన అజ్ఞాన కల్పితము ననాత్మభూతమునగు)తత్త్వవిదుని శరీరముగూడ నశించుట లేదేమి" యనిశంకింప నక్కరలేదు. ఎపుడు తత్త్వజ్ఞానముదయించెనో, అపుడే యాత డశరీరియగుచున్నాడు. కాఁగాశరీర మేలేనపుడదినశించుటెట్లు? "అశరీరం.. స్పృశతః (అశరీరిగానున్న తత్త్వవిదుని, శరీరసంబన్ధనిమిత్తకములగు సుఖదుఃఖములు స్పృశింపవు" అనిగదా శ్రుతియుద్ఘోషించుచున్నది! అజ్ఞానులకు మాత్రమే ప్రారబ్ధక్షయమగునంతవఱకు తత్త్వవేత్త శరీరము గోచరించుచుండును. పురుషుడాత్మ

స్పృశత' ఇతి హి శ్రూయతే, అవిదుషా తు యావత్ప్రారబ్ధం విద్వద్దేహో దృశ్యతే. తస్మాద్యదైవ పురుషస్యాత్మసాక్షాత్కారో జాతస్తదైవ కైవల్యప్రాప్తిః. కేవలత్వాదాత్మనః పురుషస్య చాత్మత్వాదితి.

23. య ఏవమాత్మానం ప్రత్యఞ్చం పరమాత్మాభిన్నం సాక్షాత్పశ్యతి,స వదత్యుచ్చైః 'అహం బ్రహ్మాస్మీతి' తదేవానూదితం శ్రుత్యా 'అహం బ్రహ్మాస్మీతి'. అస్యాపి మహావాక్యస్య చైతన్యమిత్యేవ లాక్షణికోర్థః, ఏవం 'ప్రజ్ఞానం బ్రహ్మ' 'అయమాత్మా బ్రహ్మ' ఇతి మహావాక్యయోరపి చైతన్యమిత్యేవార్థః.తచ్చ చైతన్యం సజాతీయవిజాతీయస్వగత భేదరహితత్వాదద్వైతం.న చ జగతా సద్వితీయమితి వాచ్యం

స్వరూపుడు, ఆత్మ కేవలు (శుద్ధు) డు. కాగా పురుషునకెప్పుడాత్మసాక్షాత్కారము లభించునో, అపుడే కైవల్యము సిద్ధించును.

28. ఎవడీట్లు ప్రత్యగా (జీవా) త్మను పరమాత్మాభిన్నునిగ సాక్షాత్కరించుకొనునో, అట్టివాడు 'నేనే బ్రహ్మమైయున్నాను' అని యుచ్చైస్స్వరముగ బలుకును. దీనినే 'అహంబ్రహ్మాస్మి' అను శ్రుతి యనువదించుచున్నది. ఈ మహావాక్యమునకు నయితము లక్షణావృత్తిచే చైతన్యార్థకత్వము

జగతో వస్తుతోఽభావాత్,నాపి జీవేన సద్వితీయం, జీవబ్ర హ్మణోరభేదాత్.నాపి జగదభావేన, తస్యావస్తుత్వాన్నాపి మాయయా,తస్యా మిథ్యాత్వాత్. అతఏవోక్తం శ్రుత్యా 'ఏకమేవాద్వితీయం బ్రహ్మే'తి. య ఏవం వేత్తి స బ్రహ్మ విదిత్యుచ్యతే.

సిద్ధించుచున్నది. ఇట్లే "ప్రజ్ఞానంబ్రహ్మ" "అయమాత్మా బ్రహ్మ" అనుమహావాక్య ద్వయమునకు గూడ చైతన్యార్థక త్వమును గ్రహించునది. ఆచైతన్యము సజాతీయ విజాతీయ స్వగత భేదరహితమగుటచే జేసి యద్వైతమగుచున్నది. జగత్తను రెండవ పదార్థముండగా నద్వితీయ మెట్లగునని యాశంకింపకూడదు. వస్తుస్థితిలో జగత్తే లేదని వెనుక జెప్పియేయున్నాము. జీవబ్రహ్మైక్యము ప్రతిపాదింప బడియుండుటచే జేసి జీవుని మూలమున గూడ చైతన్యము సద్వితీయముకాజాలదు. అభావమొక వస్తువేగానందున జగదభావద్వారమున గూడ చైతన్య మద్వితీయ మగుట కాటంకములేదు. మిథ్యారూప ముగాన మాయవలనగూడ చైతన్యాద్వైతమునకు చెరుపు గలుగదు. కావుననే "ఏకమేవాద్వితీయంబ్రహ్మ" అనిశ్రుతి చెప్పుచున్నది. ఎవడిట్లు తెలుసుకొనునో వాడే బ్రహ్మవేత్త యన బడుచున్నాడు.

29. యద్యయం జీవన్ముక్తిసుఖమిచ్ఛేత్తర్హి వక్ష్య
మాణం భక్తిసోపానమారుహేత్. విదేహముక్తిః పునరస్మా
దేవ జ్ఞానసోపానాధిరోహణాత్సిద్ధ్యతి. యద్వా దర్శితజ్ఞానసో
పానాధిరోహణాద్యస్య నాత్మసాక్షాత్కారస్స భక్తిసోపానాధి
రోహణాదేవ ముచ్యతే. అతఏవ "శ్రోతవ్యో మంతవ్యో
నిదిధ్యాసితవ్య" ఇతి శ్రోతుర్మన్తుశ్చ నిదిధ్యాసనం విహితం
శ్రుత్యా. తస్మాత్ జ్ఞానవతోఽపి భక్తిరావశ్యక్యేవ. యద్యపీదం

---

29. ఇట్టి బ్రహ్మవిదుడు జీవన్ముక్తిసుఖము నభిలషించు
చో చెప్పబోవు భక్తిసోపానము నధిరోహింపవలసి యుండు
ను. విదేహముక్తిమాత్ర మీ జ్ఞానసోపానారోహణమాత్ర
మున నే చేకూరును. లేక—ఇపుడు ప్రదర్శించిన జ్ఞానసోపా
నము నధిరోహించికూడ నెవఁడాత్మ సాక్షాత్కారమును
పొందజాలఁడో, వాడు భక్తిసోపానము నధిష్ఠించిన నె ముక్తు
డగును. కావుననె 'శ్రోతవ్యో......ధ్యాసితవ్యః' అనుశ్రుతి
శ్రవణమననముల ననుష్ఠించినవానికిసైతము నిధిధ్యాసనము
ను విధించుచున్నది. అందువలన జ్ఞానికి నయితము భక్తి
యావశ్యకమె. మననాత్మకమైన యీజ్ఞాన మొకవిధమగు
మానసిక క్రియయే యయినను సాక్షాత్కార సాధనమగుట

జ్ఞానం మననాత్మకం మానసికీ క్రియైవ,తథాప్యవగతి హేతు త్వాన్మననమిదం జ్ఞానమిత్యుక్తమితి వేద్యమ్.

ఇతి శ్రీ బెల్లంకొండ రామరాయకవికృతిషు మోక్ష ప్రాసాదస్య జ్ఞానసోపానమ్.

శ్రీ హయగ్రీవార్పణమస్తు

విరోధికృత్ఫాల్గున బహుళ ద్వితీయా.

జేసి జ్ఞానరూపముగ నిచట నిర్దేశింపఁబడినదని గ్రహింపవల యును.

ఇతి దిశ్రీబెల్లంకొండ రామరాయకవికృతులయందు మోక్షప్రాసాదమున—జ్ఞానసోపానము.

శ్రీ హయగ్రీవార్పణమస్తు

విరోధికృత్ఫాల్గుణబహుళద్వితీయ.

ఆంధ్రవివరణకర్త:— 'పూర్వమీమాంసాప్రవీణ'
సన్నిధానం లక్ష్మీనారాయణమూర్తి
1—9—1951

కోటేశ్వర ప్రెస్ నరసరావుపేట.